సాక్షి 24|7
ప్రకాశం
మంగళవారం 29-8-2017

ఐసీడీఎస్‌లో ఆరుగురికి రివర్షన్ 7లో

విన్నపాలు వినవలె 8,9లో

పది మంది పాలకవర్గ సభ్యుల రాజీనామా 10లో



పైసా వసూల్

- పన్నుల విధింపులో రెవెన్యూ సిబ్బంది అవినీతి
- పైసలిస్తే పన్నుల తగ్గింపు
- సొంత ఆదాయం కోసం ఓఎంసీ ఖజానాకు గండి
- బహుళ అంతస్తుల భవనాలకు బంపర్ ఆఫర్
- బీపీఎల్ కోటాలో నీటి కుళాయిలు
- అక్రమ నిర్మాణాలను పట్టించుకోని అధికారులు
- అక్రమార్కులకు అండగా స్థానిక అధికార పార్టీ నేతలు
- చోద్యం చూస్తున్న ప్రత్యేక అధికారి, కార్పొరేషన్ కమిషనర్

భవనాలు, ఖాళీ స్థలాలకు పన్నులు విధించడంలో ఒంగోలు నగరపాలక సంస్థ రెవెన్యూ సిబ్బంది కొత్త విధానాన్ని అవలంబిస్తున్నారు. ఆర్ఐలు, ఇతర సిబ్బంది కాసుల వర్షంలో తడిసి ముద్దవుతున్నారు. సొంత ప్రయోజనాలే లక్ష్యంగా కార్పొరేషన్ ఖజానాకు గండి కొడుతున్నారు. గజిట్ ప్రకారం కేటాయించిన జోన్‌లలో బహుళ అంతస్తులకు ఇష్టానుసారంగా పన్నులు విధిస్తూ జేబులు నింపుకుంటున్నారని సహుద్యోగులే విమర్శించడం గమనార్హం. సామాన్యులు చిన్న ఇల్లు నిర్మించుకుంటే సెంటీ మీటర్ కూడా వదలకుండా కొలతలు తీసుకొని, పన్నులు విధించే రెవెన్యూ సిబ్బంది తెలుగు తమ్ముళ్లకు, డబ్బున్నోళ్లకు మాత్రం కొత్త విధానం అమలు చేస్తుండటంపై విమర్శలు వెల్లువెత్తుతున్నాయి.

అంగన్‌వాడీ చిన్నారులకు ఆధార్

జిల్లాలో అంగన్‌వాడీ కేంద్రాలు **4,244**

మూడేళ్ల నుంచి ఆరేళ్ల వయసున్న వారు **1,11,655**

ఆరు నెలల నుంచి మూడేళ్లలోపు వయసున్న చిన్నారులు **1,23,661**

వీరిలో అంగన్‌వాడీ కేంద్రాల్లో పేర్లు నమోదు చేసుకున్న వారు **94,838**

వీరిలో అంగన్‌వాడీ కేంద్రాల్లో పేర్లు నమోదు చేసుకున్నవారు **1,23,066**



ఒంగోలు రాంనగర్‌లోని అంగన్‌వాడీ కేంద్రంలో ఆధార్ నమోదులో భాగంగా చిన్నారులకు ఐరిష్ తీస్తున్న దృశ్యం

- కొత్తగా 25 వేల మందికి ఇవ్వాలని నిర్ణయం
- నమోదు ప్రక్రియ ప్రారంభం

ఒంగోలు టౌన్:

అంగన్‌వాడీ కేంద్రాల పరిధిలో ఆరు నెలల నుంచి ఆరేళ్లలోపు చిన్నారులకు ఆధార్ కార్డులు అందించేందుకు రంగం సిద్ధమైంది. అంగన్‌వాడీ కేంద్రాల్లో పేర్లు నమోదు చేసుకున్న చిన్నారులందరికీ ఆధార్

- మిగతా 2లో ▶

ఉన్నత విద్య ఊసేది..?

- కేజీబీవీల్లో ప్రారంభం కాని ఇంటర్ విద్య
- ప్రచారానికే పరిమితమైన హామీలు
- ఈ ఏడాది కూడా నిరాశకు గురైన విద్యార్థినులు
- ఉన్నత చదువులకు దూరమవుతున్న బాలికలు
- పట్టించుకోని ప్రభుత్వం

వివరాలు 6లో ▶

అమ్మ భాషతో ఆటలా..?



సమాజ మనుగడకు ఆధారం..
మనుషులను ఏకం చేసే సాధనం..
చరిత్ర గమనానికి ఇంధనం భాష.
ఉగ్గుపాలతో పాటు ఒంట్లో పరవళ్లు
తొక్కుతూ ప్రవహించి, నరనరాన జీర్ణించుకుపోయేది మాతృభాష.
వెన్నకన్న.. జున్ను కన్న.. కలకండ కన్న తీయనిది
తేనెలొలుకు మన తెలుగు భాష
వ్యాసమునకు, ఉపన్యాసమునకు, కవిత్వమునకు, గానమునకు
సంపూర్ణ అర్హతగల భాష.. అందుకే దేశ భాషలందు తెలుగు లెస్స!
కానీ నేటితరం ఆంగ్లభాష మోజులో మాతృభాషను మరుస్తోంది.
కళ్లను పొడుచుకొని కళ్లజోడును ఆశ్రయించడం దురదృష్టకరం.
నేడు తెలుగు భాషా దినోత్సవం సందర్భంగా ప్రత్యేక కథనం

- సెంటర్‌స్ప్రెడ్‌లో..

అంగన్‌వాడీ చిన్నారులకు ఆధార్

▶ మొదటి పేజీ తరువాయి

కార్డులు ఇవ్వాలని నిర్ణయించారు. గతంలోనే ఆధార్ కార్డులు ఇచ్చారు. అయితే చిన్నారుల సంఖ్య పెరుగుతున్న నేపథ్యంలో మరోమారు ఆధార్ కార్డులు ఇచ్చేందుకు సన్నద్ధమయ్యారు. సోమవారం జిల్లా వ్యాప్తంగా అంగన్‌వాడీ కేంద్రాల్లోని చిన్నారులకు ఆధార్ ఇచ్చే ప్రక్రియ ప్రారంభించారు. తాజాగా నిర్వహించనున్న ఆధార్ నమోదు ప్రక్రియలో అంగన్‌వాడీ కేంద్రాల పరిధిలో దాదాపు 25 వేల మంది చిన్నారులు ఉన్నట్లు ప్రాథమికంగా అంచనా వేశారు. జిల్లా మహిళా శిశు అభివృద్ధి సంస్థ ఆధ్వర్యంలో 21 ఐసీడీఎస్ ప్రాజెక్టులు ఉన్నాయి. వీటి పరిధిలో 4244 అంగన్‌వాడీ కేంద్రాలున్నాయి. ఈ ఏడాది జూన్ నాటికి ఆరు నెలల నుంచి మూడేళ్లలోపు వయస్సు కలిగిన చిన్నారులు లక్షా 23 వేల 661 మంది ఉన్నట్లు గుర్తించగా, వారిలో లక్షా 23 వేల 66 మంది అంగన్‌వాడీ కేంద్రాల్లో తమ పేర్లు నమోదు చేసుకున్నారు. అదేవిధంగా మూడేళ్ల నుంచి ఆరేళ్లలోపు వయస్సు కలిగిన చిన్నారులు లక్షా 11 వేల 655 మంది ఉండగా, వారిలో 94 వేల 838 మంది అంగన్‌వాడీ కేంద్రాల్లో తమ పేర్లు నమోదు చేసుకున్నారు.

25 వేల మందికి ఆధార్

జిల్లాలోని అంగన్‌వాడీ కేంద్రాల్లో దాదాపు 25 వేల మంది చిన్నారులకు ఆధార్ కార్డులు లేనట్లు ఐసీడీఎస్ అధికారులు గుర్తించారు. ప్రతి ఒక్కరికీ ఆధార్ కార్డు తప్పనిసరి చేసిన నేపథ్యంలో ఆరు నెలల నుంచి ఆరేళ్లలోపు చిన్నారులకు కూడా ఆధార్ కార్డులు ఇచ్చేందుకు చర్యలు చేపట్టారు. ఆ ఈడు పిల్లలు ఎక్కువగా అంగన్‌వాడీ కేంద్రాల్లో నమోదైన నేపథ్యంలో ఆయా కేంద్రాల్లో ఆధార్ కార్డులు అందించాలని నిర్ణయించారు. అంగన్‌వాడీ కేంద్రాల పరిధిలోని లబ్ధిదారులైన గర్భిణులు, బాలింతలకు పౌష్టికాహారం అందించే సమయంలో ఆధార్ కార్డును కూడా పరిగణనలోకి తీసుకుంటున్నారు. అయితే మూడు నుంచి ఆరేళ్లలోపు చిన్నారులకు కూడా ఆధార్ కార్డులు తప్పనిసరి చేశారు. ఎవరైనా చిన్నారులకు ఆధార్ కార్డులు లేకుంటే వారి తల్లిదండ్రుల ఆధార్ కార్డులను ఆధారం చేసుకొని పౌష్టికాహారం అందిస్తున్నారు. ఆరు నెలల శిశువుకు ఆధార్ కార్డులు తీసేందుకు అనువుగా ఉంటుండటంతో భవిష్యత్తు దృష్టిలో ఉంచుకొని వారికి కూడా ఆధార్ కార్డులు ఇచ్చే ప్రక్రియ ప్రారంభించారు.

ఒంగోలులో నమోదు ప్రారంభం:

జిల్లాలోని అంగన్‌వాడీ కేంద్రాల పరిధిలోని ఆరు నెలల నుంచి ఆరేళ్లలోపు చిన్నారులకు రెండో విడత ఆధార్ నమోదు ప్రక్రియను సోమవారం ప్రారంభమైంది. ఒంగోలులోని రామనగర్ వద్దగల అంగన్‌వాడీ కేంద్రంలో చిన్నారుల ఆధార్ నమోదు ప్రక్రియను జిల్లా మహిళా శిశు అభివృద్ధి సంస్థ ప్రాజెక్టు డైరెక్టర్ సీహెచ్ లక్ష్మీదుర్గ పరిశీలించారు. ఈ సందర్భంగా ఏజెన్సీ నిర్వాహకులకు పలు సూచనలు చేశారు. ఆధార్ నమోదు ప్రక్రియలో తప్పులు దొర్లకుండా పక్కాగా వివరాలు నమోదు చేయాలని సూచించారు. జిల్లాలోని అన్ని అంగన్‌వాడీ కేంద్రాల్లో కూడా ఆధార్‌లేని చిన్నారులకు ఆధార్‌కార్డులు అందిస్తారన్నారు. ఈ అవకాశాన్ని పిల్లల తల్లిదండ్రులు సద్వినియోగం చేసుకోవాలని సూచించారు.

ఐటీఐ విద్యార్థులకు 31న జాబ్‌మేళా

ఒంగోలు : ఐటీఐ అభ్యర్థులకు ఈ నెల 31న తమ కాలేజీ ఆవరణలో జాబ్‌మేళా నిర్వహించనున్నట్లు స్థానిక ప్రభుత్వ బాలుర ఐటీఐ కాలేజీ ప్రిన్సిపాల్ ఎంవీ నాగేశ్వరరావు సోమవారం ఒక ప్రకటనలో తెలిపారు. జాబ్‌మేళాలో పాల్గొనే అభ్యర్థుల వయస్సు 18 నుంచి 22 సంవత్సరాల మధ్య ఉండాలన్నారు. ఉదయం 11.30 గంటలకు ఇంటర్వ్యూలు జరుగుతాయని చెప్పారు. ఐటీఐ ఫిట్టర్, ఎలక్ట్రీషియన్, మోటారు మెకానిక్, డీజిల్ మెకానిక్ ట్రేడుల్లో పాసైన అభ్యర్థులను మెదక్ జిల్లా పటాన్‌చెరువు మండలం రుద్రారంలోని తోషిబా ట్రాన్స్‌మిషన్ అండ్ డిస్ట్రిబ్యూషన్ సిస్టమ్స్ ఇండియా ప్రైవేట్ లిమిటెడ్ ఎంపికచేసుకుంటుందని పేర్కొన్నారు. అద్దంకి మండలం కుంకుపాడులోని కల్లం స్పిన్నింగ్స్ మిల్ వారు ఐటీఐ ఫిట్టర్స్ కోసం వస్తున్నట్లు తెలిపారు. అర్హులైన ఆసక్తి గల అభ్యర్థులు ఆధార్‌కార్డు, బ్యాంకు పాస్‌బుక్, సర్టిఫికెట్ల జెరాక్స్ కాపీలు, ఆరు పాస్‌పోర్టు సైజు ఫొటోలతో 31వ తేదీ హాజరుకావాలని ప్రిన్సిపాల్ సూచించారు.



my సెల్ఫీ గణేశ..!

జిల్లాలో గణపతి ఉత్సవాలు వేడుకగా నిర్వహిస్తున్నారు. నవరాత్రుల సందర్భంగా మండపాల్లో కొలువుదీరిన ఏకదంతుడికి విశేష పూజలు నిర్వహిస్తున్నారు. మరి కొందరు నిమజ్జనోత్సవాల్లో సందడి చేస్తున్నారు. ఆయా సందర్భాల్లో ఔత్సాహికులు తాము కొలిచిన విగ్రహాలతో ఫొటోలు దిగి 'సాక్షి' నిర్వహిస్తున్న 'సెల్ఫీ విత్ గణేశ' కు పంపించారు. - సాక్షి, ఒంగోలు



టి.ప్రశాంత్‌రెడ్డి, చీరాల



వై.భూమి నర్తన, శాంతినగర్, ఒంగోలు



బండి శ్రీ సిరి, జేఎన్ కాలనీ, మార్కాపురం



బి.హర్షవర్ధన్, ఒంగోలు



ఎస్‌కే నాగూర్‌వలి మిత్రబృందం, మార్కాపురం

పైసా వసూల్

ఒంగోలు అర్బన్ :

ఒంగోలు కార్పొరేషన్ పరిధిలో నిర్మిస్తున్న అక్రమ నిర్మాణాలకు, అక్రమార్కులకు నగరంలోని అధికార పార్టీ నేతతో పాటు కొందరు తెలుగు తమ్ముళ్లు అండగా ఉంటున్నారనే ప్రచారం జరుగుతోంది. దీంతో నగరంలో నిర్మిస్తున్న పలు అక్రమ కట్టడాలను అడ్డుకోవడంలో టౌన్ ప్లానింగ్ విభాగం అధికారులు పూర్తి స్థాయిలో విఫలం అయ్యారు. గోపాలనగరం, కమ్మపాలెం, సత్యనారాయణపురం, కర్నూలు రోడ్డు, ఊరచెరువు సర్వే నంబర్ తదితర ప్రాంతాల్లో తెలుగు తమ్ముళ్ల ప్రోద్బలంతో వారి సామాజిక వర్గానికి చెందిన వ్యక్తుల బహుళ అంతస్తుల భవనాలకు తక్కువ మొత్తంలో పన్నులు విధించడమే కాకుండా బీపీఎల్ (బిలో పావర్టీ లైన్) కింద కుళాయి కనెక్షన్లు ఇచ్చినట్లు ఆరోపణలున్నాయి.

- గుంటూరు రోడ్డులోని ఒక స్థలానికి, అగ్రికల్చర్ మార్కెట్ కమిటీ వద్ద ఉన్న ఒక వైద్యశాలకు ఆర్‌ఐలు అక్రమంగా పన్నులు విధించి లక్షల్లో వసూలు చేశారని ఆరోపణలున్నా ఓఎంసీ కమిషనర్, ప్రత్యేక అధికారులు మిన్నకుండటం అనుమానాలకు ఊతమిస్తోంది.
- ఆర్‌ఐలు విధించిన పన్నులపై రెవెన్యూ విభాగం అధికారి కాని, నగరపాలక కమిషనర్ కాని పరిశీలించిన దాఖలాలు లేవు.
- ఇందిరమ్మ కాలనీ ప్రాంతంలో ప్రభుత్వం ఇచ్చిన డీకే పట్టాలకి సంబంధించి భారీ స్థాయిలో అవినీతి పన్నులు విధించారనే ఆరోపణల నేపథ్యంలో విచారణ జరిపిన ఓఎంసీ కమిషనర్ సంబంధిత ఉద్యోగులపై కొంతమేర చర్యలు తీసుకున్నారు.
- ఒంగోలు నగరంలోని కర్నూలు రోడ్డులోని ప్రముఖ బార్ అండ్ రెస్టారెంట్ అనుమతులు లేకుండా బహుళ అంతస్తులు నిర్మిస్తుంటే పట్టణ ప్రణాళికా విభాగం అధికారులు చోద్యం చూస్తున్నారు.
- 60 అడుగుల రోడ్డు, కర్నూలు రోడ్డు బస్టాండ్ సెంటర్ వద్ద కమర్షియల్ భవనాలు అడ్డగోలుగా నిర్మిస్తున్నా అధికారులు పట్టించుకోవడం లేదనే విమర్శలు ఉన్నాయి.
- కర్నూలు రోడ్డు విస్తరణలో మాస్టర్ ప్లాన్ ప్రకారం తీసుకోవాల్సిన స్థలాన్ని కూడా అయిన వారికి ఆకుల్లో కాని వారికి కంచాల్లో అన్నట్లు వ్యవహరించి రోడ్డుని అష్టవంకర్లు తిప్పారు.
- అధికార పార్టీ సిఫార్సులకు, మామూళ్లకు నగరపాలక సంస్థ అధికారులు తలొగ్గుతున్నారని ప్రజలు ఆరోపిస్తున్నారు.

నీ కొండకు నీవే రప్పించుకో!

మనిషికి, దైవానికి అవినాభావ సంబంధం ఉంది. గుడిలో కొలువైన దేవుడిని ఒక్కసారైనా కనులారా చూసి తరించాలనే కోరిక మనసులో ఉన్నా అందని ఆకాశ పుష్పంలా ఆ కోరిక అందరికీ నెరవేరదు. పిల్లాపాపలతో పుణ్యక్షేత్రాలు చూడాలంటే వేలాది రూపాయలు అవసరం. హిందూ మతాన్ని మరింత ప్రచారం చేయడంతో పాటు నానాటికీ పెచ్చు పెరుగుతున్న మత మార్పిడులకు కొంతైనా అడ్డుకట్ట వేయడం.. దేవుడు అందరివాడనే సత్యాన్ని చాటి చెప్పడం.. నిరుపేద, వెనుకబడిన వర్గాల ప్రజలకు ఉచితంగా పుణ్యక్షేత్రాలను సందర్శించే అవకాశాన్ని కల్పించాలనే లక్ష్యం నుంచి పురుడు పోసుకున్నదే దివ్యదర్శనం పుణ్యక్షేత్రాల సందర్శన యాత్ర. యాత్రకు భక్తులతో పాటు అన్ని వర్గాల నుండి విశేష ఆదరణ లభిస్తోంది.

– ఒంగోలు కల్చరల్



జెండా ఊపి దివ్యదర్శనం యాత్ర ప్రారంభిస్తున్న డీసీ సురేష్‌బాబు (ఫైల్)

- జిల్లాలో దివ్య దర్శనం యాత్రకు విశేష స్పందన
- పుణ్యక్షేత్రాలను సందర్శించిన 5 వేల మంది భక్తులు
- ఎస్సీ, ఎస్టీ, వెనుకబడిన వర్గాల వారికి ప్రాధాన్యం
- నేడు త్రిపురాంతకం నుంచి దివ్యవర్శనం యాత్ర

ఎస్సీ, ఎస్టీ, ఇతర వెనుక బడిన వర్గాల వారికి, ఆర్థికంగా వెనుకబడిన వారికి ఉచితంగా పుణ్యక్షేత్రాలు సందర్శించడం వ్యయప్రయాసలతో కూడిన పని. ఆర్థిక భారం మోయలేక ఎంతోమంది పుణ్యక్షేత్రాలు సందర్శించలేకపోతున్నారు. వారికి ఉచితంగా పుణ్యక్షేత్రాల సందర్శన అవకాశం కల్పిస్తే సముచితంగా ఉంటుందనే ఆలోచనతో దేవాదాయ శాఖ దివ్యదర్శనం బస్సు యాత్రకు శ్రీకారం చుట్టింది. 90 శాతం మంది ఎస్సీ, ఎస్టీ, ఇతర వెనుకబడిన వర్గాల వారు ఉండాలి. ఓసీలతో పాటు ఇతరుల్లో 10 శాతం మందికి అవకాశం కల్పిస్తారు. యాత్రకు బయల్దేరిన నుంచి తిరిగి స్వస్థలాలకు భక్తులను చేర్చేదాకా అయ్యే ఖర్చులను దేవాదాయ శాఖ భరిస్తోంది. పుణ్యక్షేత్రాల్లో పూజలు, దర్శనం, వసతి, భోజనం, తదితర సదుపాయాలన్నింటినీ ఆ శాఖే సమకూరుస్తోంది.

దరఖాస్తుతో ప్రారంభం

ప్రతి మండలం నుంచి దివ్యవర్శనం యాత్ర కోసం దరఖాస్తు చేసుకోవాలి. ప్రాధాన్యత క్రమంలో 200 మందిని ఎంపిక చేసి ప్రత్యేక బస్సుల్లో పుణ్యక్షేత్రాల సందర్శనకు తీసుకెళ్తారు. ఆన్‌లైన్‌తో పాటు తహసీల్దార్ కార్యాలయాల్లో ప్రత్యేకంగా ఏర్పాటు చేసిన దివ్యవర్శనం బాక్సుల్లో భక్తులు తమ దరఖాస్తులు వేయాలి. వాటిని దేవాదాయ శాఖకు పంపుతారు. దరఖాస్తులను పరిశీలించి వివరాలు సరిచూసుకుని భక్తుల జాబితా రూపొందించి యాత్రకు తీసుకెళ్తారు. సమరసతా సేవా సమితి వంటి సంస్థలు ఈ కృషిలో భాగం పంచుకుంటున్నాయి.

జిల్లాలో దివ్యదర్శనం యాత్ర

దివ్యదర్శనం పుణ్యక్షేత్రాల సందర్శన బస్సు యాత్ర ఈ ఏడాది మార్చి 7వ తేదీన ఒంగోలు నుంచి ప్రారంభమైంది. నాలుగు బస్సుల్లో 200 మంది భక్తులను పుణ్యక్షేత్రాలకు తీసుకెళ్లారు. దేవాదాయ శాఖ డిప్యూటీ కమిషనర్ ఎంవీ సురేష్‌బాబు, సహాయ కమిషనర్ వెండిదండి శ్రీనివాసరెడ్డి పాల్గొని జెండా ఊపి యాత్ర ప్రారంభించారు.

నాలుగు రోజుల యాత్ర

దివ్యదర్శనం యాత్ర నాలుగు రోజుల పాటు పలు పుణ్యక్షేత్రాల మీదుగా సాగుతుంది. వల్లూరమ్మ ఆలయం, శ్రీకాళహస్తి, తిరుచానూరు, తిరుమల, ఒంటిమిట్ట, మహానంది, శ్రీశైలం, త్రిపురాంతకం పుణ్యక్షేతాలను భక్తులు సందర్శించేలా రూట్‌మ్యాప్ రూపొందించారు.

నేడు దివ్యదర్శనం యాత్ర రజతోత్సవం

మార్చి 7న జిల్లాలో తొలి దివ్యదర్శనం యాత్ర ప్రారంభమైంది. ఈ నెల 22న కారంచేడు మండలం నుంచి 24వ యాత్ర బయల్దేరింది. 29వ తేదీ మంగళవారం త్రిపురాంతకం పుణ్యక్షేత్రం నుంచి 25వ విడత దివ్యదర్శనం బస్సు యాత్ర ప్రారంభం కానుంది. ఈ అరుదైన సందర్భాన్ని పురస్కరించుకుని ప్రత్యేక కార్యక్రమాన్ని నిర్వహించనున్నారు.

ఇప్పటి వరకు పూర్తయిన మండలాలు ఇవీ..

జిల్లాలో 56 మండలాలు ఉండగా దివ్యదర్శనం యాత్రలో ఇప్పటి వరకు 28 మండలాలకు భాగస్వామ్యం లభించింది. ఒంగోలు, కొత్తపట్టణం, చీరాల, గిద్దలూరు, రాచర్ల, ఇంకొల్లు, టంగుటూరు, చిన్నగంజాం, వేటపాలెం, సింగరాయకొండ, నాగులుప్పలపాడు, జరుగుమల్లి, హనుమంతునిపాడు, కందుకూరు, పొన్నలూరు, వెలిగండ్ల, మద్రిపూడి, బల్లికురవ, యద్దనపూడి, అర్ధవీడు, ఉలవపాడు, బేస్తవారిపేట, కొమరోలు, తర్లుబాడు, పుల్లలచెరువు, కారంచేడు వంటి మండలాలకు ప్రాధాన్యం లభించింది. మంగళవారం త్రిపురాంతకం నుంచి దివ్యదర్శనం యాత్ర ప్రారంభం కానుంది.

జిల్లాలో దివ్య దర్శనం విజయవంతం :



జిల్లాలో దివ్యవర్శనం యాత్రకు భక్తుల నుంచి అపూర్వ స్పందన లభిస్తోంది. దేవాదాయ శాఖ కమిషనర్ ఆదేశాల మేరకు ఈ కార్యక్రమాన్ని జిల్లాలో విజయవంతం చేసేందుకు, భక్తులను ఆకర్షించేందుకు విస్తృత ప్రచారం నిర్వహించాం. ఇప్పటి వరకు 5 వేల మంది భక్తులు పుణ్యక్షేత్రాలను ఉచితంగా సందర్శించారు. మిగిలిన మండలాల వారికి కూడా ప్రాధాన్యత క్రమంలో అవకాశం కల్పిస్తాం. యాత్రను విజయవంతం చేస్తున్న అందరికీ కృతజ్ఞతలు.

– *వెండిదండి శ్రీనివాసరెడ్డి*, సహాయ కమిషనర్

విద్యుత్‌శాఖ కాంట్రాక్ట్ కార్మికుల సమ్మె నోటీస్

ఒంగోలు క్రైం : విద్యుత్ శాఖ కాంట్రాక్ట్ కార్మిక సంఘం ఆధ్వర్యంలో ఏపీఎస్‌పీడీసీఎల్, ట్రాన్స్‌కో ఎస్ఈలకు సోమవారం సమ్మె నోటీస్ ఇచ్చారు. ఈ మేరకు స్థానిక 132 కేవీ సబ్‌స్టేషన్ నుంచి ర్యాలీగా బయల్దేరి రెండు ఎస్ఈ కార్యాలయాలకు వెళ్లారు. యునైటెడ్ ఎలక్ట్రిసిటీ రీజియన్ అధ్యక్షుడు జీవీ రాగయ్య ఆధ్వర్యంలో ప్రధాన కార్యదర్శి ఎంసీహెచ్ వీరాంజనేయులు, సంఘ నాయకులు తొలుత ట్రాన్స్‌కో ఎస్ఈని కలిసి సమ్మె నోటీస్ అందజేశారు. అనంతరం ఏపీఎస్‌పీడీసీఎల్ ఎస్ఈ సుబ్బరాజును ఆయన కార్యాలయంలో కలిసి సమ్మె నోటీసు అందజేశారు. అనంతరం జీవీ రాగయ్య మాట్లాడుతూ విద్యుత్ కాంట్రాక్ట్ కార్మికుల రెగ్యులరైజేషన్ గురించి సమ్మె నోటీసు ఇచ్చామని చెప్పారు. అదేవిధంగా సమాన పనికి సమాన వేతనం, పీస్ రేటు రద్దు, పీఎఫ్, ఈఎస్ఐ వర్తింపచేయడం వంటి సమస్యల సాధన కోసం సెప్టెంబర్ 30 నుంచి సమ్మె చేయనున్నట్లు ఆయన పేర్కొన్నారు. కార్యక్రమంలో యూనియన్ నాయకులు జి.శ్రీనివాసులు, కె.పాపారావు, నరేష్‌బాబు ఉన్నారు.

అర్జీలను సత్వరమే పరిష్కరించాలి

– జాయింట్ కలెక్టర్ నాగలక్ష్మి ఆదేశం

ఒంగోలు టౌన్ : జిల్లాలో అలర్ట్ మేనేజ్‌మెంట్ సిస్టం (ఏఎంఎస్), 1100 కాల్ సెంటర్, మీ కోసంలో వచ్చిన అర్జీలను సత్వరమే పరిష్కరించాలని జాయింట్ కలెక్టర్ ఎస్.నాగలక్ష్మి ఆదేశించారు. సోమవారం మధ్యాహ్నం స్థానిక సీపీఓ కాన్ఫరెన్స్ హాలులో జిల్లా అధికారులతో ఆమె సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ అలర్ట్ మేనేజ్‌మెంట్ సిస్టం కింద జిల్లాకు సంబంధించిన ప్రతికూల వార్తలను సీఎం కార్యాలయం పరిశీలించి పరిష్కారం కోసం సంబంధిత శాఖలకు పంపుతుందని చెప్పారు. జిల్లా అధికారులు వాటిని విచారించి పరిష్కార నివేదికలు అప్‌లోడ్ చేయాలని ఆదేశించారు. జిల్లాకు 349 అలర్ట్ మేనేజ్‌మెంట్ సిస్టం ఫిర్యాదులురాగా వాటిలో 117 పరిష్కరించారని, మరో 232 అపరిష్కృతంగా ఉన్నాయని చెప్పారు.

వాటిలో ప్రధానంగా జిల్లా పరిషత్‌లో 26, జిల్లా విద్యాశాఖ, ఆర్ అండ్‌బీలో 22 చొప్పున పెండింగ్‌లో ఉన్నాయని పేర్కొన్నారు. 1100 కాల్ సెంటర్, సోషల్ మీడియా, ఏపీ సీఎం కనెక్ట్ కింద 2423 ఫిర్యాదులు అందగా వాటిలో 1853 పరిష్కరించారని, మిగిలిన 570 ఫిర్యాదులను వెంటనే పరిష్కరించాలని ఆదేశించారు. మీ కోసం అర్జీల పరిష్కారంలో 99.04 శాతంతో జిల్లా రాష్ట్రంలో నాలుగో స్థానంలో ఉందని, గడువు దాటిన అర్జీలు 730, గడువులోపు అర్జీలు 942 ఉన్నాయని, వాటిని వెంటనే పరిష్కరించేందుకు చర్యలు తీసుకోవాలని సూచించారు. మానవ హక్కుల సంఘం, లోకాయుక్త, హైకోర్టు కేసులకు సంబంధించిన విషయాలను అతి జాగ్రత్తగా భావించి ఏ మాత్రం ఆలస్యం చేయకుండా ఈ నెల 30వ తేదీలోపు ఆఫైళ్లను సర్క్యులేట్ చేయాలని కోరారు. ఆయా కేసులు పూర్తి స్థాయిలో ముగిసే వరకు వాటిని నిరంతరం పర్యవేక్షిస్తూ ఉండాలని జేసీ చెప్పారు. సమావేశంలో జిల్లా రెవెన్యూ అధికారి డాక్టర్ ఎన్. ప్రభాకర్‌రెడ్డి పాల్గొన్నారు.

ఎస్పీ గ్రీవెన్స్‌కు 62 అర్జీలు

ఒంగోలు క్రైం :

ఎస్పీ బి.సత్య ఏసుబాబు సోమవారం నిర్వహించిన గ్రీవెన్స్ సెల్‌కు 62 అర్జీలు వచ్చాయి. జిల్లా నలుమూలల నుంచి బాధితులు తమ సమస్యలను ఎస్పీకి విన్నవించుకున్నారు. వచ్చిన అర్జీల్లో భూ వివాదాలు, ఆర్థిక లావాదేవీలు, వరకట్నం వేధింపులకు సంబంధించినవి అధికంగా ఉన్నాయి. వెంటనే సంబంధిత అధికారులకు బాధితుల సమస్యలను తెలిపి వాటి పరిష్కారానికి చర్యలు తీసుకోవాలని ఎస్పీ ఆదేశించారు. గ్రీవెన్స్ కార్యక్రమంలో డీసీఆర్‌బీ సీఐ రవిచంద్ర, ఎస్ఐ జె.నాగరాజు, కేవీ రెడ్డి పాల్గొన్నారు.


బాధితురాలిని విచారిస్తున్న ఎస్పీ

రైతులను నట్టేట ముంచుతున్న ప్రభుత్వం

రైతు సంఘం రాష్ట్ర ప్రధాన కార్యదర్శి పెద్దిరెడ్డి ధ్వజం



కలెక్టరేట్ వద్ద ధర్నాను ఉద్దేశించి మాట్లాడుతున్న పెద్దిరెడ్డి

ఒంగోలు టౌన్ : రాష్ట్రంలోని రైతులను ప్రభుత్వం నట్టేట ముంచుతోందని రైతు సంఘం రాష్ట్ర ప్రధాన కార్యదర్శి పూల పెద్దిరెడ్డి ధ్వజమెత్తారు. ప్రకృతి వైపరీత్యాలను ఎదుర్కొని పంటలు పండించిన రైతులకు గిట్టుబాటు ధర లేకుండా చేస్తోందని మండిపడ్డారు. రైతు సంఘం జిల్లా శాఖ ఆధ్వర్యంలో సోమవారం కలెక్టరేట్ వద్ద ధర్నా నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రైతులను ఆదుకోవడంలో ప్రభుత్వం నిర్లక్ష్యంగా వ్యవహరిస్తోందని విమర్శించారు. గత సార్వత్రిక ఎన్నికల సమయంలో రైతాంగం సంక్షేమం కోసం ధరల స్థిరీకరణ నిధి ఏర్పాటు చేస్తామని ప్రకటించిన చంద్రబాబు.. అధికారంలోకి వచ్చిన మూడున్నరేళ్లు అయినా దాని ఊసే ఎత్తడం లేదని మండిపడ్డారు. అందినకాడికి అప్పులు చేసిన రైతులు గిట్టుబాటు ధర లేకపోవడంతో చివరకు ఆత్మహత్యలు చేసుకుంటున్నారని, రైతులు బలవణ్మరణాలకు పాల్పడుతున్నా చంద్రబాబు మనసు మారడం లేదని ధ్వజమెత్తారు. రైతులు ఎదుర్కొంటున్న సమస్యలను పరిష్కరించే వరకు ప్రభుత్వంపై ఉద్యమించాలని పిలుపునిచ్చారు. రైతు సంఘం జిల్లా కార్యదర్శి పమిడి వెంకట్రావు మాట్లాడుతూ జిల్లాలో 2016–2017 సంవత్సరంలో మిర్చి రైతులు నష్టపోతే వారిని ఆదుకోవడంలో ప్రభుత్వం విఫలమైందన్నారు. వర్షాలు లేక బోర్లు ఎండిపోయి మిర్చి పంట ఎండిపోతుంటే పరిహారం ఇవ్వలేదన్నారు. ఎకరాకు లక్ష రూపాయల వరకు ఖర్చు చేసిన రైతులు చివరకు పీకల్లోతు అప్పుల్లో కూరుకుపోయారని విచారం వ్యక్తం చేశారు. ఎండిన మిర్చి రైతులను వెంటనే ఆదుకోవాలని డిమాండ్ చేశారు. ధర్నాలో రైతు సంఘం నాయకులు కందిమళ్ల రామకోటేశ్వరరావు పాల్గొన్నారు. ధర్నా అనంతరం జిల్లా కలెక్టర్‌ను కలిసి వినతిపత్రం సమర్పించారు.

భవిష్యం

మేషం: ముఖ్యమైన కార్యక్రమాలలో ఆటంకాలు. వృథా ఖర్చులు. మిత్రులతో స్వల్ప వివాదాలు. ఆలోచనలు కలసిరావు. వృత్తి, వ్యాపారాలలో ఒడిదుడుకులు.

వృషభం: పనులు విజయవంతంగా సాగుతాయి. ఆప్తుల నుంచి శుభవార్తలు. వాహనయోగం. చర్చల్లో పురోగతి. వ్యాపారాలు లాభసాటిగా ఉంటాయి. ఉద్యోగులకు పదోన్నతులు.



మిథునం: అప్రయత్న కార్యసిద్ధి. ప్రముఖుల నుంచి ముఖ్య సందేశం. వస్తులాభాలు. పాతమిత్రుల కలయిక. వ్యాపారాలు, ఉద్యోగాలలో అనుకూల పరిస్థితి.

కర్కాటకం: శ్రమ తప్పదు. పనుల్లో అవాంతరాలు. వ్యయప్రయాసలు. అనారోగ్యం. కుటుంబసభ్యులతో వివాదాలు. వ్యాపారాలు, ఉద్యోగాలలో గందరగోళం.

సింహం: వ్యవహారాలలో అవరోధాలు. ఆకస్మిక ప్రయాణాలు. కుటుంబంలో చికాకులు. ఆరోగ్యభంగం. దైవదర్శనాలు. వృత్తి, వ్యాపారాలలో మార్పులు.

కన్య: కొత్త వ్యక్తుల పరిచయం. శుభవార్తలు. ఆర్థిక ప్రగతి. నూతనోత్సాహంతో ముందడుగు వేస్తారు. వ్యాపారాలు విస్తరిస్తారు. ఉద్యోగులకు మంచి గుర్తింపు.

తుల: వ్యవహారాలలో అవరోధాలు. ఆకస్మిక ప్రయాణాలు. అనారోగ్యం. ఆలయాలు సందర్శిస్తారు. వ్యాపారాలు, ఉద్యోగాలలో ఒత్తిళ్లు.

వృశ్చికం: కుటుంబంలో శుభకార్యాలు. ఆకస్మిక ధన, వస్తులాభాలు. చిన్ననాటి మిత్రుల కలయిక. విందువినోదాలు. వ్యాపార విస్తరణ. ఉద్యోగులకు నూతనోత్సాహం.

ధనుస్సు: ఆదాయానికి మించిన ఖర్చులు. బంధువులతో అకారణంగా విరోధాలు. దూరప్రయాణాలు. ఆరోగ్యసమస్యలు. వృత్తి, వ్యాపారాలలో స్వల్ప చికాకులు.

మకరం: కుటుంబసభ్యులతో సఖ్యత. విందు వినోదాలు. యత్నకార్యసిద్ధి. వస్తులాభాలు. పాతమిత్రుల కలయిక. వృత్తి, వ్యాపారాలలో ముందడుగు.

కుంభం: అనుకూల సమాచారం. ఇంటాబయటా ప్రోత్సాహం. ఆర్థికాభివృద్ధి. భూవివాదాల పరిష్కారం. వృత్తి, వ్యాపారాలు సజావుగా సాగుతాయి.

మీనం: కుటుంబ, ఆరోగ్య సమస్యలు. వృథా ఖర్చులు. ఆకస్మిక ప్రయాణాలు. మిత్రులతో కలహాలు. వ్యాపారాలు నిరాశాజనకంగా ఉంటాయి. ఉద్యోగులకు పనిభారం.

– సింహంభట్ల సుబ్బారావు

రైల్వే టైంటేబుల్

రైల్వే ఎంక్వైరీ టోల్‌ఫ్రీ నం:139

రైలు బండ్ల వేళల్లో పలు మార్పులు చోటుచేసుకున్నాయి.

(ఒంగోలు నుంచి గూడూరు వైపునకు - అప్‌లైన్)

రైలు నం.	రైలు పేరు	నుంచి	వరకు	రైలు బయలుదేరే సమయం
17644	సర్కార్	కాకినాడ	చెన్నై(రోజూ)	00.31
12604		హైదరాబాద్	చెన్నై(రోజూ)	00.49
17210	శేషాద్రి	కాకినాడ	బెంగళూరు(రోజూ)	01.06
12616	జీటీ	న్యూఢిల్లీ	చెన్నై(రోజూ)	01.23
12734	నారాయణాద్రి	సికింద్రాబాద్	తిరుపతి(రోజూ)	01.33
12764	పద్మావతి	సికింద్రాబాద్	తిరుపతి(బుధ,గురు మినహా)	02.36
12760	చార్మినార్	హైదరాబాద్	చెన్నై(రోజూ)	03.05
22871		భువనేశ్వర్	తిరుపతి(సోమ)	03.52
22879		భువనేశ్వర్	తిరుపతి(ఆది)	03.52
22869		విశాఖపట్నం	చెన్నై(మంగళ)	03.32
12830		భువనేశ్వర్	చెన్నై(శుక్ర)	03.32
12898		భువనేశ్వర్	పాండిచ్చేరి(బుధ)	03.32
12851		భిలాస్‌పూర్	చెన్నై(శుక్ర)	03.32
16032	అండమాన్	జమ్మూతావి	చెన్నై(సోమ,మంగళ,శుక్ర)	04.42
16094	లక్నో	లక్నో	చెన్నై(బుధ,శని)	04.42
15120		వారణాశి	రామేశ్వరం(మంగళ)	04.53
16360		పాట్నా	ఎర్నాకుళం(గురు)	04.53
12710	సింహపురి	సికింద్రాబాద్	గూడూరు(రోజూ)	06.32
12711	పినాకినీ	విజయవాడ	చెన్నై(రోజూ)	08.04
12577		దర్భంగ	బెంగళూరు(గురు)	09.19
12296	సంఘమిత్ర	పాట్నా	బెంగళూరు(రోజూ)	08.14
22612		న్యూజల్పాయ్‌గురి	చెన్నై(ఆది)	09.29
12670		చాప్రా	చెన్నై(బుధ,శుక్ర)	09.19
22859		పూరి	చెన్నై(సోమ)	09.29
15906		దిబ్రూగర్ టౌన్	కన్యాకుమారి(మంగళ)	09.29
17479		పూరి	తిరుపతి(ఆది,బుధ మినహా)	10.45
17481		భిలాస్‌పూర్	తిరుపతి(బుధ, ఆది)	10.45
12655	నవజీవన్	అహ్మదాబాద్	చెన్నై(రోజూ)	10.57
22614		హల్దియా	చెన్నై(ఆది)	11.42
22825		షాలీమార్	చెన్నై(బుధ)	11.42
22605		పురూలియా	విల్లుపురం(మంగళ)	11.42
22851		సత్రాగర్	మంగళూర్(శుక్ర)	12.54
15930		దిబ్రూగర్‌టౌన్	చెన్నై(బుధ)	14.09
15630		గౌహతి	చెన్నై(ఆది)	14.09
12665		హౌరా	కన్యాకుమారి(మంగళ)	14.09
12663	తిరుచ్చి	హౌరా	తిరుచ్చి(సోమ,శుక్ర)	14.09
12389		గయ	చెన్నై ఎగ్మూర్(సోమ)	14.44
17406	కృష్ణా	అదిలాబాద్	తిరుపతి(రోజూ)	15.48
12612	గరీబ్‌రథ్	హజరత్ నిజాముద్దీన్	చెన్నై(మంగళ)	16.19
12078	జనశతాబ్ది(వయా గుంటూరు)	విజయవాడ	చెన్నై(మంగళ మినహా)	18.05
12889		టాటా	యశ్వంత్‌పూర్(శని)	17.34
12511	రప్తీసాగర్	గరఖ్‌పూర్	తిరువనంతపురం (సోమ,శుక్ర,శని)	18.04
12521		బరోని	ఎర్నాకుళం(బుధ)	18.04
22645	అహల్యనగర్	ఇండోర్	తిరువనంతపురం(మంగళ)	18.04
22647		కోర్బా	తిరువనంతపురం(గురు,ఆది)	18.04
12863	యశ్వంత్‌పూర్	హౌరా	యశ్వంత్‌పూర్(రోజూ)	18.57
22851		సత్రాగర్	మంగళూర్(శుక్ర)	12.54
17230	శబరి	హైదరాబాద్	కోచ్చివేళి(రోజూ)	19.59
22606		విల్లుపురం	పురూలియా(శని)	21.05
13351	బొకారో	ధన్‌బాద్	అలెప్పీ(రోజూ)	19.30
16318		జమ్మూతావి	కన్యాకుమారి(బుధ)	21.13
12839	మెయిల్	హౌరా	చెన్నై(రోజూ)	22.46
12660	గురుదేవ్	షాలీమార్	నాగర్‌కోయిల్(గురు)	22.57
17488	తిరుమల	విశాఖపట్నం	తిరుపతి(రోజూ)	23.22
15902		దిబ్రూగర్‌టౌన్	యశ్వంత్‌పూర్(ఆది)	23.40
17402		నర్సాపూర్	తిరుపతి(రోజూ)	23.33
22801		విశాఖపట్నం	చెన్నై(శని)	04.00
16863		భక్తి కోటి	మన్నార్‌గుడి(శుక్ర)	04.30

ప్యాసింజర్‌లు

57330	ప్యాసింజర్	గుంటూరు	తిరుపతి(రోజూ)	05.42
67298	ప్యాసింజర్	విజయవాడ	ఒంగోలు(రోజూ)	9.10 (ఒంగోలు వస్తుంది)
67280	ప్యాసింజర్	ఒంగోలు	గూడూరు(రోజూ)	09.40
67263	ప్యాసింజర్	విజయవాడ	ఒంగోలు(రోజూ)	11.40(ఒంగోలు వస్తుంది)
67256	ప్యాసింజర్	తెనాలి	ఒంగోలు(రోజూ)	14.00(ఒంగోలు వస్తుంది)
57242	ప్యాసింజర్	విజయవాడ	బిట్రగుంట(రోజూ)	18.50
57258	ప్యాసింజర్	కాకినాడ	తిరుపతి(రోజూ)	19.10
57278	ప్యాసింజర్	విజయవాడ	బిట్రగుంట(రోజూ)	21.40

రైల్వే టైంటేబుల్

రైల్వే ఎంక్వైరీ టోల్‌ఫ్రీ నం:139

రైలు బండ్ల వేళల్లో పలు మార్పులు చోటుచేసుకున్నాయి.

(మార్కాపురం రోడ్డు నుంచి గుంతకల్లు వైపునకు)

నంబర్	సర్వీసు పేరు	రాక	పోక
56504	విజయవాడ– యశ్వంతపూర్	01.09	01.10
57326	గుంటూరు – కాచిగూడ	08.24	08.25
57311	తెనాలి – మార్కాపురం రోడ్	09.45	10.05
56501	విజయవాడ – హుబ్లీ (డైలీ)	11.52	11.53
57328	గుంటూరు – డోన్	15.31	15.32
17211	మచిలీపట్నం –యశ్వంతపూర్ (సోమ, బుధ, శుక్ర)	20.19	20.20
22883	పూరి –యశ్వంతపూర్ (గరీబ్‌రథ్, శని)	08.57	08.58
57306	గుంటూరు – సికింద్రాబాద్	20.53	20.54
17225	విజయవాడ – హుబ్లీ (డైలీ)	23.19	23.20
18047	హౌరా – వాస్కోడిగామా (అమరావతి) మంగళ, బుధ, శుక్ర, శని	22.19	22.20
18463	భువనేశ్వర్ – బెంగళూరు (ప్రశాంతి)	22.54	22.55
22831	హౌరా– పుట్టపర్తి (గురువారం)	14.20	14.21
17215	విజయవాడ – ధర్మవరం (మంగళ, గురు, శని)	2.31	2.32

బుల్లితెర

W

SAKSHI TV


ఉ. 07.00 గంటల నుండి ప్రతి గంటకు సాక్షి న్యూస్ బులెటిన్

ఉ.06.45 నిరీక్షణ
ఉ.07.00 న్యూస్ 360
ఉ.07.30 కేఎస్‌ఆర్ లైవ్ షో
ఉ.09.00 కాకినాడ ఓట్
ఉ.09.30 మ్యాగజీన్ స్టోరీ
ఉ.10.00 కాకినాడ ఓట్
ఉ.10.30 కాకినాడ ఓట్
మ.02.30 కాకినాడ ఓట్
సా.04.30 కాకినాడ ఓట్
సా.05.00 కాకినాడ ఓట్
సా.05.30 ఉర్దూ న్యూస్
రా.07.30 పొలిటికల్ కారిడార్
రా.08.00 ఫోర్త్ ఎస్టేట్
రా.09.00 న్యూస్ 360
రా.09.30 మ్యాగజీన్ స్టోరీ
రా.10.30 స్క్రీన్‌ప్లే
రా.11.30 న్యూస్ ఫీచర్

టీవీలో ఈరోజు సినిమాలు




జెమిని మూవీస్
ఉ.07.00 సోగ్గాడి పెళ్ళాం
ఉ.09.30 గోపి గోడమీద పిల్లి
మ.12.00 జెమిని
మ.03.00 అల్లరి ప్రియుడు
రా.09.00 బంగారు బుల్లోడు



మూవీస్ నౌ
ఉ.08.50 హూ యామ్ ఐ?
ఉ.11.05 మోడరన్ టైమ్స్
మ.12.50 ఆక్టోపస్సీ
సా.04.35 ట్రెమోర్స్ 2
రా.06.35 యాంట్-మ్యాన్



హెచ్‌బీవో
ఉ.06.40 రష్ అవర్ 2
ఉ.11.59 మ్యాన్ ఆఫ్ స్టీల్
మ.02.28 ద ఇటాలియన్ జాబ్
సా.04.26 వెల్కమ్ టు ద జంగిల్
రా.09.00 ద హ్యాంగోవర్-2



స్టార్ గోల్డ్
ఉ.06.50 రామాయణ: ద ఎపిక్
ఉ.09.05 వాంటెడ్
మ.12.20 ధృవ
మ.03.40 గంగాజల్
సా.06.55 సింగం రిటర్న్స్



మా మూవీస్
ఉ.07.00 సిసింద్రీ
ఉ.09.00 హలో బ్రదర్
మ.12.00 ఆవిడా మా ఆవిడే
మ.03.00 రాజన్న
సా.05.00 శిరిడి సాయి



జీ క్లాసిక్
ఉ.06.29 గోపిచంద్ జాసూస్
ఉ.09.24 శిఖర్
మ.12.25 దీవార్
మ.03.05 రంగ్
రా.10.42 భవానీ జంక్షన్

ప్రకాశం వాతావరణం

గరిష్టం : 34.0° | కనిష్టం : 26.8°



నేడు : స్వల్పంగా వర్షం పడవచ్చు. గాలులు వీయవచ్చు. ఆకాశం పాక్షికంగా మేఘావృతమై ఉంటుంది.
గరిష్టం 31 డిగ్రీలు, కనిష్టం 26 డిగ్రీలు.




రేపు : బలమైన గాలులు వీయవచ్చు. ఆకాశం మేఘావృతమై ఉంటుంది. వర్షం పడవచ్చు.
గరిష్టం 31 డిగ్రీలు, కనిష్టం 26 డిగ్రీలు.



గురువారం : స్వల్పంగా చలిగాలులు వీయవచ్చు. ఆకాశం పాక్షికంగా మేఘావృతమై ఉంటుంది. గరిష్టం 32 డిగ్రీలు, కనిష్టం 26 డిగ్రీలు.

తిరుమల సమాచారం



తిరుమలలో సోమవారం భక్తుల రద్దీ ఎక్కువగా ఉంది. దర్శనం కోసం భక్తులు వేచి ఉండే వైకుంఠం క్యూ కాంప్లెక్స్‌లో 31 కంపార్టుమెంట్లు నిండి, క్యూ వెలుపలకు వచ్చింది.

సాయంత్రం 6 గంటలకు అందిన సమాచారం :

గదుల వివరాలు:

ఉచిత గదులు	–	ఖాళీ లేవు
రూ.50 గదులు	–	ఖాళీ లేవు
రూ.100 గదులు	–	ఖాళీ లేవు
రూ.500 గదులు	–	ఖాళీ లేవు

సేవలు

సహస్రదీపాలంకరణ సేవ	–	ఖాళీ లేవు
వసంతోత్సవం	–	ఖాళీ లేవు
ఆర్జిత బ్రహ్మోత్సవం	–	ఖాళీ లేవు

మంగళవారం ప్రత్యేక సేవ : అష్టదళపాదపద్మారాధన

రిపోర్టర్ల ఫోన్ నెంబర్లు : ఒంగోలు - శ్రీనివాసరావు : 9705347541 ; ఒంగోలు టౌన్ - కిషోర్ : 9705347546 ; ఒంగోలు క్రైం - మాల్యాద్రి : 9951760678 ; ఒంగోలు సెంట్రల్ - సువర్ణరాజు : 9063790999 ; ఒంగోలు టూటౌన్ - ఏడుకొండలు : 9618874024 ; ఒంగోలు అర్బన్ - రామకృష్ణ : 8520084565 ; ఒంగోలు కల్చరల్ - ఎంవీఎస్ శాస్త్రి : 9948409528; ఒంగోలు రూరల్ - కరుణాకర్ : 9959590335 ; కొత్తపట్నం - వెంకట్రావు : 9963873908



గిడుగు స్ఫూర్తితో ఉద్యమించాలి

ఒంగోలు కల్చరల్: వ్యావహారిక భాషా యోధుడు గిడుగు రామ్మూర్తి స్ఫూర్తితో తెలుగు భాషను పాలనా భాషగా తీర్చిదిద్దేందుకు పాలకులు చర్యలు చేపట్టాలని జిల్లా ముస్లిం రచయితల సంఘం అధ్యక్షుడు షేక్ మహబూబ్ జాన్ అన్నారు. స్థానిక ఇస్లాంపేట 1వ వీధిలోని లిటిల్ ఏంజల్స్ పాఠశాలలో సంఘం ఆధ్వర్యంలో సోమవారం ఏర్పాటైన తెలుగుభాషా దినోత్సవ కార్యక్రమానికి ఆయన అధ్యక్షత వహించి ప్రసంగించారు. తెలుగుభాషా విశిష్టతను విద్యార్థులకు తెలియచెప్పారు. తెలుగుభాషా పరిరక్షణకు భాషాభిమానులు, సాహిత్యవేత్తలు ఉద్యమించాలని పిలుపునిచ్చారు. గిడుగు చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. కుర్రా ప్రసాద్, మల్లవరపు రాజేశ్వరరావు, ఎండీ ఫజులుల్లా, హుమయూన్ బాషా పాల్గొన్నారు.


తెలుగు భాషా దినోత్సవం కార్యక్రమంలో పాల్గొన్న సంస్థల ప్రతినిధులు

31న సైకత గణపతి నిమజ్జనోత్సవం

ఒంగోలు కల్చరల్:

స్థానిక ఉగ్గలకుంటలో ఏర్పాటు చేసిన సైకత గణపతి నిమజ్జనం ఈ నెల 31న సాయంత్రం 5 గంటలకు నిర్వహించనున్నట్లు వలంటరీ ఎన్విరాన్‌మెంట్ ఆర్గనైజేషన్ అధ్యక్షుడు జి. వీరభద్రాచారి తెలిపారు. స్థానికంగా సోమవారం ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడారు. వినాయక చవితిని పర్యావరణహితంగా జరుపుకోవాలనే సందేశం ప్రజల్లోకి వెళ్లేలా సంస్థ ఆధ్వర్యంలో ఇసుకతో ప్రత్యేకంగా సైకత గణపతికి రూపకల్పన చేశామన్నారు. 31న పూజా జలంతో సైకత గణపతి నిమజ్జనోత్సవాన్ని నిర్వహిస్తున్నామన్నారు. భక్తులు పెద్దసంఖ్యలో హాజరై కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని కోరారు. విలేకరుల సమావేశంలో ఎం శ్రీనివాసులు, పి. సుధాకర్, ఎం ఈశ్వరయ్య పాల్గొన్నారు.

ఇంటర్వ్యూలకు 518 మంది హాజరు

కొత్తపట్నం: కార్పొరేషన్ల కింద రుణాల మంజూరుకు ఈ నెల 23 నుంచి 28 వరకు నిర్వహించిన ఇంటర్వ్యూలకు 518 మంది హాజరైనట్లు ఎంపీడీఓ బి.ఇందురేఖ తెలిపారు. ఎస్టీలు 59 మంది, ఎస్సీలు 230 మంది, బీసీలు 182 మంది, మైనార్టీలు 28 మంది, కాపులు 19 మంది ఇంటర్వ్యూలకు హాజరయ్యారు. ఈ సందర్భంగా బ్యాంకు మేనేజర్ అర్జీదారులను పరిశీలించి అర్హులను తేల్చారు. జాబితాను కార్పొరేషన్లకు పంపించి లబ్ధిదారులను ఎంపిక చేసి రుణాన్ని ఖాతాల్లో జమ చేస్తామన్నారు. సిండికేక్ బ్యాంక్ మేనేజర్ బి.పరుశురాముడు, ఈతముక్కల ఇండియన్ బ్యాంక్ మేనేజర్ మోహన్‌కృష్ణ, మడనూరు సెంట్రల్ బ్యాంక్ మేనేజర్ ఎస్‌బీ సురేష్‌బాబు, అల్లూరు పినాకినీ బ్యాంక్ మేనేజర్ మురహర్‌రెడ్డి, ఈఓఆర్డీ బి.అజిత, పంచాయతీ కార్యదర్శులు పాల్గొన్నారు.


ఇంటర్వ్యూలు నిర్వహిస్తున్న అధికారులు, బ్యాంకర్లు

బహిరంగ ప్రకటన

నా క్లయింటు ప్రకాశంజిల్లా, ఒంగోలు మండలం నర్సాపుర అగ్రహారం గ్రామ నివాసి రావూరి వెంకట్రావు గారి కుమారుడు వెంకయ్య అను వారు నాకు యిచ్చిన సంజాయిషి మేరకు యావన్మందికి యిందుమూలముగా తెలియజేయునది ఏమనగా:

ఈ క్రింది కనబరిచిన షెడ్యూలు దాఖలాస్తిని నా క్లయింటు ప్రకాశం జిల్లా, టంగుటూరు మండలం టంగుటూరు గ్రామం, చెల్లెమ్మతోట నివాసి ప్రత్తిపాటి వెంకటేశ్వర్లు గారి కుమారుడు ప్రత్తిపాటి ప్రసాద్ అను వారి నుండి తేది. 03.08.2017దిన నా క్లయింటు పరంగా విక్రయ ఖరారు అగ్రిమెంటు పొందియున్నారు. నా క్లయింటు అగ్రిమెంటు కాలమందు కొంత పైకమును బయానగా నగదు రూపమున చెల్లించి యున్నారు. మిగులు క్రయధనం చెల్లించి నా క్లయింటు పరంగా గాని లేక అతను కోరిన వారి పేరునగాని రిజిష్టరు విక్రయం పొందుటకు సంసిద్ధులై యున్నందున, సదరు షెడ్యూలు దాఖలాస్తి కొనుగోలుపై ఎవరికైననూ ఎలాంటి ఆక్షేపణలు యున్న యెడల వెంటనే ఈ క్రింది చిరునామాకు సరియగు దస్తావేజులతో సహా స్వయంగా సంప్రదించి గాని లేక వ్రాతపూర్వకంగా గాని ఆక్షేపణలు 10 దినములలోగా తెలియ పరచగలరు. అట్లు తెలియ జేయని యెడల సదరు షెడ్యూలాస్తిపై ఎలాంటి క్లయింలుగాని ఎట్టి వివాదములు గాని లేని ఆస్తిగా భావించి, నా క్లయింటు రిజిష్టరు విక్రయం పొందగలరు. దరిమిలా చేయు ఎలాంటి ఆక్షేపణలు నా క్లయింటు హక్కు, అధికారములను భంగపరచజాలవని యిందు మూలంగా రూఢిగా తెలియజేయడమైనది.

షెడ్యూలు : ప్రకాశంజిల్లా, ఒంగోలు జాయింటు సబ్ రిజిష్టరు యిలాకా, ఒంగోలు మునిసిపల్ కార్పోరేషను, 6వ వార్డు 3వ బ్లాకు, అన్నవరప్పాడు గ్రామ సర్వేనెం. 15/2 మరియు 15/5ర్లు గల ప్లాటు నెం. 13రు డోరు నెం. 37-1-406/10 రు గల ఆర్.సి.సి బిల్డింగుకు హద్దులు: తూర్పు : ప్రత్తిపాటి సుజాత గారి ఆస్తి - ఈ దిశ 101 అడుగులు, దక్షిణం : ప్లాటు నెం. 18రు స్థలం - ఈదిశ 15 అడుగులు 9 అంగుళాలు పడమర : ప్లాటు నెం. 13లోని నిల్వ ఆస్తి - ఈ దిశ 101 అడుగులు ఉత్తరం : మునిసిపల్ కార్పోరేషను వారి రోడ్డు - ఈ దిశ 15 అడుగుల 9 అంగుళాలు.

ఈ హద్దులలోని 22 గదుల స్థలంలో నిర్మించిన పైన కనబరిచిన డోరు నెంబరు గల ఆర్.సి.సి బిల్డింగ్.

ఇట్లు : **పర్వత రెడ్డి వెంకటేశ్వరరావు**
న్యాయవాది, సీతారాంపురం, ఒంగోలు నగరం
సెల్ : 94402 34169 ఫోన్ : 08592 236289

ఒంగోలు
తేది: 28-08-2017

దళారుల నమ్మి మోసపోవద్దు

– అర్హులైన వారికే రుణాలు
– కమిషనర్ వెంకటకృష్ణ

ఒంగోలు అర్బన్ : సబ్సిడీ రుణాలకు దరఖాస్తు చేసుకున్న వారు దళారులను నమ్మి మోసపోవద్దని నగరపాలక సంస్థ కమిషనర్ సంక్రాంతి వెంకటకృష్ణ తెలిపారు. యూనిట్లను బట్టి రుణాలు మంజూరు చేస్తూ వీలైనంత ఎక్కువమందికి రుణాలు వచ్చేలా చేస్తామన్నారు. అర్హులైన దరఖాస్తుదారులకు తప్పక రుణాలు మంజూరవుతాయని తెలిపారు. మధ్యవర్తులు, దళారులను ప్రోత్సహించవద్దని దరఖాస్తుదారులకు సూచించారు.

ఇండస్ట్రియల్ టూర్‌కు పేస్ విద్యార్థులు



ఒంగోలు: స్థానిక పేస్ ఇంజినీరింగ్ కాలేజీలో మూడవ సంవత్సరం చదువుతున్న మెకానికల్ విద్యార్థులు ఇండస్ట్రియల్ టూర్‌కు బయల్దేరివెళ్లారు. చెన్నై, కోయంబత్తూరు, కన్యాకుమారి, ఊటీ మొదలైన ప్రదేశాల్లో ఉన్న ప్రముఖ పరిశ్రమలను వీరు సందర్శిస్తారని కాలేజీ కరస్పాండెంట్ మద్దిశెట్టి శ్రీధర్ తెలిపారు. కాలేజీప్రిన్సిపాల్ డాక్టర్ శ్రీనివాస మోహన్ , మెకానికల్ ఇన్‌ఛార్జి కె.అరుణశాంతి తదితరులు వారికి శుభాకాంక్షలు తెలిపారు.

ఐఐటీ ఫౌండేషన్ పరీక్షలో మాంటిస్సోరి ప్రతిభ

ఒంగోలు: ఐఐటీ ఫౌండేషన్ పరీక్షల్లో తమ పాఠశాల విద్యార్థులు ప్రతిభ కనబరిచి ఉత్తమ ఫలితాలు, నగదు బహుమతులు కై వసం చేసుకున్నారని మాంటిస్సోరి స్కూలు ప్రిన్సిపాల్ సుచరిత తెలిపారు. ఇటీవల ఈ–అభ్యాస్ అకాడమీ ప్రతిష్టాత్మకంగా నిర్వహించిన రాష్ట్రస్థాయి ఐఐటీ టాలెంట్ టెస్టు కె.శాట్ ఫలితాలు విడుదలయ్యాయన్నారు. 5వ తరగతిలో మేధ బాబ్ ప్రథమస్థానంలో నిలిచి రూ.5వేల నగదు బహుమతిని, ఏడవ తరగతిలో లీలాసాయికుమార్, బదరీ ద్వితీయస్థానంలో నిలిచి రూ.3వేల నగదు బహుమతిని, దేదీప్యసాయి తృతీయస్థానంలో నిలిచి రూ.1,000, 9వ తరగతి విద్యార్థి వినయ్‌కుమార్ తృతీయస్థానంలో నిలిచి రూ.1000 సాధించారు. చెక్కులను విద్యార్థులకు ప్రిన్సిపాల్ సుచరిత అందించారు. కరస్పాండెంట్ ప్రకాష్‌బాబు విద్యార్థులను అభినందించారు.

విద్యుత్ అమరవీరులకు నివాళులు

ఒంగోలు టౌన్: నరేంద్రమోదీ, చంద్రబాబు ప్రజా వ్యతిరేక విధానాలపై పోరాడటమే విద్యుత్ అమరవీరులకు ఇచ్చే ఘనమైన నివాళి అని సీపీఎం రాష్ట్ర నాయకుడు జాలా అంజయ్య పిలుపునిచ్చారు. స్థానిక సుందరయ్య భవన్‌లో సోమవారం విద్యుత్ అమరవీరుల సంస్మరణ సభలో ఆయన మాట్లాడారు. విద్యుత్ అమరవీరులు రామకృష్ణ, విష్ణువర్ధన్ రెడ్డి, బాలస్వామి చిత్రపటాలకు పూలమాలలు వేసి నివాళులు అర్పించారు. కార్యక్రమంలో సీపీఎం జిల్లా నాయకులు పీవీ శేషయ్య, కంకణాల ఆంజనేయులు, జి. రమేష్, బి. రఘురాం, సీహెచ్ సుధాకర్, సీహెచ్ వినోద్, జి. నర్సయ్య, పి.సునీల్, అమీర్, రామారావు పాల్గొన్నారు.

కార్పొరేట్ శక్తుల సేవలో మోదీ పాలన

ఒంగోలు టౌన్: ప్రధాని నరేంద్రమోదీ మూడున్నరేళ్ల పాలన కార్పొరేట్ శక్తుల సేవకే పరిమితమైందని సీపీఐ(ఎంఎల్) న్యూడెమోక్రసీ రాష్ట్ర కార్యదర్శి పి. టాన్యా ధ్వజమెత్తారు. స్థానిక మాదాల నారాయణస్వామి భవన్‌లో సోమవారం సాయంత్రం 'మూడేళ్ల మోదీ పాలన – ప్రజలకు ఒరిగిందేమిటీ' అనే అంశంపై జరిగిన సదస్సులో ఆమె ముఖ్య వక్తగా మాట్లాడారు. కేంద్రంలో బీజేపీ అధికారంలోకి వచ్చిన తరువాత మతోన్మాదం పెచ్చరిల్లిందని ఆందోళన వ్యక్తం చేశారు. పెరుగుతున్న ఫాసిస్టు ధోరణులకు వ్యతిరేకంగా బలమైన ప్రజా ఉద్యమం ముందుకు రావల్సిన అవసరం ఉందన్నారు. సీపీఐ(ఎంఎల్) న్యూడెమోక్రసీ జిల్లా కార్యదర్శి చిట్టిపాటి వెంకటేశ్వర్లు మాట్లాడుతూ నరేంద్రమోదీ పాలనలో దళితులు, మైనార్టీలు అభద్రతతో బతుకుతున్నారని ఆందోళన వ్యక్తం చేశారు. గోరక్షణ పేరుతో అమానుష హత్యాకాండ కొనసాగిస్తున్నారన్నారు. సదస్సులో కె. నాంచార్లు, అంజయ్య, బి. పద్మ, వైవీ కృష్ణారావు, నాగరాజు పాల్గొన్నారు.

బహిరంగ ప్రకటన

నా క్లయింటు ప్రకాశంజిల్లా, ఒంగోలు మండలం నర్సాపుర అగ్రహారం గ్రామ నివాసి రావూరి వెంకట్రావు గారి కుమారుడు వెంకయ్య అను వారు నాకు యిచ్చిన సంజాయిషి మేరకు యావన్మందికి యిందుమూలముగా తెలియజేయునది ఏమనగా:

ఈ క్రింది కనబరిచిన షెడ్యూలు దాఖలాస్తిని నా క్లయింటు ప్రకాశం జిల్లా, టంగుటూరు మండలం టంగుటూరు గ్రామం, చెల్లెమ్మతోట నివాసి ప్రత్తిపాటి ప్రసాద్ గారి భార్య ప్రత్తిపాటి సుజాత అను వారి నుండి తేది. 03.08.2017దిన నా క్లయింటు పరంగా విక్రయ ఖరారు అగ్రిమెంటు పొందియున్నారు. నా క్లయింటు అగ్రిమెంటు కాలమందు కొంత పైకమును బయానగా నగదు రూపమున చెల్లించి యున్నారు. మిగులు క్రయధనం చెల్లించి నా క్లయింటు పరంగా గాని లేక అతను కోరిన వారి పేరునగాని రిజిష్టరు విక్రయం పొందుటకు సంసిద్ధులై యున్నందున, సదరు షెడ్యూలు దాఖలాస్తి కొనుగోలుపై ఎవరికైననూ ఎలాంటి ఆక్షేపణలు యున్న యెడల వెంటనే ఈ క్రింది చిరునామాకు సరియుగు దస్తావేజులతో సహా స్వయంగా సంప్రదించి గాని లేక వ్రాతపూర్వకంగా గాని ఆక్షేపణలు 10 దినములలోగా తెలియ పరచగలరు. అట్లు తెలియ జేయని యెడల సదరు షెడ్యూలాస్తిపై ఎలాంటి క్లయింలుగాని ఎట్టి వివాదములు గాని లేని ఆస్తిగా భావించి, నా క్లయింటు రిజిష్టరు విక్రయం పొందగలరు. దరిమిలా చేయు ఎలాంటి ఆక్షేపణలు నా క్లయింటు హక్కు, అధికారములను భంగపరచజాలవని యిందు మూలంగా రూఢిగా తెలియజేయడమైనది.

షెడ్యూలు : ప్రకాశంజిల్లా, ఒంగోలు జాయింటు సబ్ రిజిష్టరు యిలాకా, ఒంగోలు మునిసిపల్ కార్పోరేషను, 6వ వార్డు 3వ బ్లాకు, అన్నవరప్పాడు గ్రామ సర్వేనెం. 15/2 మరియు 15/5ర్లు గల ప్లాటు నెం. 13రు డోరు నెం. 37-1-406/10 రు గల ఆర్.సి.సి బిల్డింగుకు హద్దులు: తూర్పు : ప్లాటు నెం. 14రు - ఈ దిశ 101 అడుగులు, దక్షిణం : ప్లాటు నెం. 18రు స్థలం - ఈదిశ 15 అడుగులు 9 అంగుళాలు పడమర : ప్రత్తిపాటి ప్రసాద్ గారి నిల్వ ఆస్తి - ఈ దిశ 101 అడుగులు ఉత్తరం : మునిసిపల్ కార్పోరేషను వారి రోడ్డు - ఈ దిశ 15 అడుగుల 9 అంగుళాలు.

ఈ హద్దులలోని 22 గదుల స్థలంలో నిర్మించిన పైన కనబరిచిన డోరు నెంబరు గల ఆర్.సి.సి బిల్డింగ్.

ఇట్లు : **పర్వత రెడ్డి వెంకటేశ్వరరావు**
న్యాయవాది, సీతారాంపురం, ఒంగోలు నగరం
సెల్ : 94402 34169 ఫోన్ : 08592 236289

ఒంగోలు
తేది: 28-08-2017

సెప్టెంబర్ 11 నుంచి సమ్మేటివ్-1 పరీక్షలు

ఒంగోలు : సమ్మేటివ్ –1 పరీక్షల షెడ్యూలు విడుదలైంది. ఆ మేరకు స్టేట్ కౌన్సిల్ ఆఫ్ ఎడ్యుకేషనల్ రీసెర్చి అండ్ ట్రైనింగ్ (ఎస్‌సీఈఆర్‌టీ) డైరెక్టర్ ఉత్తర్వులు విడుదల చేశారు. సెప్టెంబర్ 11 నుంచి 18వ తేదీ వరకు సమ్మేటివ్–1 పరీక్షలు ఉంటాయని ఉత్తర్వుల్లో పేర్కొన్నారు. సెప్టెంబర్ 19 నుంచి 30వ తేదీ వరకు దసరా సెలవులు ప్రకటించారు. అయితే, అక్టోబర్ 1వ తేదీ ఆదివారం, 2వ తేదీ గాంధీ జయంతి సందర్భంగా సెలవు కావడంతో తిరిగి అక్టోబర్ 3వ తేదీ పాఠశాలలు పునఃప్రారంభించాలని సూచించారు. సమ్మేటివ్–1 పరీక్ష నుంచే 9, 10 తరగతులకు రెండేసి పేపర్ల విధానాన్ని అమల్లోకి తీసుకొస్తున్నట్లు ఉత్తర్వుల్లో స్పష్టం చేశారు. 11న ఓరియంటల్ లాంగ్వేజి /వృత్తి విద్యా కోర్సులకు, 12న తెలుగు/ఉర్దూ/సంస్కృతం /కాంపోజిట్ తెలుగుకు పరీక్షలు నిర్వహించాలని వివరించారు.

ప్రాథమిక పాఠశాలలకు...

ఒకటి నుంచి 5వ తరగతి వరకు గల విద్యార్థులకు ఈ నెల 14 నుంచి 18వ తేదీ వరకు పరీక్షలు నిర్వహిస్తారు. ఉదయం పూట మాత్రమే పరీక్షలు జరుగుతాయి. ఉదయం 10 గంటలు మొదలు మధ్యాహ్నం 12.30 గంటల వరకు పరీక్షలు నిర్వహించాలి. 14న తెలుగు, 15న ఇంగ్లిషు, 16న లెక్కలు, 18న ఎన్విరాన్‌మెంటల్ సైన్స్ పరీక్షలు జరుగుతాయి.

6, 7, 8 తరగతులకు...

6, 8 తరగతులకు ఉదయం పూట మాత్రమే పరీక్షలు ఉంటాయి. 7వ తరగతి విద్యార్థులకు సాయంత్రం పూట పరీక్షలు నిర్వహిస్తారు. పరీక్షకు 2.45 గంటల సమయం కేటాయించారు. ఉదయంపూట పరీక్ష 10 గంటలకు మొదలై 12.45 గంటలకు ముగుస్తుంది. సాయంత్రం పరీక్ష 2 గంటలకు మొదలై 4.45 గంటలకు ముగుస్తుంది. 12న ఓరియంటల్ లాంగ్వేజి, 13న హిందీ, 14న ఆంగ్లం, 15న లెక్కలు, 16న సైన్స్, 18న సోషల్ పరీక్షలు జరుగుతాయి. అయితే 8వ తరగతి విద్యార్థులకు మాత్రం ఉదయం పూట ఫిజిక్స్, సాయంత్రం బయోలాజికల్ సైన్స్ పరీక్షలు నిర్వహిస్తారు.

9, 10 తరగతులకు...

ఉదయం పేపర్–1, సాయంత్రం పేపర్–2 పరీక్షలు జరుగుతాయి. 12న తెలుగు, 13న హిందీ, 14న ఇంగ్లిష్, 15న లెక్కలు, 16న సైన్స్, 18న సోషల్ పరీక్షలు జరుగుతాయి. ఉదయం పేపర్–1, సాయంత్రం పేపర్–2 పరీక్షలు జరుగుతాయి.

మద్యం దుకాణాలు తొలగించండి

కలెక్టరేట్ వద్ద తిమ్మనపాలెం మహిళల నిరసన



కలెక్టరేట్ వద్ద నిరసన తెలుపుతున్న మహిళలు

ఒంగోలు టౌన్ : 'ఊరికి దూరంగా ఉండే మద్యం దుకాణాలను తీసుకొచ్చి ఇళ్ల మధ్యలో పెడుతున్నారు. ఒకటికి రెండింటిని సిద్ధం చేశారు. వాటి వల్ల ఇళ్లలో నుంచి బయటకు రాలేకపోతున్నాం. చిరు వ్యాపారాలు చేసుకుంటున్న మేమంతా జీవనం కోల్పోతున్నాం' అని కొరిశపాడు మండలం తిమ్మనపాలేనికి చెందిన మహిళలు వాపోయారు. తమ ఇళ్ల మధ్య రెండు మద్యం దుకాణాలు ఏర్పాటు చేస్తుండటంతో వెంటనే వాటిని తొలగించాలని కోరుతూ సోమవారం కలెక్టరేట్ వద్ద నిరసన తెలిపారు. ఈ సందర్భంగా పలువురు మహిళలు మాట్లాడుతూ ప్రస్తుతం ఏర్పాటు చేస్తున్న మద్యం దుకాణాలు నాలుగురోడ్ల కూడలిలో ఉండటం వల్ల నిత్యం తాగుబోతులతో ఆ ప్రాంతమంతా రచ్చగా మారిపోతోందని ఆందోళన వ్యక్తం చేశారు. తమలో అనేక మంది జీవనోపాధి కోసం కొరిశపాడు నుంచి ఇక్కడకు వచ్చి చిరు వ్యాపారాలు చేసుకుంటున్నామని తెలిపారు. మద్యం దుకాణాల వల్ల వ్యాపారాలు చేసుకోలేక తమ జీవనోపాధి దెబ్బతినే ప్రమాదముందని పేర్కొన్నారు. తాగుబోతులు రోడ్డుమీద కేకలు వేస్తూ వీరంగం చేస్తుంటారని, చివరకు తమ ఇళ్లలోకి నేరుగా వచ్చే అవకాశం ఉందని ఆందోళన వ్యక్తం చేశారు. మూడు ఆలయాలకు అతి సమీపంలో మద్యం దుకాణాలు ఏర్పాటు చేస్తుండటంతో ప్రశాంతంగా వెళ్లే అవకాశం కూడా లేకుండా పోతోందన్నారు. ప్రస్తుతం సిద్ధం చేస్తున్న రెండు మద్యం దుకాణాలను అక్కడి నుంచి తొలగించి ఊరికి దూరంగా ఏర్పాటు చేసుకునేలా చూడాలని కోరారు. లేకుంటే తాము కూడా రోడ్డెక్కాల్సి ఉంటుందని హెచ్చరించారు. నిరసన కార్యక్రమంలో గ్రామ ఎంపీటీసీ సభ్యుడు కామినేని శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.

ఉన్నత విద్య ఊసేది..?



కేజీబీవీలో చదువుతున్న బాలికలు



మాలపాడులోని కేజీబీవీ పాఠశాల

పొన్నలూరు :

ప్రభుత్వ నిర్లక్ష్యం కారణంగా పేద విద్యార్థినులు ఉన్నత విద్యకు దూరమవుతున్నారు. ప్రభుత్వం ఇచ్చిన హామీలు అమలు చేయకపోవడంతో తాము తీవ్రంగా నష్టపోతున్నామని ఆవేదన చెందుతున్నారు. ఆ వివరాల్లోకెళ్తే... పేదరికం కారణంగా విద్యకు దూరమవుతున్న బాలికల కోసం కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాల ఆధ్వర్యంలో కస్తూరిబా గాంధీ బాలికా విద్యాలయాల (కేజీబీవీలు)ను నిర్వహిస్తున్నారు. ఆర్థిక సమస్యల కారణంగా విద్యకు దూరమైన బాలికలను విద్యాలయాల్లో చేర్పించుకుని చదువు చెబుతున్నారు. అయితే, కేజీబీవీల్లో ఇంటర్ విద్య లేకపోవడంతో బాలికలు ఉన్నత విద్యకు దూరమవుతున్నారు.

రెండేళ్లుగా వంచిస్తున్న రాష్ట్ర ప్రభుత్వం...

రాష్ట్రంలోని కేజీబీవీల్లో ఇంటర్మీడియెట్ తరగతులు ప్రారంభిస్తామని టీడీపీ ప్రభుత్వం రెండేళ్లుగా చెబుతోంది. కానీ, ఈ ఏడాది కూడా కార్యరూపం దాల్చకపోవడంతో విద్యార్థినులు తీవ్ర నిరాశకు గురవుతున్నారు.

ప్రభుత్వ వంచన కారణంగా మంచి మార్కులతో ఉత్తీర్ణత సాధించిన పేద కుటుంబాలకు చెందిన వందలాది మంది బాలికలు పదో తరగతి తర్వాత ఇంటికే పరిమితమవుతున్నారు. బాలికలను ఇతర ప్రాంతాలకు పంపించి ఉన్నత విద్య చెప్పించేందుకు తల్లిదండ్రులకు ఆర్థిక స్థోమత లేకపోవడంతో వెనకడుగు వేస్తున్నారు. ప్రభుత్వం కూడా స్పందించకపోతుండటంతో ఆవేదన వ్యక్తం చేస్తున్నారు.

ఉన్నత విద్యకు దూరమవుతున్న 90 శాతం మంది బాలికలు...

జిల్లా వ్యాప్తంగా 37 కస్తూరిబా గాంధీ బాలికా విద్యాలయాలు ఉండగా, ఒక్కొక్క విద్యాలయంలో 200 మంది చొప్పున సుమారు 7,400 మంది విద్యార్థినులు ఆరు నుంచి పదో తరగతి వరకు విద్యనభ్యసిస్తున్నారు. వీరిలో సుమారుగా 2 వేల మంది విద్యార్థినులు పదో తరగతి చదువుతున్నారు.

కొండపి నియోజకవర్గంలోని పొన్నలూరు మండలంలోని మాలపాడు, జరుగుమల్లి మండలంలోని కే బిట్రగుంట, మర్రిపూడి మండలంలోని రావెళ్లవారిపాలెం గ్రామాల్లో కేజీబీవీలు ఉన్నాయి. వీటిలో కూడా సుమారు 70 మంది వరకు 10వ తరగతి విద్యార్థినులు ఉన్నారు. జిల్లా వ్యాప్తంగా ఉన్న కేజీబీవీల నుంచి ఏటా 90 శాతం మంది పదో తరగతిలో ఉత్తీర్ణులై అనంతరం పేదరికం కారణంగా ఉన్నత చదువులకు దూరమవుతున్నారు.

ప్రశ్నార్థకంగా ఇంటర్ విద్య...

కస్తూరిబా గాంధీ బాలికా విద్యాలయాల్లో విద్యనభ్యసించే వారంతా అధికంగా నిరుపేదలు, అనాథ బాలికలే. ఈ బాలికలకు పదో తరగతి పూర్తయిన వెంటనే కుటుంబ సభ్యులు పెళ్లిళ్లు చేస్తున్నారని భావించిన ప్రభుత్వం.. బాల్య వివాహాలకు అడ్డుకట్ట వేసేందుకు పది తర్వాత పెళ్లి కాదు.. ఇంటర్ విద్య అనే కార్యక్రమాన్ని చేపట్టింది. అందులో భాగంగా ఆయా పాఠశాలలకు ఓ జిల్లా స్థాయి అధికారి వెళ్లి బాలికలు, తల్లిదండ్రులకు అవగాహన కార్యక్రమాలు నిర్వహించేలా ఆదేశాలు జారీ చేసింది. ఈ కార్యక్రమంలో భాగంగా పదో తరగతి తర్వాత తమ పిల్లలను ఇంటర్మీడియెట్ చదివిస్తామని తల్లిదండ్రులతో ప్రమాణాలు చేయించి, అవగాహన ర్యాలీలు కూడా నిర్వహించారు. అయితే, ఇంటర్ విద్య ఎక్కడనేది ప్రశ్నార్థకంగా మారడంతో అధికారులు కూడా ఆ విషయాన్ని దాటవేస్తున్నారు. ఆర్థిక ఇబ్బందుల వలన తమ పిల్లలను ఉన్నత చదువులు చదివించలేకపోతున్నామని తల్లిదండ్రులు చెబుతున్నారు. ఇప్పటికైనా ప్రభుత్వం, అధికారులు స్పందించి కేజీబీవీల్లో ఇంటర్ విద్య ప్రవేశపెట్టాలని బాలికలు, వారి తల్లిదండ్రులు కోరుతున్నారు.

ఇంటర్ విద్య ప్రవేశపెట్టాలి : బీ హరిత, పదో తరగతి విద్యార్థిని, కేజీబీవీ



బాలికా విద్యను ప్రోత్సహించడానికి కేజీబీవీలు ఉపయోగపడుతున్నాయి. అయితే, వీటిలో పదో తరగతి వరకే కాకుండా ఇంటర్ విద్యను కూడా ప్రవేశపెట్టాలి. దీని వలన గ్రామీణ ప్రాంత బాలికలు ఉన్నత విద్యనభ్యసించడానికి వీలుంటుంది. దీనిపై ప్రభుత్వం ఆలోచించాలి.

ఈ ఏడాదీ నిరాశే : కే ప్రశాంతి, పదో తరగతి విద్యార్థిని, కేజీబీవీ



ఈ విద్యా సంవత్సరంలో కూడా కేజీబీవీల్లో ఇంటర్ విద్య ప్రవేశపెట్టలేదు. దీంతో మేమంతా నిరాశకు గురయ్యాం. కనీసం వచ్చే ఏడాదైనా ఇంటర్ విద్య ప్రవేశపెడితే మా భవిష్యత్ బాగుంటుంది.

నిరుపేదలకు ఆసరాగా ఉంటుంది : చుండి యలమందయ్య, ప్రైవేట్ ఉపాధ్యాయుడు



కేజీబీవీల్లో ఇంటర్ విద్య ప్రవేశపెడితే నిరుపేదలు, అనాథ బాలికలకు ఆసరాగా ఉంటుంది. ఇలా చేయడం వలన పది తర్వాత బాలికలకు వివాహాలు చేయకుండా తల్లిదండ్రులు చదివిస్తారు. అలాగే బాలికలు ఉన్నత విద్యలో రాణించేందుకు వీలుంటుంది. ప్రభుత్వం ఆ దిశగా చర్యలు చేపట్టాలి.

ఎస్‌ఎస్‌ఎన్‌తో టీసీఎస్ అయాన్ ఒప్పందం

- సాంకేతిక నైపుణ్యాభివృద్ధికి సహకారం
- శిక్షణ తరగతులు ప్రారంభం
- కాలేజీ చైర్మన్ యల్లటూరి రామకృష్ణారెడ్డి వెల్లడి

సంతనూతలపాడు (చీమకుర్తి రూరల్) :

ఇంజినీరింగ్ విద్యార్థులు సాంకేతిక నైపుణ్యాభివృద్ధి సాధించేందుకు వీలుగా ఎస్‌ఎస్‌ఎన్ ఇంజినీరింగ్ కాలేజీ బహుళజాతి కంపెనీ అయిన టీసీఎస్‌తో ఒప్పందం కుదుర్చుకున్నట్లు ఆ కాలేజీ చైర్మన్ యల్లటూరి రామకృష్ణారెడ్డి వెల్లడించారు. టీసీఎస్ బృందంతో కలిసి సోమవారం ఎండ్లూరుడొంక వద్ద ఉన్న ఎస్‌ఎస్‌ఎన్ ఇంజినీరింగ్ కాలేజీలో విద్యార్థులకు శిక్షణ తరగతులు ప్రారంభించారు. ఈ సందర్భంగా రామకృష్ణారెడ్డి మాట్లాడుతూ టీసీఎస్‌తో చేసుకున్న ఒప్పందం ప్రకారం టీసీఎస్ అయాన్ (ఐఓఎన్) నైపుణ్యాలను ఇక నుంచి ఎస్‌ఎస్‌ఎన్ ఇంజినీరింగ్ కాలేజీ ఫైనలియర్ విద్యార్థులకు అందించనున్నట్లు పేర్కొన్నారు. బహుళజాతి కంపెనీతో చేసుకున్న ఈ ఒప్పందం తమ కాలేజీ విద్యార్థులకు ఉద్యోగాల ఎంపికలో ఎంతగానో దోహదపడుతుందని సంతోషం వ్యక్తం చేశారు. టీసీఎస్ బిజినెస్ డెవలప్‌మెంట్ మేనేజర్ స్మితారమేష్ మాట్లాడుతూ విద్యార్థుల భావవ్యక్తీకరణతో పాటు సాంకేతిక అంశాలైన జావా, డాట్‌నెట్, హార్డ్‌వేర్, నెట్‌వర్కింగ్, మొబైల్ యాప్స్ అండ్ ఆండ్రాయిడ్స్‌లో శిక్షణ ఇవ్వనున్నట్లు వివరించారు. దాని వలన ఉద్యోగాల్లో చేరిన తర్వాత విధులను సులభతరంగా నిర్వహించే వీలుంటుందన్నారు. టీసీఎస్ ఇన్నోవేటివ్ ల్యాబ్స్ ప్రతినిధి ప్రసాద్ మాట్లాడుతూ టీసీఎస్ తరపున ఇస్తున్న శిక్షణతో విద్యార్థులకు ఉద్యోగ, ఉపాధి అవకాశాలు మెండుగా ఉంటాయని విశ్వాసం వ్యక్తం చేశారు. విద్యార్థులకు శిక్షణ అనంతరం టీసీఎస్ తరపున ధ్రువీకరణ పత్రాలు కూడా అందజేస్తామన్నారు. కార్యక్రమంలో కాలేజీ ప్రిన్సిపాల్ జీవీకే మూర్తి, అధ్యాపకులు, అన్ని బ్రాంచ్‌ల ఫైనలియర్ విద్యార్థులు పాల్గొన్నారు.



కార్యక్రమంలో మాట్లాడుతున్న ఎస్‌ఎస్‌ఎన్ ఇంజినీరింగ్ కాలేజీ చైర్మన్ రామకృష్ణారెడ్డి

ఈదరలో ప్రబలిన విషజ్వరాలు

- వైద్యం కోసం పట్టణ ప్రాంతాలకు తరలుతున్న జ్వరపీడితులు
- గ్రామస్తుల ఆందోళన




జ్వరంతో బాధపడుతున్న నాగండ్ల లక్ష్మమ్మ, కొమ్మూరి పెద వెంకయ్య

ముండ్లమూరు :

మండలంలోని ఈదరలో విష జ్వరాలు ప్రబలడంతో గ్రామస్తులు ఆందోళన చెందుతున్నారు. గ్రామంలో సుమారు 70 మంది జ్వరాల బారిన పడి ఇబ్బంది పడుతున్నారు. గ్రామంలో సరైన వైద్య సేవలు అందక పోవడంతో చికిత్స కోసం ఇతర ప్రాంతాలకు వెళ్తున్నారు. గ్రామానికి చెందిన కొమ్మూరి వెంకయ్య వారం రోజులుగా జ్వరంతో బాధపడుతున్నాడు. వైద్య సిబ్బంది పట్టించుకోక పోవడంతో పరిస్థితి ఆందోళనకరంగా మారింది. మరో ఇద్దరు తీవ్ర జ్వరంతో బాధపడుతుండటంతో కుటుంబ సభ్యులు గుంటూరు జిల్లా వినుకొండకు తరలించారు. గ్రామంలో పారిశుద్ధ్యం అస్తవ్యస్తంగా ఉండటంతో జ్వరాలు ప్రబలుతున్నాయని గ్రామస్తులు వాపోతున్నారు. మురుగునీటి నిల్వలతో నీరు కలుషితమై గ్రామస్తులకు కీళ్ల నొప్పులతో కూడిన జ్వరాలు వస్తున్నాయి. గ్రామానికి చెందిన తిరుమలశెట్టి నాగమణి, భీమని రాధా, వాడపల్లి కోటేశ్వరరావు, గద్దల నిర్మల, రామాంజమ్మలు నాలుగు రోజులుగా జ్వరంతో బాధపడుతూ ప్రైవేటు వైద్యుల వద్ద చికిత్స పొందుతున్నారు. సోమవారం గ్రామంలో వైద్య సిబ్బంది వైద్య శిబిరం ఏర్పాటు చేసి పరీక్షలు నిర్వహించి మందులు అందజేశారు.

ఐసీడీఎస్‌లో ఆరుగురికి రివర్షన్

- కండిషన్ ప్రమోషన్లకు తిలోదకాలు
- వేతనాలు, అన్ని రకాల బెనిఫిట్స్ రికవరీకి ఆదేశం
- అటెండర్లుగా టైపిస్టులు, సీనియర్ అసిస్టెంట్లు

ఒంగోలు టౌన్:

ఐసీడీఎస్‌లో నిబంధనలకు విరుద్ధంగా పదోన్నతులు పొందిన ఆరుగురిని రివర్షన్ చేస్తూ సోమవారం ఉత్తర్వులు వెలువడ్డాయి. కండిషన్ ప్రమోషన్స్ కింద పదోన్నతులు పొందిన ఆ ఆరుగురు నిర్ణీత వ్యవధిలోగా పరీక్షల్లో ఉత్తీర్ణులు కాకుండా పదోన్నతులు పొందిన విషయాన్ని సవాల్ చేస్తూ సమాచార హక్కు సంఘం రాష్ట్ర అధ్యక్షుడు టి.గంగాధర్ ఆ శాఖ ఉన్నతాధికారులకు ఫిర్యాదు చేశారు.

ఈ నేపథ్యంలో ప్రకాశం, గుంటూరు, నెల్లూరు జిల్లాల ప్రాజెక్టు పరిధిలో పదోన్నతులు పొందిన ఆ ఆరుగురికి షోకాజు నోటీసులు జారీ చేశారు. మిమ్మల్ని ఎందుకు రివర్షన్ చేయరాదంటూ వారికి మరోమారు నోటీసులు జారీ చేశారు. అయినా వారి నుంచి ఎలాంటి సమాధానం రాకపవడంతో ఆ ఆరుగురికి రివర్షన్ ఇచ్చి ఇప్పటి వరకు వారు పొందిన వేతనాలు, అన్ని రకాల బెనిఫిట్స్ రికవరీ చేయాలని ఆదేశాలు వచ్చాయి. ఈ నేపథ్యంలో ప్రకాశం జిల్లాకు చెందిన ఇద్దరు, నెల్లూరు జిల్లాకు చెందిన ఇద్దరు, గుంటూరు జిల్లాకు చెందిన ఇద్దరి నుంచి రికవరీ చేయాలంటూ మహిళా శిశు సంక్షేమశాఖ రీజనల్ డిప్యూటీ డైరెక్టర్ టీవీ శ్రీనివాస్ మూడు జిల్లాల ప్రాజెక్టు డైరెక్టర్లకు ఉత్తర్వులు జారీ చేశారు. ప్రకాశం జిల్లాలోని మద్దిపాడు ప్రాజెక్టుకు చెందిన సయ్యద్ అబ్దుల్ హఫీజ్, వేటపాలెం ప్రాజెక్టుకు చెందిన ఎస్.అన్నమ్మలు టైపిస్టులుగా పనిచేస్తూ ఉద్యోగ విరమణ చేశారు. వారిరువురి నుంచి రికవరీ చేయాలని ఆదేశాలు జారీ చేశారు. అదేవిధంగా గుంటూరు ప్రాజెక్టులో బి.రవికుమార్, సీహెచ్ అరుణ్‌రాణి, నెల్లూరు జిల్లాకు చెందిన ఏవీ సుబ్బయ్య, ఎన్.గిరిధర్‌ల నుంచి వేతనాలు, ఇతర బెనిఫిట్స్ రికవరీ చేయడంతో పాటు వారిని తిరిగి పాత పోస్టింగ్ లైన అటెండర్లుగా రివర్షన్ చేస్తూ ఉత్తర్వులు జారీ అయ్యాయి.

మహిళా శిశు సంక్షేమశాఖలో గతంలో ఎన్నడూ లేనివిధంగా ఒక్కసారిగా ఆరుగురిని రివర్షన్ చేయడం ఆ శాఖలో సంచలనమైంది. మూడు జిల్లాలకు చెందిన అధికారులు, ఉద్యోగులు ఈ విషయమే చర్చించుకుంటుండటం గమనార్హం.

ఆటోను ఢీకొన్న ఆర్టీసీ బస్సు



ఆటో డ్రైవర్ మృతదేహం



మృతదేహాన్ని పరిశీలిస్తున్న ఎస్‌ఐ వెంకటేశ్వర్లు, స్థానికులు

- ఆటో డ్రైవర్ దుర్మరణం
- ముగ్గురికి గాయాలు

టంగుటూరు :

వేగంగా వచ్చిన ఆర్టీసీ బస్సు.. ఎదురుగా వచ్చిన ఆటోను ఢీకొనడంతో ఆటో డ్రైవర్ దుర్మరణం చెందగా అందులో ఉన్న ముగ్గురు ప్రయాణికులకు తీవ్ర గాయాలయ్యాయి. ఈ సంఘటన మండలంలోని కారుమంచి సమీపంలో ఇనగలేరు చెరువు వద్ద సోమవారం జరిగింది. పోలీసుల కథనం ప్రకారం.. కారుమంచి సమీపంలోని ఇనగలేరు చెరువు వద్ద ఒంగోలు వైపు నుంచి వస్తున్న ఆర్టీసీ బస్సు వేగంగా వచ్చి ఆటోను బలంగా ఢీకొంది. ప్రమాదంలో ఆటో డ్రైవర్ చల్లపల్లి తిరుమలరావు (37) అక్కడిక్కడే మృతి చెందగా ఆటోలోని ముగ్గురికి తీవ్ర గాయాలయ్యాయి. క్షతగాత్రులను 108లో రిమ్స్‌కు తరలించారు. సంఘటన స్థలాన్ని ఎస్‌ఐ వెంకటేశ్వర్లు పరిశీలించి వివరాలు సేకరించారు. మృతదేహాన్ని పోస్టుమార్టం కోసం రిమ్స్‌కు తరలించారు. కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు.

అంతర్ జిల్లా దొంగ అరెస్టు



నిందితుడి వివరాలు వెల్లడిస్తున్న తాలూకా సీఐ వెంకటేశ్వర్లు, పక్కన ఎస్‌ఐ

ఒంగోలు క్రైం : అతర్ జిల్లా దొంగను ఒంగోలు తాలూకా పోలీసులు స్థానిక దక్షిణ బైపాస్‌లో అరెస్టు చేశారు. అందుకు సంబంధించిన వివరాలను ఒంగోలు తాలూకా సీఐ గంగా వెంకటేశ్వర్లు సోమవారం స్టేషన్‌లో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో వెల్లడించారు. సీఐ కథనం ప్రకారం.. పోలీసులు నెల్లూరు జిల్లా కావలి మండలం సంకలవారితోటకు చెందిన కొమ్మాలపాటి గోవర్ధన్‌ను అరెస్టు చేసి అతని నుంచి రెండు సెల్‌ఫోన్లు రూ.25,400 నగదు, రోల్డ్ గోల్డ్ నగలు స్వాధీనం చేసుకున్నారు. అతడు నెల్లూరు, కృష్ణా జిల్లాల్లో పలు దొంగతనాలకు పాల్పడి జైలుకు కూడా వెళ్లి వచ్చాడు. జైలు నుంచి విడుదలై జిల్లాలో పలుచోట్ల దొంగతనాలకు పాల్పడ్డాడు. తాలూకా పోలీసు స్టేషన్ పరిధిలోని ప్రగతి కాలనీలో ఒక ఇంట్లో దొంగతనానికి పాల్పడ్డాడు. పోలేరమ్మ గుడి హుండీ పగులగొట్టి నగదు అపహరించాడు. పేర్నమిట్టలోని ఒక ఇంట్లో రెండు సెల్‌ఫోన్లు చోరీ చేశాడు. అంతర్ జిల్లా దొంగను పట్టుకున్న ఎస్‌ఐ ఎస్‌సీ ప్రసాద్‌తో పాటు హెడ్ కానిస్టేబుల్ అన్వర్‌బాషా, మౌలా, శివలను ఒంగోలు డీఎస్పీ గుంటుపల్లి శ్రీనివాసరావు అభినందించారని సీఐ పేర్కొన్నారు.

చెక్కు బౌన్స్ కేసులో ఏఎన్ఎంకు జైలు

ఒంగోలు క్రైం : చెక్కు బౌన్స్ కేసులో నేరం రుజువు కావడంతో ఒంగోలు మాతా శిశు వైద్యశాలలో ఏఎన్ఎం–ఎంటీఏహెచ్‌డబ్ల్యూగా పనిచేస్తున్న ధారా పుష్పలతకు జైలు శిక్ష విధిస్తూ ఒంగోలు స్పెషల్ ఎక్సైజ్ కోర్టు సోమవారం తీర్పు ఇచ్చింది.

ఈ మేరకు స్పెషల్ ఎక్సైజ్ కోర్టు న్యాయమూర్తి ఎం.సుధ తీర్పు ఇస్తూ ఆదేశాలు జారీ చేశారు. చెక్కు బౌన్స్ కేసులో ధారా పుష్పలతకు ఆరు నెలలు జైలు శిక్ష, రూ.5 వేల జరిమానా విధించారు. ఒంగోలుకు చెందిన పుల్లంశెట్టి శ్రీనివాసులు వద్ద 2015 జూలై 6న ధారా పుష్పలత రూ.4 లక్షలు అప్పుగా తీసుకుంది. అందులో భాగంగా 2015 జూలై 9న రూ.3 లక్షలకు చెక్కు ఇచ్చింది. అనంతరం శ్రీనివాసులు ఆ చెక్కును బ్యాంకులో వేశాడు. పుష్పలత బ్యాంక్ అకౌంట్‌లో సరిపడా డబ్బులు లేకపోవడంతో అప్పట్లో చెక్కు బౌన్స్ అయింది. కోర్టులో శ్రీనివాసులు కేసు దాఖలు చేశారు. ఆ కేసు న్యాయమూర్తి ఎం.సుధ విచారించారు. పుష్పలతపై నేరం రుజువు కావడంతో శిక్ష విధిస్తూ తీర్పు చెప్పారు. ఫిర్యాది తరుపున న్యాయవాదిగా కరేటి శ్రీనివాసులు వాదించారు.

విద్యుత్ ఏడీఈకి జైలు

ఒంగోలు క్రైం : ఏపీఎస్‌డీసీఎల్ ఏడీఈ సగ్గు శ్రీనివాసులురెడ్డికి నెల్లూరు ఏసీబీ కోర్టు న్యాయమూర్తి మూడేళ్ల జైలు శిక్ష విధించినట్లు ఒంగోలు ఏసీబీ డీఎస్పీ తోట ప్రభాకర్ తెలిపారు. ఈ మేరకు ఆయన సోమవారం ఒక ప్రకటన విడుదల చేశారు. అందులో నెల్లూరు ఏసీబీ కోర్టు న్యాయమూర్తి ఇచ్చిన తీర్పుకు సంబంధించిన వివరాలు వెల్లడించారు. డీఎస్పీ కథనం ప్రకారం.. సగ్గు శ్రీనివాసులురెడ్డి గతంలో యర్రగొండపాలెంలో ఏడీఈగా పని చేశారు. 2014 నవంబర్ 24న వినియోగదారుడి నుంచి రూ.8 వేలు లంచం తీసుకుంటుండగా అప్పటి ఏసీబీ డీఎస్పీ ఆర్‌వీఎస్ఎన్ మూర్తి తన సిబ్బందితో కలిసి దాడి చేసి ఆయన్ను రెడ్‌హ్యాండెడ్‌గా పట్టుకున్నారు. అప్పట్లో ఏసీబీ అధికారులు నమోదు చేసిన కేసుకు సంబంధించి న్యాయమూర్తి తీర్పు వెలువరించారు. నేరం రుజువు కావడంతో శ్రీనివాసులురెడ్డికి కోర్టు మూడేళ్ల జైలు శిక్ష విధించింది. శిక్షతో పాటు రూ.5 వేల జరిమానా విధించినట్లు డీఎస్పీ వివరించారు.

భార్య హత్య కేసులో భర్త, అత్తకు ఏడేళ్ల జైలు

మార్కాపురం : భార్య హత్య కేసులో నేరం రుజువు కావడంతో భర్త, అత్తకు ఏడేళ్ల జైలు శిక్ష విధిస్తూ మార్కాపురంలోని జిల్లా ఆరో అదనపు న్యాయమూర్తి రామకృష్ణ సోమవారం తీర్పు చెప్పారు. వివరాలు.. బేస్తవారిపేట మండలం వంగపాడుకు చెందిన సరోజనికి అదే గ్రామానికి చెందిన నక్కా అచ్చమ్మ కుమారుడు శ్రీనివాసులుతో వివాహం జరిగింది. శ్రీనివాసులు ఆర్మీ ఉద్యోగి. వివాహం జరిగిన కొద్ది రోజులకు పుట్టింటి నుంచి ఆస్తి తేవాలని భార్యను వేధించాడు. భార్య హింసలు తట్టుకోలేక సరోజని 2009 జూలై 16న శరీరంపై కిరోసిన్ పోసుకుని ఆత్మహత్యకు పాల్పడింది. కుటుంబ సభ్యులు ఆమెను కంభం ప్రభుత్వ వైద్యశాలకు తీసుకెళ్లగా అప్పటి తహసీల్దార్‌కు మరణవాంగ్మూలం ఇచ్చింది. బేస్తవారిపేట పోలీసులు శ్రీనివాసులు, అచ్చమ్మపై కేసు నమోదు చేశారు. నేరం రుజువు కావడంతో ఇద్దరికి 7 ఏళ్ల జైలు శిక్ష, వెయ్యి రూపాయల జరిమానా విధిస్తూ తీర్పునిచ్చినట్లు ఎస్ఐ మస్తాన్‌వలి తెలిపారు. ప్రాసిక్యూషన్ తరఫున ఏపీపీ జి.లక్ష్మీకుమార్‌రెడ్డి వాదించారు.

భార్యను చంపిన భర్త అరెస్టు



నిందితుడి వివరాలు వెల్లడిస్తున్న సీఐ భీమానాయక్

జరుగుమల్లి (సింగరాయకొండ) : జరుగుమల్లి మండలం ఎన్ఎన్ కండ్రికలో ఈ నెల 22వ తేదీన భార్య కలికవాయ బాల(25)ను చంపి పారిపోయిన కేసులో ఆమె భర్త రవికుమార్‌ను అరెస్టు చేసినట్లు సింగరాయకొండ సీఐ భీమ నాయక్ తెలిపారు. ఈ మేరకు జరుగుమల్లి పోలీసుస్టేషన్‌లో సోమవారం సాయంత్రం ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన నిందితుడి వివరాలు వెల్లడించారు. సీఐ కథనం ప్రకారం.. రవికుమార్ తన భార్య బాలను గొంతు పట్టుకుని చంపి ఆ తర్వాత పారిపోయాడు. కామేపల్లి బస్టాండ్ సెంటర్‌లో నిందితుడు ఉన్నాడన్న సమాచారంతో కానిస్టేబుళ్లు వెళ్లి రవికుమార్‌ను అరెస్టు చేశారు. నిందితుడిని కోర్టుకు హాజరు పరచనున్నట్లు సీఐ వివరించారు.

డ్రైవింగ్ లైసెన్స్ లేని యువకులకు కౌన్సిలింగ్



డ్రైవింగ్ లైసెన్స్ లేని యువకులకు కౌన్సిలింగ్ ఇస్తున్న ఒన్‌టౌన్ పోలీసులు

ఒంగోలు క్రైం : నగరంలో డ్రైవింగ్ లైసెన్స్ లేకుండా ద్విచక్ర వాహనాలు నడుపుతున్న యువకులను గుర్తించి ఒంగోలు ఒన్‌టౌన్ సీఐ ఎండ్లూరి రామారావు సోమవారం కౌన్సిలింగ్ ఇచ్చారు. ఎస్ఐ దేవప్రభాకర్, కానిస్టేబుళ్లతో కలిసి నగరంలోని పలు ప్రాంతాల్లో వాహనాలు తనిఖీ చేశారు. ఈ సందర్భంగా డ్రైవింగ్ లైసెన్స్ లేకుండా వాహనాలు నడుపుతున్న వారిని పట్టుకున్నారు. స్థానిక లాయర్‌పేట సాయిబాబా గుడి వద్ద, రంగారాయుడు చెరువు సమీపంలో, వీఐపీ రోడ్డు, ముంగమూరు రోడ్డు ప్రాంతాల్లో వాహనాలను తనిఖీ చేశారు. డ్రైవింగ్ లేని వారిని గుర్తించి వాళ్లకు డ్రైవింగ్ లైసెన్స్ లేకుండా వాహనాలు నడిపితే జరిమానాలతో పాటు జైలుకు కూడా పంపుతామని హెచ్చరించారు. డ్రైవింగ్ లైసెన్స్ ప్రయోజనాల గురించి వివరించారు. డ్రైవింగ్ లైసెన్స్ లేకుండా పిల్లలకు ఏ విధంగా వాహనాలు ఇస్తున్నారో తల్లిదండ్రులకు కూడా కౌన్సిలింగ్ నిర్వహిస్తామని సీఐ రామారావు పేర్కొన్నారు.

సంస్కృతంబులోని చక్కెరపాకంబు
అరవ భాషలోని అమృతరాశి
కన్నడంబులోని కస్తూరి వాసన
కలిసిపోయె తేటతెలుగునందు
తెలుగు భాష మాధుర్యంపై
కవి, రచయిత మిరియాల రామకృష్ణ పలుకులివి.

భారతదేశంలోని అతి ప్రాచీన భాషల్లో తెలుగు ఒకటి. భారత ప్రభుత్వం తెలుగుతోపాటు సంస్కృతం, తమిళం, కన్నడ భాషలకు 2008లో ప్రాచీన హోదా ఇచ్చి గౌరవించింది. భారత్‌లో తెలుగు మాట్లాడే వారి సంఖ్య ఎనిమిదిన్నర కోట్లు. దేశంలో అత్యధిక మంది మాట్లాడే భాషల్లో తెలుగు మూడో స్థానంలో, ప్రపంచంలో 15వ స్థానంలో నిలిచింది. ఇంత గొప్ప భాషకు ఆంగ్లం అడుగడుగునా అడ్డుతగులుతోంది. ఆధునిక ప్రపంచం పేరుతో ఆంగ్లానికి ఎర్ర తివాచీ పరుస్తున్న వారికి నేడు కొదవలేదు. పరిస్థితులు ఇలాగే కొనసాగితే తెలుగు భాష కనుమరుగయ్యే ప్రమాదం ఉందని భాషావేత్తలు ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. పాఠశాలలు, కళాశాలల్లో తెలుగులో బోధన, అధ్యయనం నానాటికీ నామోషీగా మారుతుండటమే ఇందుకు నిదర్శనం. తేనెలొలికే తెలుగు భాషపై ప్రతిఒక్కరూ ప్రేమను పెంచుకోవాలి. తెలుగును గ్రాంథిక భాష నుంచి వ్యవహారిక భాషగా మార్చి, తెలుగు భాషోద్యమానికి పునాది వేసిన గిడుగు రామ్మూర్తిని స్ఫూర్తిగా తీసుకోవాలి. నేడు గిడుగు రామ్మూర్తి జయంతి.. తెలుగు భాషా దినోత్సవం సందర్భంగా 'సాక్షి' ప్రత్యేక కథనం..

- ఒంగోలు కల్చరల్/చీరాల అర్బన్

అమ్మభాషతో ఆటలా?



- ఆంగ్ల వ్యామోహంతో తెరచాటుకు తెలుగు
- తెలుగు భాషా పోరాటాలు మరిచిన నేటి తరం
- నేడు తెలుగు భాషా దినోత్సవం



అవిశ్రాంత భాషా యోధుడు 'గిడుగు'

శ్రీకాకుళం జిల్లాలో 1863 ఆగస్టు 29న జన్మించిన గిడుగు రామ్మూర్తి.. గ్రాంధిక భాషావాదుల చెర నుంచి తెలుగుకు విముక్తి కల్పించడం కోసం అవిశ్రాంత పోరాటం చేశారు. ఆయన సాగించిన పోరాటం ఫలించి తెలుగు వ్యవహార భాషగా ప్రభుత్వ గుర్తింపు పొందింది. గిడుగు అవిశ్రాంత భాషాయోధుడు, నిజమైన భాషా సేవకుడు. గిడుగు స్ఫూర్తితో గురజాడ అప్పారావు, తాపీ ధర్మారావు లాంటివారు తెలుగు భాషా వికాసానికి కలాన్ని ఆయుధంగా మలిచారు. తెలుగు భాషకు గిడుగు రామ్మూర్తి చేసిన సేవలకు గుర్తింపుగా ఏటా ఆయన జన్మదినమైన ఆగస్టు 29న తెలుగు భాషా దినోత్సవంగా పాటిస్తున్నారు.

నేడు గిడుగు జయంతి

ప్రకాశం జిల్లా రచయితల సమాఖ్య ఆధ్వర్యంలో మంగళవారం సాయంత్రం 4 గంటలకు స్థానిక నారాయణ పబ్లిక్ స్కూల్లో గిడుగు రామ్మూర్తి జయంతిని నిర్వహిస్తున్నట్లు సంస్థ ప్రతినిధులు నూనె అంకమ్మరావు, కుర్రా ప్రసాద్ తెలిపారు.



బలవంతపు రుద్దుడు

పాఠశాలల్లో కనమరుగవుతున్న తెలుగు మీడియం

ప్రభుత్వ పాఠశాలల్లో గతంలో తెలుగు మీడియంలో బోధన సాగేది. ప్రస్తుతం అనేక ప్రభుత్వ పాఠశాలల్లో విద్యార్థులపై ఆంగ్ల భాషను బలవంతగా రుద్దుతుండటం విమర్శలకు తావిస్తోంది. కార్పొరేట్ పాఠశాలలకు ధీటుగా ప్రభుత్వ పాఠశాలలను తీర్చిదిద్దాలన్న ఆశయం ఉత్తమమైనదే అయినా తెలుగు భాష లేకుండా ఆంగ్ల బోధనే సాగించాలని తీసుకున్న నిర్ణయం వల్ల విద్యార్థులు, ఉపాధ్యాయులు ఎన్నో ఇబ్బందులు పడుతున్నారు. ఒకటో తరగతి నుంచి ఇంగ్లిష్ మీడియం అమలు చేస్తే విద్యార్థి ఆ స్థాయి నుంచే ఆంగ్ల భాష బోధనకు అలవాటుపడతారు. అలా కాకుండా ఆరో తరగతి నుంచి ఒక్కసారిగా ఆంగ్ల మాధ్యమంలో బోధన చేయడం వల్ల విద్యార్థులు అయోమయంలో పడుతున్నారు. ప్రభుత్వ పాఠశాలలో ఈ విధానం అమలు చేయడంపై ఉపాధ్యాయ సంఘాలు వ్యతిరేకత వ్యక్తం చేయడంతో విద్యార్థులకు వీలుగా తెలుగు పుస్తకాలు అందుబాటులో ఉంచాలని సూచించారు. ప్రస్తుత కాలంలో ఆంగ్ల బోధన సరైనదే అయినా తెలుగు భాషను తక్కువ చేసి చూడడం తగదని భాషావేత్తలు సూచిస్తున్నారు.

రాయలు ఆదర్శం

'తెలుగదేలయన్న దేశంబు తెలుగేను, నేను తెలుగు వల్లభుండ, దేశ భాషలందు తెలుగు లెస్స' అంటూ తెలుగు భాషా ప్రశస్తిని వేయి విధాలుగా కీర్తించారు శ్రీకృష్ణదేవరాయలు. తన పాలనలో తెలుగుకు పట్టం కట్టి అష్టదిగ్గజ కవులను పోషించి స్వయంగా ఆముక్తమాల్యద అనే కావ్యాన్ని రచించి సాహితీ సమరాంగణ సార్వభౌమునిగా నేటికీ ప్రణతులందుకుంటున్నాడు. దివంగత డాక్టర్ వైఎస్ రాజశేఖర రెడ్డి తెలుగు భాష ప్రాచీన భాషగా గుర్తింపు పొందేలా విశేష కృషి చేసిన విషయాన్ని నేటి పాలకులు గుర్తుచేసుకోవాలి.

జిల్లాకు గుర్తింపు తెచ్చిన భాషా శాస్త్రవేత్తలు

భాషా శాస్త్రపరంగా ప్రకాశం జిల్లా ఖ్యాతిని దశదిశలా చాటి చెప్పిన ఘనత ఒంగోలుకు చెందిన ప్రఖ్యాత భాషా శాస్త్రవేత్త దివంగత ఆచార్య భద్రిరాజు కృష్ణమూర్తి, వేటపాలేనికి చెందిన బూదరాజు రాధాకృష్ణకు దక్కుతుంది. అనంతర కాలంలో ఒంగోలుకు చెందిన నామ విజ్ఞాన శాస్త్రవేత్త డాక్టర్ పడవల నాగమల్లీశ్వరరావు, డాక్టర్ ముదిగొండ శివప్రసాద్ లాంటివారు భాషా సాహిత్య పరిశోధనా రంగాల్లో తమ ప్రత్యేకతను చాటిచెప్పారు.

సాహిత్య సంఘాల కృషి..

తెలుగు భాషా సాహిత్య వికాసం కోసం జిల్లాలో పలు సాహిత్య సంస్థలు కృషి చేస్తున్నాయి. ఎర్రన పీఠం, సృజన, జిల్లా రచయితల సంఘం, అక్షర సాహితీ సమితి, సహజ సాహితి, జిల్లా రచయితల సమాఖ్య, జిల్లా ముస్లిం రచయితల సంఘం, శ్రీకృష్ణదేవరాయ సాహిత్య సంస్థ, ఎర్రన సాహిత్య పరిషత్, నెలనెలా వెన్నెల, కళామిత్ర మండలి, విశ్వకళా భారతి, జిల్లా చదరంగ సమాఖ్య, అద్దంకి జానపద కళాపీఠం, జిల్లా గ్రంథాలయ సంస్థ, శాంతివనం, ఆనందమయి, తెలుగు సాంస్కృతిక సమితి, పద్య సారస్వత పరిషత్ తదితర సంస్థలు పలు కార్యక్రమాలు నిర్వహిస్తున్నాయి. తెలుగు పాలనా భాషగా వర్ధిల్లేలా ప్రధానంగా కృషి చేయవలసిన బాధ్యత పాలకులపైన, ప్రజాప్రతినిధులపైనా ఉంది. ప్రజలు, భాషా సాహిత్య సంఘాలు కూడా ఐక్యంగా పోరాడవలసిన అవసరం ఉంది. డాలర్ల మోజు, ఆంగ్ల వ్యామోహం తెలుగును తెరమరుగయ్యేలా చేస్తున్నాయి. ఈ దుస్థితి నుంచి బయటపడేందుకు అందరూ చిత్తశుద్ధితో కృషి చేయాలి. పానుగంటి లక్ష్మీనరసింహారావు రచించిన 'స్వభాష' వ్యాసాన్ని ఆకళింపు చేసుకోవాలి. భాషా పరిరక్షణ మాటలతోకాదు ఆచరణతోనే సాధ్యమనే విషయాన్ని గ్రహించాలి.



కోర్టు ఆవరణలోని స్టేట్‌బ్యాంకు ప్రహరీపై భాషా సూక్తి.. పక్కనే ఆంగ్లంలో ప్రకటన




ఆంగ్లంలో జిల్లా సహకార బ్యాంక్ ఏటీఎం సూచిక

పాలకుల నిర్లక్ష్యం

ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలో, తెలుగును అధికార భాషగా అమలు చేసే విషయంలో పాలకుల ధోరణి నోటితో పొగడుతూ నొసలితో వెక్కిరిస్తున్న చందంగా ఉందని భాషాభిమానులు ఆక్షేపిస్తున్నారు. ప్రస్తుతం రాష్ట్రంలో అధికార భాషా సంఘం ఉనికిలో లేదు. జిల్లా సమీక్షా మండళ్ల ఊసే లేదు. మున్సిపల్ పాఠశాలల్లో తెలుగు మాధ్యమాన్ని తొలగించి పూర్తిగా ఆంగ్ల మాధ్యమాన్ని ప్రవేశపెట్టడం, తెలుగు విద్యార్థులకు తెలుగు మాధ్యమంలో చదివే అవకాశాన్ని పాలకులే పనిగట్టుకుని కాలరాయడం ఎంత పాశవికమో గ్రహించవచ్చు.



మంగమూరు రోడ్డులో పూర్తిగా ఇంగ్లిష్‌లో ఉన్న ఐఐఐటీ కార్యాలయం బోర్డు



ఇటీవల విడుదలైన ఓ తెలుగు చిత్రం పేరు ఇలా..



ప్రజల నుంచి అర్జీలు స్వీకరిస్తున్న కలెక్టర్ వినయ్‌చంద్, జేసీ నాగలక్ష్మి

ఒంగోలు టౌన్ :

తమ సమస్యలు పరిష్కరించాలని జిల్లా అధికారులను ప్రజలు వేడుకున్నారు. మండల కార్యాలయాల చుట్టూ కాళ్లరిగేలా తిరిగినా తమపై కనికరం చూపడం లేదని వాపోయారు. సోమవారం స్థానిక సీపీఓ కాన్ఫరెన్స్ హాల్లో నిర్వహించిన మీ కోసం కార్యక్రమంలో జిల్లా కలెక్టర్ వాడరేవు వినయ్‌చంద్, జాయింట్ కలెక్టర్ ఎస్.నాగలక్ష్మి, జిల్లా రెవెన్యూ అధికారి డాక్టర్ ఎన్.ప్రభాకరరెడ్డి ప్రజల నుంచి అర్జీలు స్వీకరించారు.

వితంతు పింఛను కోసం ఐదేళ్ల నుంచి తిరుగుతున్నా

వితంతు పింఛనను కోసం ఐదేళ్ల నుంచి తిరుగుతున్నా అధికారులు కరుణించడం లేదని త్రిపురాంతకం మండలం రాజుపాలెం గ్రామానికి చెందిన ఇరగదిండ్ల యర్రమ్మ అనే వృద్ధురాలు వాపోయింది. మీ కోసంలో పాల్గొనేందుకు జిల్లా కలెక్టర్ సీపీఓ కాన్ఫరెన్స్ హాల్లోకి వెళ్తుండగా అక్కడే వేచి ఉన్న యర్రమ్మ తన సమస్యను వివరించింది. తన భర్త సుబ్బారావు 2012 జూన్ 6వ తేదీన మరణించాడని, తన రేషన్ కార్డు, ఆధార్ కార్డు నంబర్‌తో తమ గ్రామానికే చెందిన గంపసాని రాములు అనే ఆమెకు వితంతు పింఛను ఇస్తున్నారని వాపోయింది. మండల అధికారుల నిర్లక్ష్యం కారణంగా



తాను పింఛను కోల్పోయానని, తనకు పింఛను మంజూరు చేయాలని అధికారులను వేడుకున్నా కనికరం చూపడం లేదని ఆవేదన వ్యక్తం చేసింది.

విన్నపాలు వినవలె

మీ కోసం కార్యక్రమానికి పోటెత్తిన అర్జీదారులు

సమస్యలు పరిష్కరించాలని జిల్లా అధికారులకు వేడుకోలు

పొలం మధ్యలో కరెంటు స్తంభాలు వేశారు

పొలం మధ్యలో కరెంటు స్తంభాలు ... చేసుకోనీకుండా ఆటంకం ... కొత్తపట్నం మండలం మోటు ... చినిగే సంపూర్ణమ్మ వాపో... 238లో 50 సెంట్ల మాగాణి ... ఐదు దశాబ్దాల నుంచి సాగు ... సాగిస్తున్నట్లు తెలిపింది. పాదర్తి లైన్‌మన్, కొత్తపట్నం ఏఈ తన పొలం గుండా విద్యుత్ లైన్ వేయడంతోపాటు స్తంభాలు కూడా పాతించారన్నారు. కరెంటు స్తంభాలు వేయడంతో సాగుకు ఆటంకం కలుగుతోందని ఆవేదన వ్యక్తం చేసింది. ఈ విషయమై అధికారులకు అనేకమార్లు విన్నవించుకున్నా పట్టించుకోలేదని వాపోయింది. వెంటనే కరెంటు స్తంభాలు తొలగించాలని విజ్ఞప్తి చేసింది.

డొంక పోరంబోకంటూ డొంక వేశారు



తమ భూమిలో డొంక వేసి జీవనోపాధి దెబ్బతీశారంటున్న స్వర్ణకు చెందిన ఎస్సీలు

...సాయ కార్మిక సంఘం జిల్లా ...ల హనుమంతరావు ఆధ్వ... ...గిన నష్టం గురించి అధికారు... సర్వే నం.621లోని డొంక ...కి ఐదు దశాబ్దాల క్రితం ...ఇచ్చారన్నారు. అప్పటి నుంచి ... చేసుకుంటూ తాము జీవనం సాగిస్తున్నట్లు తెలిపారు. అయితే గ్రామానికి చెందిన తెలుగుదేశం నాయకుడికి తాము సాగు చేసుకుంటున్న భూమిపై కన్ను పడిందని, ఉపాధి హామీ పథకం కింద తమ భూమిలో డొంక వేసి తమ జీవనోపాధిని దెబ్బతీశారని ఆవేదన వ్యక్తం చేశారు. వాస్తవానికి ఆ డొంక వేయడం వల్ల ఎవరికీ పెద్దగా ఉపయోగం లేదని, దీనిపై విచారించి న్యాయం చేయాలని కోరారు.

...కుల ఖాతాల్లోకి పీఎఫ్ సక్రమంగా జమకావడం లేదు

... నగరంలోని మునిసిపల్ కార్మికుల వేతనాల నుంచి కట్ ... పీఎఫ్ వారి ఖాతాల్లో సక్రమంగా కావడం లేదని మునిసిపల్ వర్కర్స్ ...డ్ ఎంప్లాయీస్ యూనియన్ నగర ... కార్యదర్శి కొర్నెపాటి శ్రీనివాసరావు ఫిర్యాదు చేశారు. 150 మంది కాంట్రాక్టు కార్మికులకు పీఎఫ్ జమ కావడం లేదన్నారు. ఈ విషయమై మునిసిపల్ కార్పొరేషన్ అధికారులకు విన్నవించినా న్యాయం జరగలేదన్నారు. దీనిపై సమగ్రంగా విచారించి కార్మికుల ఖాతాల్లోకి పీఎఫ్ నగదు జమ అయ్యేలా చూడాలని, నిర్లక్ష్యంగా వ్యవహరించిన వారిపై చర్యలు తీసుకోవాలని కోరారు.

భూములు ఇప్పించాలి



అసైన్డ్ భూములను స్థానికేతరులకు ఇచ్చారంటున్న తిమ్మాపురం గ్రామస్తులు

స్థానికంగా ఉండే తమకు అసైన్‌మెంట్ భూములు ఇప్పించి న్యాయం జరిగేలా చూడాలని దోర్నాల మండలం తిమ్మాపురం గ్రామానికి చెందిన పేదలు వేడుకున్నారు. సీపీఐ జిల్లా కార్యదర్శి అరుణ, డీహెచ్‌పీఎస్ జిల్లా అధ్యక్షుడు డి.శ్రీనివాస్ ఆధ్వర్యంలో పేదలు జిల్లా కలెక్టర్‌ను కలిసి గ్రామంలో జరుగుతున్న అక్రమాల గురించి వివరించారు. గ్రామంలోని భూమిలేని నిరుపేదలు భూమి పంపిణీ చేసి తమను ఆదుకోవాలని మండల తహసీల్దార్ కార్యాలయంలో అనేకమార్లు అర్జీలు పెట్టుకోవడం జరిగిందన్నారు. గ్రామంలోని అసైన్‌మెంట్ భూమిలో స్థానికేతరులకు వీఆర్‌ఓ పట్టాలు ఇచ్చారన్నారు. ఈ విషయమై మండల కార్యాలయంలో ఫిర్యాదు చేసినా పట్టించుకోలేదన్నారు. ఈ సంఘటనపై సమగ్ర విచారణ జరిపి బాధ్యులపై చర్యలు తీసుకోవాలని విజ్ఞప్తి చేశారు.

గుడిసెవాసులకు పట్టాలివ్వాలి

ప్రభుత్వ స్థలాల్లో నివసిస్తున్న గుడిసెవాసులందరికీ పట్టాలు ఇవ్వాలని సీపీఎం ఒంగోలు నగర నాయకుడు జి.రమేష్ కోరారు. చైతన్యనగర్, అశోక్‌నగర్, దారావారికుంట, పాటూరు ఉదయంకాలనీ, నేతాజీనగర్, జయప్రకాష్ కాలనీ, దత్తాత్రేయ కాలనీ, గుడారాల కాలనీ, రామాపురం కాలనీ, వడ్డెపాలెం, సమైక్యతానగర్, గుర్రం జాషువా కాలనీల్లోని ప్రభుత్వ స్థలాల్లో పేదలు గుడిసెలు వేసుకుని జీవనం సాగిస్తున్నారన్నారు. వారందరికీ ఇళ్ల పట్టాలు ఇచ్చి పక్కా గృహాలు నిర్మించాలని కోరారు.

మినుము రైతులకు నష్టపరిహారం చెల్లించాలి



మినుముకు నష్టపరిహారం చెల్లించాలని కోరుతున్న పమిడిపాడు రైతులు

కొరిశపాడు మండలం పమిడిపాడుకు చెందిన తమకు నష్టపరిహారం చెల్లించాలని మినుము రైతులు వేడుకున్నారు. 2016–2017లో నెలకొన్న కరువు కారణంగా తాము నష్టపోయామన్నారు. ఈ-క్రాప్ బుకింగ్‌లో నష్టపోయిన తమ వివరాలను అప్పటి మండల వ్యవసాయాధికారి నమోదు చేయకుండా ఉద్దేశపూర్వకంగా పక్కన పెట్టారన్నారు. వాస్తవ పరిస్థితులు నమోదు చేయకుండా అనర్హుల పేర్లను జాబితాలో చేర్చారని ఫిర్యాదులో పేర్కొన్నారు. ఈ విషయమై అధికారులకు ఫిర్యాదు చేసినా పట్టించుకోలేదని తెలిపారు. అప్పటి మండల వ్యవసాయాధికారిపై విచారణ జరిపించి అర్హులైన మినుము రైతులకు నష్టపరిహారం అందేలా చూడాలని కోరారు.

అక్కడ ఫుల్ .. ఇక్కడ నిల్

- మీ కోసంలో అక్కరకురాని హెల్ప్ డెస్క్
- కలెక్టరేట్‌లో ప్రైవేట్ రైటర్ల హవా
- సమస్యలతో వచ్చిన వారికి అర్జీ రూపంలో అదనపు బాదుడు

ఒంగోలు టౌన్ : తమ సమస్యలు పరిష్కరిస్తారని గంపెడాశతో సుదూర ప్రాంతాల నుంచి ఒంగోలులోని ప్రకాశం భవనానికి వస్తున్న ప్రజలు అర్జీ రూపంలో అదనపు సొమ్ము వదిలించుకోవాల్సి



హెల్ప్ డెస్క్‌లో ఎవరూ లేకపోవడంతో అక్కడే ఎదురు చూస్తున్న అర్జీదారులు

వస్తోంది. మీ కోసంలో జిల్లా అధికారులను కలిసి తమ సమస్యను విన్నవించుకోవాలంటే అర్జీ తప్పనిసరిగా ఉండాలి. అర్జీలు ఉచితంగా రాసేందుకు జిల్లా యంత్రాంగం హెల్ప్ డెస్క్ ఏర్పాటు చేసినప్పటికీ అది హెల్ప్ 'లెస్' డెస్క్‌గా మారిపోతోంది. అందుకు సోమవారం జరిగిన మీకోసం కార్యక్రమమే నిదర్శనం. స్థానిక సీపీఓ కాన్ఫరెన్స్ హాల్లో మీ కోసం కార్యక్రమం ఉదయం పదిన్నర గంటలకు ప్రారంభమవుతుంది. జిల్లా అధికారులు వచ్చేసరికి ప్రజలకు అర్జీలు రాసేందుకు సీపీఓ కాన్ఫరెన్స్ హాలు ప్రవేశ ద్వారం పక్కనే ఉన్న స్కూటర్ స్టాండ్‌లో హెల్ప్ డెస్క్ ఏర్పాటు చేశారు. ఇందులో ఇద్దరు సిబ్బంది అర్జీలు రాయాలి. అయితే జిల్లా ఉన్నతాధికారుల పర్యవేక్షణ కొరవడటంతో హెల్ప్ డెస్క్‌లో సిబ్బంది సకాలంలో హాజరు కావడం లేదు. సోమవారం జరిగిన మీకోసం కార్యక్రమంలో ఒకవైపు జిల్లా అధికారులు అర్జీలు తీసుకుంటుండగా, మరోవైపు హెల్ప్ డెస్క్‌లో సిబ్బంది ఎవరూ లేకపోవడంతో అర్జీలు రాయించుకునేందుకు వచ్చినవారు అక్కడే ఎదురు చూడాల్సి వచ్చింది. సంబంధిత సిబ్బంది ఆలస్యంగా రావడంతో అనేక మంది సమయం దాటిపోతోందన్న ఆందోళనతో కలెక్టరేట్ ఆవరణలో ప్రైవేట్ రైటర్ల వద్దకు పరుగులు తీసి చేతిచమురు వదిలించుకున్నారు. ఈ తంతు ప్రతి సోమవారం జరుగుతున్నా.. అధికారులు పట్టించుకోకపోవడం గమనార్హం. జిల్లా ఉన్నతాధికారులు స్పందించి హెల్ప్ డెస్క్ అందరికీ ఉపయోగపడేలా చూడటంతోపాటు ప్రైవేట్ రైటర్లకు అడ్డుకట్ట వేయాలని ప్రజలు కోరుతున్నారు.



ప్రకాశం భవనం ఆవరణలో అరుగుపై అర్జీలు రాస్తున్న ప్రైవేట్ రైటర్లు

సాక్షి క్లాసిఫైడ్స్

Education

FREE COMPUTER EDUCATION

■నిరుద్యోగ యువతియువకులకు ఉచితంగా కంప్యూటర్ శిక్షణ ఇచ్చి ఉపాధి కల్పించబడును. Q:10th,A:18to35,నెం.5,B-బ్లాక్, 3rdఫ్లోర్, గుప్తాస్ స్క్వేర్, 60అ॥రోడ్, ఒంగోలు.✆ 99894 81868 [O-595303]

దూరవిద్య ద్వారా 10th /ఇంటర్/డిగ్రీ

■డైరెక్ట్,10th/ఇంటర్‌వన్‌సిట్టింగ్ నాగార్జునయూని॥ ద్వారా B.A, B.Com, B.Sc., M.A.(All), M.Sc (All), B.LiSc, M.LiSc, ఎగ్జామ్స్ Dec-2017 లాస్ట్ డేట్ 31-8-17. ప్రకాశం అకాడమి. Opp: మున్సిపల్ ఆఫీసు, ఒంగోలు. ✆ 70936 21555. [O-595444]

ఉచిత శిక్షణ

■AP.Govtద్వారాట్యాలీ,DTP,టైలరింగ్ (స్త్రీలకు) నేర్పించి జాబ్‌కల్పించబడును. టైలరింగ్ నేర్పించబడును. నేర్చుకున్న వారికి(స్త్రీలకు) కుట్టుమిషన్ ఫ్రీగా ఇవ్వబడును. ఫ్రీహాస్టల్+ఫ్రీ భోజనంకలదు. K.K. కంప్యూటర్స్, ఒంగోలు ✆ 99081 54462 [O-595286]

Real Estate

ఇల్లు అమ్మబడును

■కందుకూరు సింహాద్రినగర్ నందు 150 అ॥ బోరు, మునిసిపల్‌పంపు, వెస్టన్ టాయిలెట్, అటాచ్డ్‌బాత్రూం కల ఇండిపెండెంట్ ఇల్లు అమ్మకానికి కలదు. ✆ 85006 89283 [O-561882]

Services

BUSINESS OFFER

■మెట్ట ప్రాంత సేద్యానికి శక్తివంతంగా పని చేసే కర్షక్ స్మార్ట్ గేర్ వీడర్ (డీజల్ మినీ టిల్లర్) 50% ప్రభుత్వ సబ్సిడీ పై పరిమిత ఫండ్స్ ఉండగానే మీ దగ్గర్లో ఉన్న ఉద్యాన మరియు వ్యవసాయ అధికారులను వెంటనే సంప్ర: రత్నం ఇంజనీర్స్, RJY. 98491 42903, 98492 25736, 0883-2429161. [R-10438]

■ఆంధ్రప్రదేశ్‌లోని ప్రముఖ కంపెనీ యొక్క R.O మినరల్ వాటర్ ప్లాంట్స్ రూ.2 లక్షల రూపాయలకు కొనుగోలు చేసి స్థాపించండి. 3 నెలల తరువాత నుండి లాభాలను అర్జించండి. సంప్రదించండి : 85000 74575. [N-878188]

గమనిక

సాక్షి తెలుగు దినపత్రికలో రోజూ ప్రచురించే క్లాసిఫైడ్ ప్రకటనలు చదివి, వాటిని నిశితంగా పరిశీలించిన పిదప ప్రతిస్పందించాల్సిందిగా మా పాఠకులను కోరడమైనది. ప్రకటనదారు తెలిపే లేదా క్లెయిమ్ చేసే వాటితో ఈ వార్తా పత్రికకు ఎలాంటి సంబంధం లేదు. బ్యాంక్ అకౌంట్ల ద్వారా డబ్బులు ట్రాన్స్‌ఫర్ / డిపాజిట్ చేయవద్దు. పాఠకులు ఈ విషయాన్ని గమనించగలరు.

■బ్యాంకులు / సంస్థల నుండి తాకట్టు పెట్టిన మీ బంగారాన్ని మా డబ్బుతో విడిపించి మార్కెట్ ధరకు కొనబడును. సంప్రదించండి : ✆ 95739 44799 [B-0064]

■బ్యాంకులు / సంస్థల నుండి తాకట్టు పెట్టిన మీ బంగారాన్ని మా డబ్బుతో విడిపించి మార్కెట్ ధరకు కొనబడును. సంప్రదించండి : ✆ 81421 30517 [B-6189]

■Gold Netic- బంగారం బ్యాంకులో, ప్రైవేటు సంస్థలలో తాకట్టులో ఉన్నవి విడిపించి కొనబడును. మరియు మీపాత బంగారం కొనబడును. సంప్ర॥ ✆ 9642796420, 9642796421 [O-595421]

■బ్యాంకులు / సంస్థల నుండి తాకట్టు పెట్టిన మీ బంగారాన్ని మా డబ్బుతో విడిపించి మార్కెట్ ధరకు కొనబడును. సంప్రదించండి : ✆ 79933 17340 [B-6188]

■(Govt.Regd.) బంగారం బ్యాంకులలో మరియు ఏ ఇతర ప్రైవేటు కంపెనీలలో ఉన్నవి విడిపించి కొనబడును. క్యారెట్లును బట్టి రేటు. ఈరోజు ధర చెల్లించబడును. ✆ 96039 41444 [O-595268]

కొవ్వొత్తుల తయారి

■శ్రీనివాస క్యాండిల్స్, మార్కాపురం కొవ్వొత్తుల తయారి కోసం అవసరమైన అచ్చు, మైనం మేమే అమ్ముతాం తయారైన క్యాండిల్స్ మేమే కొంటాం సంప్ర॥ ✆ 76609 89825 [O-592896]

■అచ్చులు, మైనం అమ్మబడును. తయారైన క్యాండిల్స్ కొనబడును. రోజువారి సంపాదన. సంప్ర॥ శ్రీనివాస క్యాండిల్స్, విన్స్ హాస్పిటల్ ప్రక్కన, బాపట్ల, గుంటూరు జిల్లా. ✆ 79976 69385 [O-595302]

ఆపరేషన్ లేకుండా చికిత్స

■మోకాళ్ళు,నడుమునొప్పులకు, ఆస్మా, ఎలర్జీ, ఫైల్స్ బి.పి, షుగరూ, సెక్స్, సుఖరోగాలుకు పంచకర్మ ద్వార శాశ్వత నివారణ కలదు. మనోహర ఆయుర్వేదిక్ హాస్పిటల్, ఒంగోలు. ✆ 94414 41284 [O-595450]

మ్యారేజ్ బ్యూరో



■అరుణోదయ మ్యారేజ్ బ్యూరో: రెడ్డి, కమ్మ, కాపు దేశ, విదేశీ, మిడిల్‌క్లాస్, 1వ,2వ వివాహలు కూడా కుదర్చబడును. వివరాలకు సంప్ర॥ అంజయ్యరోడ్, ఒంగోలు. ✆ 8500 786 789 [O-595448]

■సాయిశ్రీ మ్యారేజెస్ నందు ప్రథమ ద్వితీయ, ఆలస్య, విదేశీయ సంబంధములు చూడబడును. సంప్ర॥ 83330 55051, 91608 03575 [G-597468]

వధువు కావలెను

■శ్రీ సీతారామ మ్యారేజ్ బ్యూరోనకు రజక వధువులు (హిందు) కావలెను. సంప్ర : ✆ 95812 77393, 91337 76789 [B-1000]

Wanted

■ప్రముఖ NGO - మీడియాకు ఎగ్జిక్యూటివ్స్ టీమ్ సూపర్ వైజర్స్, రిపోర్టర్స్ M/F కావలెను. Q: 10th - అందరూ అర్హులే. మంచి జీతం కలదు. ✆ 93904 71541, 93471 80988 [O-595287]

■ప్రముఖ సంస్థలో పనిచేయుటకు **Helpers,** Telecallers, Sales Executives, System Operators, Delivery Boys కావలెను. Qly: 10th to డిగ్రీ ✆ 72870 17349, 76608 84536 [OA-183]

■మాస్టర్ డిఫెన్స్ అకాడమి ఒంగోలు నందు స్త్రీ/పు మార్కెటింగ్ ఎగ్జిక్యూటివ్స్ & PRO లు కావలెను. Q:ఇంటర్ /డిగ్రీ A: 20 to 35 జీతం+ TA&DA, రూమ్‌ఫ్రీ. సంప్ర॥ ✆ 83339 03522 [O-595308]

■ప్రముఖ బ్రాండెడ్ రైస్ వారి స్కీమ్‌లో సభ్యులను చేర్చుటకు ఉత్సాహవంతులైన యువతి యువకులు ఏజెంట్లుగా కావలెను. స్టోర్ మేనేజర్లు, కలెక్షన్ బాయ్స్ డెలివరి బాయ్స్ కావలెను. ✆ 98857 41410 [O-595309]

■TATA ఏస్ ఆటోడ్రైవర్స్ కావలెను.ఒంగోలు లోకల్ వారికి ప్రాధాన్యత.లైసెన్స్‌బ్యాడ్జి+20to40 సం॥ గల వారు సంప్ర॥ హిమాలయ మొబైల్ ఫ్రీజర్ బాక్స్ సర్వీస్, అంజయ్యరోడ్,ఒంగోలు. ✆ 99497 88100 [O-595306]

■భైరవయాడ్స్ నందు ఏజెంట్‌గా పనిచేస్తూ అధిక ఆదాయం పొందండి. మార్కాపురం ఆఫీసు నందు స్టాఫ్ కావలెను. ఏజెన్సీ కావల్సిన వారు మరియు పూర్తి సమాచారం కొరకు సంప్ర॥ ✆ 90303 06129 [O-595307]

■**Aqua Guard** వాటర్ ప్యూరిఫయిర్ కంపెనీ నందు ఒంగోలులో పనిచేయుటకు ఆసక్తి గల యువతీ, యువకులు కావలెను. జీతం+ఇన్సెంటివ్స్ కలవు.✆ 9866715926 [O-595285]

■విలేకర్లు కావలెను. రాయలసీమ ప్రతిభ, తెలుగు దినపత్రికకు ప్రకాశం జిల్లాలోని అన్ని నియోజకవర్గాలలో పని చేయుటకు యువతీ / యువకులు కావలెను. బొల్లవరం శివకుమార్ - ఎడిటర్ - 90105 12738. [L-598801]

■నిరుద్యోగ యువతి యువకులకు బ్యాంకింగ్ & ఫైనాన్స్ నందు ట్రైనింగ్ ఇచ్చి, ఉపాధి కల్పించబడును. Q:డిగ్రీ,A:21to28.సంప్ర॥రాజు కాంప్లెక్స్ నెం.16 దిబ్బలరోడ్, ఒంగోలు.✆ 79810 74969 [O-595447]

■ డైరెక్ట్ కంపెనీ రిక్రూట్‌మెంట్ మీ స్వంత జిల్లాలో ప్రముఖ కంపెనీలో ఆఫీస్ స్టాఫ్ కా॥ Q:- Any డిగ్రీ, వ॥ 18-35, నెరడ్‌మెట్, H.No: 5-70/1, దుర్గాగుడి హైదరాబాద్ ఫోన్: 8897252883/7093358126 [H-693717]

■**Wanted Teachers & Tuitor's For** 1st to 10th Class in Ongole. English Fluency Must. Cont. Sumedha Academy Ongole. ✆ 97055 20192 [O-595284]

■Wanted Sales Men For Smart Life Show Room (B.S.A-Hercules) Mangamuru Road, Ongole. Contact: 79972 33311 [G-155]

ఈ సెక్షన్‌లో ప్రకటనల కొరకు

నాలుగు లైన్లకు రూ. :220/-
అదనపు లైనుకు రూ. : 60/-

ప్రతి 3 ప్రకటనలకు 3 ప్రకటనలు ఉచితం

ఒంగోలు :	90102 02856
	90102 02762
చీరాల :	90101 55593
కందుకూరు :	90102 24456
మార్కాపురం:	99516 02963
గిద్దలూరు :	99122 25435
చీమకుర్తి :	90100 02239
కనిగిరి :	90102 24486
అద్దంకి :	97050 04984
దర్శి :	90106 84777

పది మంది పాలకవర్గ సభ్యుల రాజీనామా

- ఆర్‌సీఎస్‌ఎస్ మురళి వైఖరికి నిరసనగా అంటూ ప్రకటన
- సహకార శాఖ మంత్రికి స్పీడ్‌పోస్టులో రాజీనామా ప్రతులు
- తదుపరి చర్యలపై కొనసాగుతున్న ఉత్కంఠ

ఒంగోలు :

పీడీసీసీ బ్యాంకు పాలకవర్గ పదవులకు పది మంది సభ్యులు రాజీనామా చేస్తున్నట్లుగా సోమవారం ప్రకటించారు. రాష్ట్ర సహకార శాఖ రిజిస్ట్రార్ మురళి వైఖరిని నిరసిస్తూ ఈనెల 26వతేదీ పీడీసీసీ బ్యాంకు చైర్మన్ ఈదర మోహన్‌బాబు రాజీనామా చేసిన విషయం విధితమే. తాజాగా మరో పది మంది పాలకవర్గ సభ్యులు కూడా తమ రాజీనామా ప్రతులను సహకార శాఖమంత్రికి స్పీడు పోస్టులో పంపించామని పేర్కొంటూ పత్రికా కార్యాలయాలకు తమ రాజీనామా ప్రతులను పంపారు.

ఇదీ పరిస్థితి..

ప్రజాస్వామ్యయుతంగా ఎన్నికైన పాలకవర్గంపై సహకార సంఘాల కమిషనర్ జె.మురళి కులసంఘాల నాయకులతో, సహకార శాఖ ఉద్యోగుల సహకారంతో పీడీసీసీ బ్యాంకుపై అనానమస్, సుడోనమస్, తప్పుడు పిటీషన్లు పెట్టించి వేధింపులకు గురిచేస్తున్నాడని పేర్కొంటూ ఈనెల 26వ తేదీ ఈదర మోహన్‌బాబు తన పదవికి రాజీనామా చేస్తూ సహకార శాఖ మంత్రి ఆదినారాయణ రెడ్డికి లేఖ పంపారు. దాంతోపాటు సహకార వ్యవస్థను దెబ్బతీస్తున్న వారిపై విచారణ జరిపి తగు చర్యలు తీసుకోవాలని కోరారు. ఈ నేపథ్యంలో సోమవారం బ్యాంకు పాలకవర్గ సభ్యులు అయిన జె.యల్లమందరావు, చిట్టె సుభాషిణి, గంగవరపు మీరమ్మ, నీరుకట్టు రామారావు, పూసపాటి సుబ్బరాజు, గండికోట చినవీరయ్య, నక్కల అచ్చయ్య, కర్న లక్ష్మారావు, దేవరకొండ రాముడు, కందిమళ్ల చంద్రమౌళి కూడా రాజీనామా చేస్తున్నట్లు ప్రకటించారు. దీంతో మొత్తం 21 మంది పాలకవర్గ సభ్యుల్లో చైర్మన్‌తో కలుపుకొని 11 మంది డైరెక్టర్లు రాజీనామా చేశారు. పాలకవర్గం రద్దు అయినట్లే అని చెప్పవచ్చు. అయితే రాజీనామాలు ఇంకా ఆమోదం పొందలేదు కనుక పాలకవర్గం ఉన్నట్లు భావించినా, పాలకవర్గ సభ్యులు తాము రాజీనామా చేసినట్లుగానే భావిస్తూ బాధ్యతలకు దూరంగా ఉంటున్నందువల్ల దాని ప్రభావం పీడీసీసీ బ్యాంకు కార్యకలాపాలపైన కనిపిస్తుందనే భావన వ్యక్తం అవుతుంది.

ఉత్కంఠ ఇలా..

ఈదర మోహన్‌బాబు కాంగ్రెస్ నుంచి గెలిచినప్పటికీ అధికార పార్టీ నాయకులతో కలిసిమెలిసే ఉన్నారు. అయితే పాలకవర్గ సభ్యులు మూకుమ్మడిగా మస్తానయ్యపై అవిశ్వాసం పెట్టడం, దానిని విరమించుకోవాలంటూ టీడీపీ నాయకులు సూచించడం, అందుకు ఈదర మోహన్‌బాబు అంగీకరించలేదు. చివరకు ఎట్టకేలకు మంత్రి శిద్దా రాఘవరావు జోక్యంతో తాత్కాలికంగా అవిశ్వాసాన్ని విరమించుకునేందుకు చైర్మన్ అంగీకరించారు. ఈ వ్యవహారంలో మస్తానయ్య వద్ద నుంచి రాజీనామా ప్రతిని కూడా టీడీపీ జిల్లా అధ్యక్షులు దామచర్ల జనార్ధన్‌రావు తీసుకున్నారు. కానీ దానిని తిరిగి చైర్మన్‌కు అప్పగించకపోవడం కొంత సమస్య నెలకొంది. ప్రస్తుతం జరుగుతున్న విషయం మొత్తం తెలిసినా ఎమ్మెల్యే జనార్ధన్‌రావు జోక్యం చేసుకున్న దాఖలాలు లేవు. మరో వైపు మంత్రి శిద్దా రాఘవరావు కూడా మౌనం వహిస్తుండడం ప్రస్తుతం ఉత్కంఠకు దారితీసింది. పాలకవర్గానికి సంబంధంలేని అంశాల్లో అభియోగాలు మోపుతూ ఏదో ఒక విధంగా సహకార వ్యవస్థ మనుగడకు ఆర్‌సీఎస్ మురళి కుట్రపన్నుతున్నారని ఈదర మోహన్‌బాబు అన్నారు. తనపై పిటీషన్లు పెట్టించి వాటిపై తిరిగి విచారణకు ఆదేశించడం తగదని, తనపై అభియోగాలు ఏవైతే చేస్తున్నారో వాటిని, మేము ఆరోపించేవిషయాలపైన సమగ్ర విచారణ జరపాలని డిమాండ్ చేశారు.

ఇన్‌చార్జి పీడీ లక్ష్మీదుర్గకు పూర్తి అదనపు బాధ్యతలు

ఒంగోలు టౌన్ : జిల్లా మహిళా శిశు అభివృద్ధి సంస్థ ఇన్‌చార్జి ప్రాజెక్టు డైరెక్టర్‌గా బాధ్యతలు నిర్వర్తిస్తున్న సీహెచ్ లక్ష్మీదుర్గకు పూర్తి అదనపు బాధ్యతలు అప్పగిస్తూ సోమవారం ప్రభుత్వం జీఓ నెం 92 జారీ చేసింది. గతంలో జిల్లా ప్రాజెక్టు డైరెక్టర్‌గా విధులు నిర్వర్తిస్తూ వచ్చిన జి.విశాలాక్షి దీర్ఘకాలిక సెలవుపై వెళ్లడంతో జిల్లా బీసీ సంక్షేమాధికారిగా వ్యవహరిస్తున్న లక్ష్మీదుర్గకు ఈ ఏడాది జూలై 5వ తేదీ ఇన్‌చార్జి ప్రాజెక్టు డైరెక్టర్ బాధ్యతలు అప్పగించారు. అయితే ఆమెకు పూర్తి అదనపు బాధ్యతలు ఇవ్వకపోవడంతో ఇన్‌చార్జిగా వ్యవహరిస్తూ వచ్చారు. కలెక్టర్ వినయ్‌చంద్ లక్ష్మీదుర్గకు పూర్తి అదనపు బాద్యతలు అప్పగించాలంటూ ప్రభుత్వానికి ప్రతిపాదనలు పంపించారు. దాంతో లక్ష్మీదుర్గకు పూర్తి అదనపు బాధ్యతలు అప్పగిస్తూ సోమవారం ఉత్తర్వులు జారీ అయ్యాయి.

తీరనున్న ఉద్యోగుల జీతాల వెతలు

జిల్లా ఇన్‌చార్జి ప్రాజెక్టు డైరెక్టర్‌గా లక్ష్మీదుర్గ విధులు నిర్వర్తిస్తున్నప్పటికీ ఆమెకు పూర్తి అదనపు బాధ్యతలు అప్పగించకపోవడంతో ఆ శాఖకు సంబంధించిన ఉద్యోగులకు రెండు నెలల నుంచి జీతాలు నిలిచిపోయాయి. దాంతో ఉద్యోగులు కూడా తీవ్ర ఆందోళనకు గురైనారు. పూర్తి అదనపు బాధ్యతలు అప్పగిస్తూ ప్రభుత్వం ఉత్తర్వులు జారీ చేయడంతో ప్రాజెక్టు డైరెక్టర్ కార్యాలయ ఉద్యోగులు ఊపిరి పీల్చుకున్నారు.

కొండపి, కనిగిరికి సీడీపీఓల నియామకం

జిల్లాలో ఖాళీగా ఉన్న సీడీపీఓల పోస్టుల్లో రెండు పోస్టులను భర్తీ చేస్తూ ఆ శాఖ ఉన్నతాధికారులు సోమవారం ఉత్తర్వులు జారీ చేశారు. కనిగిరి సీడీపీఓగా మహిళ ప్రాంగణం జిల్లా మేనేజర్‌గా బాధ్యతలు నిర్వర్తిస్తున్న ఎన్.ఇందిరాకుమారిని నియమించారు. అదేవిధంగా కొండపి సీడీపీఓగా గుంటూరు జిల్లా రేపల్లె ఏసీడీపీఓగా విధులు నిర్వర్తిస్తున్న కృష్ణకుమారిని నియమించారు. గిద్దలూరు సీడీపీఓను నియమించాల్సి ఉంది.

కేక్స్ అండ్ కుకీస్ తయారీలో శిక్షణ

- సాక్షి మైత్రి మహిళ ఆధ్వర్యంలో ఈ నెల 31 నుంచి మూడు రోజుల పాటు
- నేటి నుంచే రిజిస్ట్రేషన్



ఒంగోలు : సాక్షి మైత్రి మహిళ ఆధ్వర్యంలో స్థానిక మంగమూరు రోడ్డులోని ఎస్‌బీఐ బ్యాంకుపై ఉన్న శ్రీబాలాజీ ఇన్‌స్టిట్యూట్ ఆఫ్ హోటల్ మేనేజ్‌మెంట్ అండ్ టూరిజం ఆవరణలో కేక్స్ అండ్ కుకీస్ తయారీలో మూడురోజుల పాటు శిక్షణ ఇవ్వనున్నారు. ఈ నెల 31వ తేదీ నుంచి సెప్టెంబర్ 2వ తేదీ వరకు ఈ శిక్షణ ఉంటుంది. ఉదయం 10 గంటలకు ప్రారంభమయ్యే ఈ శిక్షణ మధ్యాహ్నం 2 గంటలకు ముగుస్తుంది. దీనిని వినియోగించదలచినవారు ముందుగా రిజిస్ట్రేషన్ చేసుకోవాలి. ఈ నెల 27వ తేదీ ఉదయం 10 గంటల నుంచి 30వ తేదీ సాయంత్రం 6 గంటల వరకు పేర్లు నమోదు చేసుకోవాలి. ఇందుకుగానూ ఒక్కొక్కరు వెయ్యి రూపాయలు ఫీజు చెల్లించాలి. ప్రతి రోజూ 7 వెరైటీల చొప్పున మూడు రోజుల్లో 21 వెరైటీల గురించి శిక్షణ ఉంటుంది. పూర్తి వివరాలకు 96663 72301 నంబర్‌ను సంప్రదించాలి. కార్యక్రమంలో పాల్గొన్న ప్రతి ఒక్కరికీ సర్టిఫికెట్లు అందిస్తారు.

సాక్షి మైత్రి మహిళ

అంతర పంటలతో..అదనపు ఆదాయం

- కంది, మినుము, పెసర, ఆముదం, వేరుశనగ, సజ్జ అంతర పంటలకు అనుకూలం
- వ్యవసాయాధికారి కాశీవిశ్వనాథ్

కొనకనమిట్ల: ఖరీఫ్, రబీ సీజన్‌లో రైతులు సాగు చేసే పలు రకాల పంటలతో పాటు ఆయా పంటలలో అంతర పంటలు సాగు చేసుకుంటే అదనపు ఆదాయం వస్తుంది. ముఖ్యంగా సజ్జ, ఆముదం, వేరుశనగ, పొద్దు తిరుగుడు కంది, మినుము, బొబ్బర్లు, పెసర పంటలు సాగు చేస్తారు. మంచి దిగుబడులతో పాటు స్థిరమైన ఆదాయం ఆర్జించేందుకు అంతర పంటల సాగు రైతులకు దోహద పడుతుంది. అంతర పంటలు, అదనపు ఆదాయం గురించి కొనకనమిట్ల వ్యవసాయశాఖ అధికారి ఇజ్జగిరి కాశీవిశ్వనాథ్ వివరించారు.

సజ్జ, కంది, ఆముదం..

ఒక్కోసారి అతివృష్టి, అనావృష్టి ఏర్పడినప్పుడు పంటలు దెబ్బతిని దిగుబడులు తగ్గే అవకాశం ఉంటుంది. అదే అంతర పంటల సాగులో ఒక పైరుతో పాటు రెండు, మూడు రకాల పంటలు సాగు చేసుకుంటే ఒక పైరు దెబ్బతిన్నా మిగతా పంటలు ఆదాయం చేకూర్చే అవకాశం ఉంటుంది. అంతర పంటల సాగులో సాలు పంటలు సాగు చేసుకోవాలి. సజ్జలో కంది, ఆముదం పంటలు 1:1 నిష్పత్తి ప్రకారం విత్తనాలు విత్తుకోవాలి. వాటికి అనుగుణంగా దుక్కిలో సమతులంగా ఎరువులు వాడాలి.

ఆముదం, పెసర, అలసంద..

ఈ పంటలకు సంబంధించి 1:2 నిష్పత్తిలో సాగు చేసుకుంటే మంచిది. ఆముదం పంట మధ్యలో సాళ్ల ప్రకారం మిగతా పంటలు సాగు చేసేకోవాలి. పెసర 70 రోజులు, అలసంద 90 రోజులకు దిగుబడి వచ్చి కోతలకు వస్తాయి. అలాగే ఆముదం- పొద్దుతిరుగుడు పంటలు, పొద్దుతిరుగుడు- కంది, వేరుశనగ-పొద్దుతిరుగుడు పంటలు సాగు చేసుకోవచ్చు. లేదా నవధాన్యాల సాగు లాభదాయకంగా ఉంటుంది. నవధాన్యాల సాగులో కంది, మినుము, పెసర, ఉలవ, ఆముదం వంటి పంటలు సాగు చేయవచ్చు. ఆయా పైర్లకు దుక్కిలో హెక్టారుకు 40 కిలోలు నత్రజని, 40 కిలోలు భాస్వరం, 30 కిలోలు పొటాష్ వేసిన తరువాత పంట ఎదుగుదల దశలో 40 రోజులకు 20 కిలోల నత్రజని వేయాలి. రైతులు సాగు చేస్తున్న పండ్ల తోటల్లో కూడా అంతర పంటలతో పాటు కూరగాయలు సాగు చేసుకుంటే అన్ని విధాలా బాగుంటుంది. పండ్ల తోటల్లో కలుపు పెరగకుండా అంతర పంటలు సాగు చేయటం వలన తోటలు విస్తారంగా పెరిగే అవకాశం ఉంది.

ఖరీఫ్, రబీ సీజన్‌లో ఈ విధమైన అంతర పంటలు సాగు చేయటం అలవాటు పడితే రైతులకు మేలు జరుగుతుంది. రైతులు వేసుకొనే ప్రధాన పంట దిగుబడులకు అవరోధం లేకుండా అంతర పంటల నుంచి దిగుబడులను ఇతోధికంగా పొందవచ్చు. తద్వారా రైతులు వ్యవసాయంలో నికర ఆదాయాన్ని పెంచుకొనే వీలుంటుంది.



అంతర పంటలో నవధాన్యాల సాగు



పండ్ల తోటలో కూరగాయల సాగు



కందిలో ఆముదం పంట

రిమ్స్‌ను పరిశీలించిన డీఎంఈ

- మాతా శిశు వైద్యశాల విలీనం సాధ్యాసాధ్యాలపై సమీక్ష
- మెడికోలపై ఒత్తిడి పెంచొద్దని ఆదేశం
- వైద్య సౌకర్యాలపై పేషెంట్లను నేరుగా అడిగిన వైనం
- రిమ్స్ అధికారులతో సమీక్షించిన డీఎంఈ డాక్టర్ ఎం.సుబ్బారావు



రిమ్స్‌ను పరిశీలిస్తున్న డీఎంఈ డాక్టర్ సుబ్బారావు

ఒంగోలు సబర్బన్: ఒంగోలు రిమ్స్ వైద్యశాలను, మెడికల్ కళాశాలను సోమవారం డైరెక్టర్ ఆఫ్ మెడికల్ ఎడ్యుకేషన్ (డీఎంఈ-నోడల్) డాక్టర్ ఎం.సుబ్బారావు పరిశీలించారు. రిమ్స్ అధికారులతో కలిసి వైద్యశాల, రిమ్స్ కళాశాలలోని అన్ని విభాగాలను నిశితంగా పరిశీలించారు. తల్లి, పిల్లల విభాగంలో పేషెంట్లను వైద్యశాలలోని సౌకర్యాలు, వైద్యం గురించి నేరుగా అడిగి తెలుసుకున్నారు. అక్కడ నుంచి క్యాజువాలిటీకి చేరుకున్నారు. అత్యవసర సేవలకు సంబంధించిన వైద్య సౌకర్యాలు, వైద్యుల పనితీరును పరిశీలించారు. పరిశుభ్రత గురించి సిబ్బందితో మాట్లాడారు. అనంతరం రిమ్స్ మెడికల్ కాలేజీని పరిశీలించారు. ఇటీవల ఇక్కడ రెండో సంవత్సరం ఎంబీబీఎస్ చదువుతున్న విద్యార్థి అతని స్వగ్రామం తెలంగాణలో ఆత్యహత్య చేసుకున్న ఘటనపై రిమ్స్ అధికారులతో మాట్లాడారు. ఆత్యహత్యకు పాల్పడిన మనోకృష్ణ పరీక్షల్లో వచ్చిన మార్కుల పర్సంటేజీలను పరిశీలించారు. 70 శాతం కంటే అధికంగానే మార్కులు వచ్చాయి. ఈ సందర్భంగా మెడికోలపై ఒత్తిడి పెంచవద్దని రిమ్స్ డైరెక్టర్‌కు సూచించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ తాము ఎంబీబీఎస్ చదువుకునే సమయంలో 50 నుంచి 55 శాతం మార్కులు వస్తే అవే ఎక్కువ అనుకునే వారమని, అలాంటిది 70 శాతానికి పైగా మార్కులు వచ్చే విద్యార్థులు తాము చదవలేమనే నిర్ణయానికి రావడం తగదన్నారు. ఎవరి స్థాయిని బట్టి వారు మార్కులు సాధించుకోవచ్చని పోటీ అవసరమేకానీ మితిమీరిన పోటీ మంచిది కాదన్నారు. ఈ విషయమై అటు విద్యార్థులతోనూ, ఇటు మెడికో ఫ్యాకల్టీతోనూ సమీక్షించారు. కోర్టు సమీపంలో ఉన్న మాతా శిశు వైద్యశాలను రిమ్స్‌లో విలీనం చేయటానికి రాష్ట్ర, వైద్య ఆరోగ్య శాఖ మంత్రి కామినేని నిర్ణయించారని వివరించారు. అందులో భాగంగా రిమ్స్‌లోని సౌకర్యాలు, విలీనానికి సంబంధించి సాధ్యా సాధ్యాల గురించి పరిశీలించేందుకు వచ్చానన్నారు. ఇంకా మెడికల్ కాలేజీలో మెరుగైన సౌకర్యాలు కల్పించేందుకు అన్ని ఏర్పాట్లు చేస్తున్నామని వివరించారు. గ్యాస్ట్రో స్కోప్ స్కాన్ లేక ఇబ్బందులు పడుతున్నారని అడిగినప్పుడు అధునాతన సాంకేతిక పరిజ్ఞానంతో కూడిన స్కాన్‌ను తెప్పించేందుకు పూనుకుంటున్నామన్నారు.

అదేవిధంగా రిమ్స్‌లో న్యూరో సర్జన్ లేక ప్రమాదాల బారిన పడిన వారికి వైద్యం అందక ప్రాణాలు కోల్పోతున్నారని డీఎంఈ దృష్టికి విలేకరులు తీసుకెళ్లారు. న్యూరో సర్జన్‌ని నియమించేందుకు ప్రభుత్వానికి నివేదిక పంపుతానని, ప్రైవేటు పరంగానైనా వైద్యశాలలో అందుబాటులో ఉండేలా చర్యలు తీసుకుంటామన్నారు. పూర్తి సమాచారంతో ప్రభుత్వానికి నివేదిక సమర్పిస్తానని పేర్కొన్నారు. డీఎంఈ వెంట రిమ్స్ డైరెక్టర్ డాక్టర్ కె.వల్లీశ్వరి, సూపరింటెండెంట్ డాక్టర్ రాజేశ్వరరావు, ఆర్ఎంఓలు సి.టి.నాయక్, జివి.సుబ్బారావు, రిమ్స్ అభివృద్ధి కమిటీ చైర్మన్ డాక్టర్ సీతారామయ్య ఉన్నారు.

నేటి నుంచి బయోమెట్రిక్ యాప్ ఇన్‌స్టలేషన్

ఒంగోలు: డివిజన్ల వారీగా ఈనెల 29వ తేదీ నుంచి బయోమెట్రిక్ యంత్రాలకు సంబంధించి న్యూయాప్ ఇన్‌స్టలేషన్ చేస్తారని డీఈవో బి.విజయభాస్కర్ సోమవారం ఒక ప్రకటనలో తెలిపారు. 29న ఒంగోలు డివిజన్‌కు సంబంధించి స్థానిక సెయింట్ థెరెస్సా ఉన్నత పాఠశాలలో, 30న పర్చూరులోని ఎంఆర్‌సీ భవన్‌లో, 31న కందుకూరు జెడ్పీహెచ్‌ఎస్‌లో, సెప్టెంబర్ 1వ తేదీ మార్కాపురం జెడ్పీహెచ్‌ఎస్‌లో బయోమెట్రిక్ యంత్రాలను పంపిణీ చేసిన కంపెనీ ప్రతినిధులు ఇన్‌స్టలేషన్ చేస్తారని తెలిపారు. ఇందుకుగాను సంబంధిత పాఠశాలల ప్రధానోపాధ్యాయులు తప్పనిసరిగా బయోమెట్రిక్ యంత్రాన్ని, ట్యాబ్‌ను పూర్తి ఛార్జింగ్ అయిన తరువాత తీసుకురావాలని జిల్లా విద్యాశాఖ అధికారి బి.విజయభాస్కర్ సూచించారు.

కరువు రైతులకు ఇన్‌పుట్ సబ్సిడీ విడుదల

- 5,489 మంది రైతులకు రూ.3.31 కోట్లు విడుదల
- రైతుల ఖాతాలకు జమచేసే పనిలో వ్యవసాయ శాఖ నిమగ్నం

ఒంగోలు టూటౌన్: జిల్లాలోని 2016 ఖరీఫ్‌లో వర్షాభావం దెబ్బకు తీవ్రంగా నష్టపోయిన రైతులకు ఖరీఫ్ సీజన్ ప్రారంభంలో ఇన్‌పుట్ సబ్సిడీ కింద 84,112 మందికి రూ.72.18 కోట్లను ప్రభుత్వం విడుదల చేసింది. నగదును ఆయా రైతుల ఖాతాలకు వ్యవసాయశాఖ జమ చేసింది. అయితే అప్పట్లో కరువు మండలాలను ప్రభుత్వం మూడు విడతలుగా ప్రకటించింది. ఇప్పటికే రెండు విడతలుగా ప్రకటించిన కరువు మండలాల మొత్తం రైతులకు రెండు నెలల క్రితమే ఇన్‌పుట్ సబ్సిడీ మంజూరు చేసింది. మూడో విడతలో ప్రకటించిన కరువు మండలాల్లో పుల్లలచెరువు మండలం రైతులకు ఇన్‌పుట్ సబ్సిడీ రాకుండా ఆగిపోయింది. ప్రస్తుతం ప్రభుత్వం పుల్లలచెరువు మండల రైతులకు రూ.3,31,186,40 ఇన్‌పుట్ సబ్సిడీని విడుదల చేసినట్లు వ్యవసాయశాఖ జేడీ జె.మురళీకృష్ణ తెలిపారు. మొత్తం 5,489 మంది రైతులకు ఇన్‌పుట్ సబ్సిడీ మంజూరైందన్నారు. నగదును కలెక్టర్ అనుమతితో ఆయా రైతు ఖాతాలకు జమ చేసే పనిలో ఉన్నట్లు తెలిపారు. దీంతో 2016 ఖరీఫ్‌లో కరువు బారిన పడిన మొత్తం రైతులకు ఇన్‌పుట్ సబ్సిడీ ఇవ్వడం పూర్తయిందని చెప్పారు.

నేడు ఎంపీఈవోలకు శిక్షణ

ఒంగోలు టూటౌన్: వ్యవసాయశాఖలో ఒంగోలు వ్యవసాయ డివిజన్‌కు సంబంధించిన ఎంపీఈవోలకు మంగళవారం నుంచి మూడు రోజుల శిక్షణ కార్యక్రమం నిర్వహిస్తున్నట్లు ఏడీఏ వి. సుబాషిణి తెలిపారు. స్థానిక టీటీడీసీ (వెలుగు) శిక్షణా కేంద్రంలో ఎంపీఈవోలకు శిక్షణ ఏర్పాటు చేశారన్నారు. శిక్షణ అనంతరం క్షేత్రస్థాయి పర్యాటనకు అమరావతికి ఎంపీఈవోలను తీసుకెళ్తామన్నారు. అదే విధంగా స్థానిక ఒంగోలు వ్యవసాయ డివిజన్ కార్యాలయంలో మంగళవారం ఉదయం సీఆర్‌పీలతో సమీక్ష సమావేశం నిర్వహిస్తామని తెలిపారు.

సీపీఎస్ రద్దు కోరుతూ నేడు నిరసన

ఒంగోలు: కాంట్రిబ్యూటరీ పెన్షన్ స్కీమ్‌ను రద్దు చేయాలని కోరుతూ మంగళవారం ఉదయం 10 గంటలకు సీపీఎస్ రద్దు కోరుతూ నిరసన దీక్ష నిర్వహిస్తున్నట్లు ఎస్‌టీయూ జిల్లా అధ్యక్షుడు చల్లా శ్రీనివాసులు సోమవారం ఒక ప్రకటనలో తెలిపారు. దీక్ష స్థానిక ప్రకాశం భవనం వద్ద నిర్వహిస్తున్నామని, ఎస్‌టీయూ సభ్యులు, సీపీఎస్ ఉపాధ్యాయినీ ఉపాధ్యాయులు విరివిగా పాల్గొనాలని పిలుపునిచ్చారు.

స్కాలర్ షిప్‌ల దరఖాస్తులకు గడువు పొడిగింపు

ఒంగోలు టూటౌన్: 2017-18 విద్యా సంవత్సరంలో మైనార్టీ విద్యార్థుల నుంచి గవర్నమెంట్ ఆఫ్ ఇండియా ప్రీ మెట్రిక్, పోస్ట్ మెట్రిక్, మెరిట్ కం మీన్స్ స్కాలర్ షిప్‌ల కోసం ఆన్‌లైన్ దరఖాస్తులు చేసుకునేందుకు ఈనెల 30 వరకు గడువు పొడిగించినట్లు ఏపీ స్టేట్ మైనార్టీస్ ఫైనాన్స్ కార్పొరేషన్ కార్య నిర్వాహక సంచాలకుడు సయ్యద్ సిరాజుల్లా సోమవారం ఒక ప్రకటనలో తెలిపారు. వెబ్‌సైట్‌లో నమోదు చేసుకొని డౌన్‌లోడ్ చేసిన దరఖాస్తులకు అన్ని సర్టిఫికెట్లు జతపరిచి సంబంధిత స్కూల్ హెడ్ మాస్టర్ లేదా కళాశాల ప్రిన్సిపాల్‌కు అందజేయాలన్నారు. ఆన్‌లైన్‌లో దరఖాస్తు చేసుకునేందుకు ట్యూషన్ ఫీజు, అడ్మిషన్ ఫీజు రశీదు, విద్యార్థి ఫొటో, తెల్లరేషన్ కార్డు లేదా తల్లిదండ్రుల సంవత్సర ఆదాయ ధ్రువీకరణ పత్రం, కమ్యూనిటీ, స్కూల్ వెరిఫికేషన్ ఫారం, విద్యార్థి ఆధార్ కార్డు, గత తరగతి మార్కుల జాబితా, బ్యాంకు ఖాతా తీసుకొని ఆన్‌లైన్‌లో దరఖాస్తు చేసుకోవాలని సూచించారు.

30న కేంద్ర సమాచార కమిషనర్ రాక

ఒంగోలు టౌన్: కేంద్ర సమాచార కమిషనర్ ఎం శ్రీధర్ ఆచార్యులు ఈ నెల 30వ తేదీ ఒంగోలు వస్తున్నారు. ఉదయం 10.30 గంటలకు స్థానిక రంగా భవన్‌లో జరిగే సదస్సులో ఆయన ముఖ్య వక్తగా పాల్గొని ప్రసంగించనున్నారు. సాయంత్రం 4 గంటలకు రోడ్డు మార్గంలో విజయవాడ బయలుదేరి వెళతారు.

బ్యాక్‌లాగ్ పోస్టుల మెరిట్‌జాబితా ప్రకటించాలి

ఒంగోలు టౌన్: జిల్లాలో దివ్యాంగులకు సంబంధించిన బ్యాక్‌లాగ్ పోస్టుల మెరిట్ జాబితాను ప్రకటించాలని పలువురు అంధులు సోమవారం కలెక్టర్‌ను కలిసి వినతిపత్రం సమర్పించారు. బ్యాక్‌లాగ్ వేకెన్సీ రోస్టర్ రీ వెరిఫికేషన్ గురించి టాస్క్ ఫోర్స్ కమిటీ ద్వారా వెరిఫికేషన్ చేయించాలని కోరారు.

ఆరోపణలను పూర్తిగా ఖండిస్తున్నా

ఒంగోలు: జిల్లా సహకార కేంద్రబ్యాంకు అధ్యక్ష పదవికి రాజీనామా చేసి ఆ ప్రతులను సహకార శాఖామంత్రికి పంపిస్తూ ఈదర మోహన్‌బాబు తనపైన చేసిన ఆరోపణలను ఖతీవ్రంగా ఖండిస్తున్నామని మార్కాపురం డీఆర్ పి.రాజశేఖర్ మంగళవారం ఒక ప్రకటనలో పేర్కొన్నారు. బ్యాంకు చైర్మన్ హోదాలో ఆరోపణలు చేయడం సరికాదన్నారు.

ఘనంగా వీహెచ్‌పీఎస్ ఆవిర్భావ దినోత్సవం

ఒంగోలు సబర్బన్: వికలాంగుల హక్కుల పోరాట సమితి ఆవిర్భావ దినోత్సవాన్ని ఘనంగా నిర్వహించారు. పోరాట సమితి నగర అధ్యక్షుడు కోటేశ్వరరావు ఆధ్వర్యంలో స్థానిక కార్యాలయం వద్ద జెండాను ఎమ్మార్పీఎస్ అధికార ప్రతినిధి ఆనంద్ మాదిగ ఎగురవేశారు. నగరంలో త్రిచక్ర వాహనాలతో ర్యాలీ నిర్వహించారు. ఆనాల సురేష్, షేక్ సలాం, జొన్నా బాలాజీ, జాజుల శ్రీనివాసరావు, కోటేశ్వరరావు పాల్గొన్నారు.

సెంట్రల్ బ్యాంక్ ఆఫ్ ఇండియా

ఒంగోలు బ్రాంచి

ట్రంక్ రోడ్, ఒంగోలు - 523 001, ఫోన్. 0859-233156, 8886999550

SARFAESI చట్టం, 2002 క్రింద ఇ-వేలం ప్రకటన

ఋణగ్రహీతలు మరియు హామీదారు బ్యాంకువారికి బకాయిసొమ్మును తిరిగి చెల్లించుటలో విఫలమైనారు. వడ్డీ మరియు తదనంతర ఖర్చులను చెల్లించవలసినదిగా సెంట్రల్ బ్యాంక్ ఆఫ్ ఇండియా, అధీకృత అధికారి **SARFAESI** చట్టం సెక్షన్ 13(2) క్రింద తేది. 03-08-2016 నాటికి 49,47,512/- (నలభై తొమ్మిది లక్షల నలభై ఏడువేల ఐదువందల పన్నెండు రూపాయలు) చెల్లించవలసినదిగా తేది. 03-08-2016 న డిమాండ్ నోటీసు జారిచేసినారు మరియు సెక్షన్ 13(4) క్రింద ది. 18-10-2016 స్వాధీనత తీసుకున్నారు. ఇప్పుడు సెంట్రల్ బ్యాంక్ ఆఫ్ ఇండియా, అధీకృత అధికారి వారు ఈ దిగువ తనఖా ఉంచిన ఆస్తులను**SARFAESI** చట్టం సెక్షన్ 13 యొక్క సబ్ సెక్షన్ (4) మరియు (12) మరియు సెక్యూరిటీ ఇంటరెస్ట్ (ఎన్‌ఫోర్స్‌మెంట్) రూల్స్ 2002 యొక్క రూల్స్ 8 మరియు 9 క్రింద ఈ వేలము ద్వారా ఎక్కడఉన్నది అక్కడనే మరియు రీకోర్సు లేకుండా అమ్మకము నిర్వహించుటకు నిర్ణయించడమైనది.

ఋణగ్రహీత / హామీదారు / తనఖాదారుని యొక్క పేరు

ఋణగ్రహీతలు : (1) ఉప్పుటూరి వెంకటేశ్వర్లు, తండ్రి: చిన్నయ్య, డోర్ నెం. 17-1-11/1, ప్రశాంతి నగర్, పాములు రోడ్, టుబాకో బోర్డ్ దగ్గర, కందుకూరు మున్సిపాలిటీ, ప్రకాశం జిల్లా-523105, (2) ఉప్పుటూరి ధనలక్ష్మి, భర్త : యు. వెంకటేశ్వర్లు, డోర్ నెం. 17-1-11/1, (జి.వి.ఆర్. నగర్) ప్రశాంతి నగర్, పాములురోడ్, టుబాకో బోర్డ్ దగ్గర, కందుకూరు మున్సిపాలిటీ, ప్రకాశం జిల్లా-523105,
హామీదారులు : గోనుగుంట శ్రీనివాసరావు తండ్రి: జి. నాగేశ్వరరావు, డోర్ నెం. 17-1-11/1, ప్రశాంతి నగర్, పాములు రోడ్, నియర్ టుబాకో బోర్డ్, కందుకూరు మున్సిపాలిటీ, ప్రకాశం జిల్లా-523105,

ఎకౌంట్ నెం : 3121665059 యొక్క బకాయి ది. 24-8-2017 నాటికి బకాయి **రూ. 52,51,422/-** (యాభై రెండు లక్షల యాభై ఒక్కవెయ్యి నాలుగువందల ఇరువైరెండు రూపాయలు) మరియు తదనంతర వడ్డీ ఖర్చులు, ఛార్జీలు చెల్లించవలసియున్నది. తనఖావుంచబడిన ఆస్తుల యొక్క వివరములు

షెడ్యూల్ ప్రోపర్టి : ఆంధ్రప్రదేశ్, ప్రకాశం జిల్లా, కందుకూరు టౌన్&మునిసిపాలిటి, టుబాకోబోర్డ్ దగ్గర, పాములు రోడ్, ప్రశాంత్‌నగర్ దగ్గర, 2420 చ॥గజాల విస్తీర్ణము గల భూమి లేక 0.50 సెంట్లు అవిభాజ్యపు ఆస్తి ఎ.2.91 శ్రీమతి ఉప్పుటూరి ధనలక్ష్మి గారికి చెందిన ఆస్తికి హద్దులు. తూర్పు:మిరియం అంజయ్య భూమి&కొంత డొంక, పడమర: గుర్రం రోశయ్య, ఉప్పుటూరి వెంకటరమణయ్య యొక్క స్థలం, ఉత్తరం : ఉప్పుటూరి వెంకటేశ్వర్లు, ఇతరుల స్థలం, దక్షిణం : సోంపల్లి లక్ష్మీదేవి & మిరియం అంజయ్య కొంత భూమి.

రిజర్వు ధర	EMD	ధరావత్తు మరియు దస్తావేజు సమర్పణకు ఆఖరు తేది మరియు సమయం	బిడ్ పెంపుదల మొత్తం	ఆస్తి తనిఖీ తేది మరియు సమయం
రూ. 79,26,500/-	రూ. 7,92,650/-	26-09-2017 సాయంత్రం గం. 5 ల వరకు	రూ.25,000/-	అన్ని పనిదినములలో 22-9-2017 వరకు
వేలం తేది మరియు సమయం	ది. **29.09.2017** ఉ॥ **10.30** గం॥ల నుండి **11.30** గం॥ల వరకు వేలము ముగియటానికి ఆఖరు 5 ని॥లలో బిడ్ చేయబడిన ప్రతి సారి 5 ని॥ల చప్పున ఇ-వేలము ముగింపు సమయం పొడిగించబడుతుంది. వేలమును అధీకృత అధికారి ఇ-ఆక్షన్ ప్లాట్‌ఫాం ద్వారా వెబ్ పోర్టల్ **https://centralbank.auctiontiger.net** ద్వారా జరుపబడును.			

చెల్లింపు పద్ధతి : ఖాతా నెం. 3499319415, ఖాతా పేరు. బ్యాంక్ ఇ-వేలం, **IFSC** కోడ్. **CBIN0280840** తో సదరు ఖాతా నెం.కు **RTGS/NEFT** ఫండ్స్ ట్రాన్స్‌ఫర్ ద్వారా చెల్లించవలెను. ఇయండి మొత్తమును చెక్కులు/డిమాండ్ డ్రాఫ్టు అంగీకరించబడవు.

1. నియమ నిబంధనలు : "ఎలా ఉన్నది అలా మరియు అక్కడ ఏది ఉంటే అది ప్రాతిపదిత" మరియు నో కంప్లైంట్ నిబంధనలతో ఇ-వేలము నిర్వహించబడును.

2. ఆసక్తిగల బిడ్డర్లు, వేలం అమ్మకం, వేలం ధరకాస్తు ఫారం బిడ్‌లు దాఖలు చేసే విధానం బిడ్‌లు దాఖలు చేయుటకు ముందు చేయవలిసిన పనులు ఇ-వేలం అమ్మకంలో పాల్గొనటానికి, వేలం అమ్మకం పూర్తయిన తరువాత చేయవలసిన పనులు తదితర వివరములు, వేలం షరతులు, నియ నిబంధనలకోసం **https://centralbank.auctiontiger.net** ను సందర్శించగలరు.

3. వేలంలో పాల్గొనదలిచిన బిడ్డర్లు ముందుగా ఇ-వేలం కోసం యూజర్ ఐడి, పాస్‌వర్డ్ కలిగివుండాలి. ఇ-వేలంలో పాల్గొనుట కొరకు సర్వీస్ ప్రొవైడర్‌లు ఇ-ప్రొక్యూర్‌మెంట్ టెక్నాలజీస్ లిమిటెడ్, ఎ-201/208, వాల్‌స్ట్రీట్-11, ఓరియంటల్ క్లబ్ ఎదురుగా, గుజరాత్ కాలేజి దగ్గర, ఎల్లీస్ బ్రిడ్జి, అహ్మదాబాద్-380006, ఫోన్ నెం. 91-079-40230816/17/819, ఇ-మెయిల్ **support@auctiontiger.net** నుండి యూజర్ ఐడి, పాస్‌వర్డ్ పొందవలెను. ఇ-వేలంకు సంబంధించిన అన్ని నియమాలు, షరతులు పాటించిన, నిర్దేశిత ధరావత్తు సొమ్ము డిపాజిట్ చేసిన బిడ్డర్లకు మాత్రమే యూజర్ ఐడి, పాస్‌వర్డ్‌లు కేటాయించడం జరుగుతుంది. ఆసక్తి గల బిడ్డర్లు లాగిన్ ఐడి మరియు పాస్‌వర్డ్ క్రియేట్‌చేయుటకు, డేటా అప్‌లోడ్ చేయటానికి బిడ్‌లు సమర్పించుటకు మరియు ఇ-వేలం గురించి శిక్షణ పొందుటకు ఇబిడ్ ప్రక్రియ గురించి తెలుసుకునేందుకు సర్వీస్ ప్రొవైడర్ ఇ-ప్రొక్యూర్‌మెంట్ టెక్నాలజీస్ లిమిటెడ్. హెల్ప్‌లైన్ నెం. 079-40230813/814/815/816/817/818/819 హెల్ప్‌లైన్ **ap@auctiontiger.net** లేక 800861766 నుండి ఉచితముగా సహాయం పొందవచ్చును.

4. పైన తెలిపిన ఋణగ్రహీతలు & హామీదారులకు ఇందుమూలముగా తెలియజేయనది ఏమనగా సదరు బకాయి మొత్తం దానిపై కాంట్రాక్ట్ రేటు ప్రకారం వడ్డీ & అయిన ఖర్చులు & ఛార్జీలు ఈ నోటీసు ప్రచురణ తేది నుండి 30 రోజులలోగా చెల్లించవలెను. విఫలమైనచో ఇచ్చట తెలిపినట్లుగా అమ్మకం నిర్వహించబడును మరియు మిగిలిన రావలసిన సొమ్మును వడ్డీ, ఖర్చులతో రాబట్టుకొనబడును.

గమనిక : ఔత్సాహిక బిడ్డర్లు ఆస్తి యొక్క వివరములను ధృవపరుచుకొనుటకు మరియు ఆస్తిని తనిఖీ చేసుకొనుటకు ఛీఫ్ మేనేజర్, ఒంగోలు బ్రాంచ్ వారిని మొబైల్ నెం. **+91-8886999550** ఫోన్ నెం. 0859-233156, మెయిల్ ఐడి **bmvija0840@centralbank.co.in** మరియు ఛీఫ్ మేనేజర్, రికవరీ డిపార్ట్‌మెంట్, రీజనల్ ఆఫీస్ విజయవాడ వారి మొబైల్ నెం. **+91 - 9703670888,** ఫోన్ : **0866-2470096** గారిని సంప్రదించగలరు.

తేది : 24-08-2017 — అధీకృత అధికారి
స్థలం : విజయవాడ — సెంట్రల్ బ్యాంక్ ఆఫ్ ఇండియా.

సెంట్రల్ బ్యాంక్ ఆఫ్ ఇండియా

ఒంగోలు బ్రాంచి

ట్రంక్ రోడ్, ఒంగోలు - 523 001, ఫోన్. 0859-233156, 8886999550

SARFAESI చట్టం, 2002 క్రింద ఇ-వేలం ప్రకటన

ఋణగ్రహీతలు మరియు హామీదారు బ్యాంకువారికి బకాయిసొమ్మును తిరిగి చెల్లించుటలో విఫలమైనారు. వడ్డీ మరియు తదనంతర ఖర్చులను చెల్లించవలసినదిగా సెంట్రల్ బ్యాంక్ ఆఫ్ ఇండియా, అధీకృత అధికారి **SARFAESI** చట్టం సెక్షన్ 13(2) క్రింద తేది. 12-5-2017 నాటికి 43,10,151/- (నలభై మూడు లక్షల పదివేల నూట యాభై ఒక్క రుపాయి) చెల్లించవలసినదిగా తేది. 12-05-2017 న డిమాండ్ నోటీసు జారిచేసినారు మరియు సెక్షన్ 13(4) క్రింద ది. 14-07-2017 స్వాధీనత తీసుకున్నారు. ఇప్పుడు సెంట్రల్ బ్యాంక్ ఆఫ్ ఇండియా, అధీకృత అధికారి వారు ఈ దిగువ తనఖా ఉంచిన ఆస్తులను**SARFAESI** చట్టం సెక్షన్ 13 యొక్క సబ్ సెక్షన్ (4) మరియు (12) మరియు సెక్యూరిటీ ఇంటరెస్ట్ (ఎన్‌ఫోర్స్‌మెంట్) రూల్స్ 2002 యొక్క రూల్స్ 8 మరియు 9 క్రింద ఈ వేలము ద్వారా ఎక్కడఉన్నది అక్కడనే మరియు రీకోర్సు లేకుండా అమ్మకము నిర్వహించుటకు నిర్ణయించడమైనది.

ఋణగ్రహీత / హామీదారు / తనఖాదారుని యొక్క పేరు

ఋణగ్రహీతలు : (1) ఉప్పుటూరి ధనలక్ష్మి, భర్త : యు. వెంకటేశ్వర్లు, డోర్ నెం. 17-1-11/1, (జి.వి.ఆర్. నగర్) ప్రశాంతి నగర్, పాములురోడ్, టుబాకో బోర్డ్ దగ్గర, కందుకూరు మున్సిపాలిటి, ప్రకాశం జిల్లా-523105, (2) ఉప్పుటూరి వెంకటేశ్వర్లు, తండ్రి: చిన్నయ్య, డోర్ నెం. 17-1-11/1, ప్రశాంతి నగర్, పాములు రోడ్, టుబాకో బోర్డ్ దగ్గర, కందుకూరు మున్సిపాలిటి, ప్రకాశం జిల్లా-523105,
హామీదారులు : గోనుగుంట శ్రీనివాసరావు తండ్రి: జి. నాగేశ్వరరావు, డోర్ నెం. 17-1-11/1, ప్రశాంతి నగర్, పాములు రోడ్, నియర్ టుబాకో బోర్డ్, కందుకూరు మున్సిపాలిటి, ప్రకాశం జిల్లా-523105, (2) శ్రీమతి గోనుగుంట సుశీల, భర్త : జి. నాగేశ్వరరావు, డోర్ నెం. 17-1-11/1, ప్రశాంతి నగర్, పాములు రోడ్, టుబాకో బోర్డ్ దగ్గర, కందుకూరు మున్సిపాలిటి, ప్రకాశం జిల్లా-523105,
ఎకౌంట్ నెం:3121648227, యొక్క బకాయి ది. 24-8-2017 నాటికి బకాయి **రూ. 44,86,031/-** (నలభై నాలుగు లక్షల ఎనభై ఆరువేల ముప్పై ఒక్క రుపాయి) మరియు తదనంతర వడ్డీ ఖర్చులు, ఛార్జీలు చెల్లించవలసియున్నది.

తనఖావుంచబడిన ఆస్తుల యొక్క వివరములు

షెడ్యూల్ ప్రోపర్టి : ఆంధ్రప్రదేశ్, ప్రకాశం జిల్లా, కందుకూరు టౌన్&మునిసిపాలిటి, టుబాకోబోర్డ్ దగ్గర, పాములు రోడ్, ప్రశాంత్‌నగర్ దగ్గర, 1887.6 చ॥గజాల విస్తీర్ణము గల భూమి లేక 0.39 సెంట్లు అవిభాజ్యపు ఆస్తి 78 సెంట్లు, శ్రీమతి ఉప్పుటూరి ధనలక్ష్మి గారికి చెందిన ఆస్తికి హద్దులు. తూర్పు:ఉప్పుటూరి వెంకటేశ్వర్లు స్థలం & 27 లింకుల డొంక, పడమర: గుర్రం రోశయ్య, ఉప్పుటూరి వెంకటరమణయ్య యొక్క స్థలం, ఉత్తరం : ఉప్పుటూరి వెంకటేశ్వర్లు స్థలం & యు. అంజయ్య కొంత స్థలం, దక్షిణం : సోంపల్లి లక్ష్మీదేవి & మిరియం అంజయ్య కొంత భూమి.

రిజర్వు ధర	EMD	ధరావత్తు మరియు దస్తావేజు సమర్పణకు ఆఖరు తేది మరియు సమయం	బిడ్ పెంపుదల మొత్తం	ఆస్తి తనిఖీ తేది మరియు సమయం
రూ. 53,31,500/-	రూ. 5,33,150/-	26-09-2017 సాయంత్రం గం. 5 ల వరకు	రూ.25,000/-	అన్ని పనిదినములలో 22-9-2017 వరకు
వేలం తేది మరియు సమయం	ది. **29.09.2017** ఉ॥ **10.30** గం॥ల నుండి **11.30** గం॥ల వరకు వేలము ముగియటానికి ఆఖరు 5 ని॥లలో బిడ్ చేయబడిన ప్రతి సారి 5 ని॥ల చప్పున ఇ-వేలము ముగింపు సమయం పొడిగించబడుతుంది. వేలమును అధీకృత అధికారి ఇ-ఆక్షన్ ప్లాట్‌ఫాం ద్వారా వెబ్ పోర్టల్ **https://centralbank.auctiontiger.net** ద్వారా జరుపబడును.			

చెల్లింపు పద్ధతి : ఖాతా నెం. 3499319415, ఖాతా పేరు. బ్యాంక్ ఇ-వేలం, **IFSC** కోడ్. **CBIN0280840** తో సదరు ఖాతా నెం.కు **RTGS/NEFT** ఫండ్స్ ట్రాన్స్‌ఫర్ ద్వారా చెల్లించవలెను. ఇయండి మొత్తమును చెక్కులు/డిమాండ్ డ్రాఫ్టు అంగీకరించబడవు.

1. నియమ నిబంధనలు : "ఎలా ఉన్నది అలా మరియు అక్కడ ఏది ఉంటే అది ప్రాతిపదిత" మరియు నో కంప్లైంట్ నిబంధనలతో ఇ-వేలము నిర్వహించబడును.

2. ఆసక్తిగల బిడ్డర్లు, వేలం అమ్మకం, వేలం ధరకాస్తు ఫారం బిడ్‌లు దాఖలు చేసే విధానం బిడ్‌లు దాఖలు చేయుటకు ముందు చేయవలిసిన పనులు ఇ-వేలం అమ్మకంలో పాల్గొనటానికి, వేలం అమ్మకం పూర్తయిన తరువాత చేయవలసిన పనులు తదితర వివరములు, వేలం షరతులు, నియ నిబంధనలకోసం **https://centralbank.auctiontiger.net** ను సందర్శించగలరు.

3. వేలంలో పాల్గొనదలిచిన బిడ్డర్లు ముందుగా ఇ-వేలం కోసం యూజర్ ఐడి, పాస్‌వర్డ్ కలిగివుండాలి. ఇ-వేలంలో పాల్గొనుట కొరకు సర్వీస్ ప్రొవైడర్‌లు ఇ-ప్రొక్యూర్‌మెంట్ టెక్నాలజీస్ లిమిటెడ్, ఎ-201/208, వాల్‌స్ట్రీట్-11, ఓరియంటల్ క్లబ్ ఎదురుగా, గుజరాత్ కాలేజి దగ్గర, ఎల్లీస్ బ్రిడ్జి, అహ్మదాబాద్-380006, ఫోన్ నెం. 91-079-40230816/17/819, ఇ-మెయిల్ **support@auctiontiger.net** నుండి యూజర్ ఐడి, పాస్‌వర్డ్ పొందవలెను. ఇ-వేలంకు సంబంధించిన అన్ని నియమాలు, షరతులు పాటించిన, నిర్దేశిత ధరావత్తు సొమ్ము డిపాజిట్ చేసిన బిడ్డర్లకు మాత్రమే యూజర్ ఐడి, పాస్‌వర్డ్‌లు కేటాయించడం జరుగుతుంది. ఆసక్తి గల బిడ్డర్లు లాగిన్ ఐడి మరియు పాస్‌వర్డ్ క్రియేట్‌చేయుటకు, డేటా అప్‌లోడ్ చేయటానికి బిడ్‌లు సమర్పించుటకు మరియు ఇ-వేలం గురించి శిక్షణ పొందుటకు ఇబిడ్ ప్రక్రియ గురించి తెలుసుకునేందుకు సర్వీస్ ప్రొవైడర్ ఇ-ప్రొక్యూర్‌మెంట్ టెక్నాలజీస్ లిమిటెడ్. హెల్ప్‌లైన్ నెం. 079-40230813/814/815/816/817/818/819 హెల్ప్‌లైన్ **ap@auctiontiger.net** లేక 800861766 నుండి ఉచితముగా సహాయం పొందవచ్చును.

4. పైన తెలిపిన ఋణగ్రహీతలు & హామీదారులకు ఇందుమూలముగా తెలియజేయనది ఏమనగా సదరు బకాయి మొత్తం దానిపై కాంట్రాక్ట్ రేటు ప్రకారం వడ్డీ & అయిన ఖర్చులు & ఛార్జీలు ఈ నోటీసు ప్రచురణ తేది నుండి 30 రోజులలోగా చెల్లించవలెను. విఫలమైనచో ఇచ్చట తెలిపినట్లుగా అమ్మకం నిర్వహించబడును మరియు మిగిలిన రావలసిన సొమ్మును వడ్డీ, ఖర్చులతో రాబట్టుకొనబడును.

గమనిక : ఔత్సాహిక బిడ్డర్లు ఆస్తి యొక్క వివరములను ధృవపరుచుకొనుటకు మరియు ఆస్తిని తనిఖీ చేసుకొనుటకు ఛీఫ్ మేనేజర్, ఒంగోలు బ్రాంచ్ వారిని మొబైల్ నెం. **+91-8886999550** ఫోన్ నెం. 0859-233156, మెయిల్ ఐడి **bmvija0840@centralbank.co.in** మరియు ఛీఫ్ మేనేజర్, రికవరీ డిపార్ట్‌మెంట్, రీజనల్ ఆఫీస్ విజయవాడ వారి మొబైల్ నెం. **+91 - 9703670888,** ఫోన్ : **0866-2470096** గారిని సంప్రదించగలరు.

తేది : 24-08-2017 — అధీకృత అధికారి
స్థలం : విజయవాడ — సెంట్రల్ బ్యాంక్ ఆఫ్ ఇండియా.

స్టెతస్కోప్‌లో శబ్దం పెద్దగా వినిపించడానికి కారణం?



డా. శెట్టెం ఆంజనేయులు
సబ్జెక్టు నిపుణులు

జనరల్ స్టడీస్
ఫిజిక్స్
ప్రత్యేకం



మాదిరి ప్రశ్నలు

1. ఆల్‌ఫ్రెడ్ నోబెల్ కింది వాటిలో ఏ ఆవిష్కరణలో భాగస్వామి?
   1) కాస్మిక్ కిరణాలు 2) డైనమైట్
   3) డైనమో 4) పెన్సిలిన్
2. భూ స్థిరమైన ఉపగ్రహ పరిభ్రమణ కాలం ఎంత?
   1) 365 రోజులు 2) 30 రోజులు
   3) ఒక రోజు 4) 12 గంటలు
3. 'గ్రీన్ హౌస్ ప్రభావం' ఏర్పడటానికి కారణం?
   1) కింది వాతావరణం చల్లబడటం
   2) ఉపరితల వాతావరణం వేడెక్కడం
   3) ఉపరితల వాతావరణం చల్లబడటం
   4) కింది వాతావరణం వేడెక్కడం
4. జడత్వం ఏ భౌతికరాశి ధర్మం?
   1) బలం 2) గాఢత
   3) ద్రవ్యరాశి 4) ఘనపరిమాణం
5. కణాల వ్యవస్థపై బాహ్య బలాలు పనిచేయకపోతే, ఆ వ్యవస్థ ద్రవ్యరాశి కేంద్రం..?
   1) పెరుగుతుంది 2) తగ్గుతుంది
   3) శూన్యంగా ఉంటుంది
   4) స్థిరంగా ఉంటుంది
6. కంప్యూటర్లలోని సమాకలన(integrated circuit) వలయాల్లో ఉపయోగించే మూలకం ఏది?
   1) ఇనుము 2) మెగ్నీషియం
   3) అల్యూమినియం 4) సిలికాన్
7. 'దృశా తంతువులు' (Optical fiberes) కింది వాటిలో ఏ సూత్రంతో పనిచేస్తాయి?
   1) వక్రీభవనం
   2) సంపూర్ణాంతర పరావర్తనం
   3) వికిరణం 4) వివర్తనం
8. 'కాస్మాలజీ' దేనికి సంబంధించిన అధ్యయనం?
   1) చర్మ సౌందర్య సాధన ద్రవ్యాలు
   2) విశ్వం 3) నేరం
   4) రాత ప్రతులు
9. ఘర్షణ..?
   1) గతి త్వరణాన్ని పెంచుతుంది
   2) కదిలే సమూహాన్ని పూర్తిగా ఆపుతుంది
   3) గతి వేగాన్ని తగ్గిస్తుంది
   4) గతిపై ఎలాంటి ప్రభావం చూపదు
10. ఒక ఖగోళ శాస్త్రవేత్త చంద్రుడిపై నుంచి ఆకాశాన్ని చూస్తే అది ఏ రంగులో కనిపిస్తుంది?
    1) ఎరుపు 2) నలుపు
    3) నీలం 4) తెలుపు
11. 'డయోడ్'(Diode) ఉపయోగం ఏమిటి?
    1) ధన ఆవేశాన్ని రుణావేశంగా మారుస్తుంది
    2) విద్యుద్విశ్లేషణకు (Electrolysis)
    3) ఏకాంతర విద్యుత్‌ను (AC)ను ఏకముఖ విద్యుత్‌గా (DC) మారుస్తుంది
    4) విద్యుత్ ఉత్పత్తి చేయడానికి
12. 'న్యూక్లియర్ బాంబ్'లో ట్రిగ్గర్‌గా ఉపయోగించేది ఏది?
    1) క్రిట్రాన్ 2) MOSFET
    3) ఘనస్థితి రిలే 4) సాలినాయిడ్
13. వజ్రం దేని రూపాంతరం?
    1) సిలికాన్ 2) కార్బన్
    3) హైడ్రోజన్ 4) సోడియం
14. శిలలు, ఖనిజాల్లో ఎక్కువ భాగం ఉండే మూలకం ఏది?
    1) ఇనుము 2) కార్బన్
    3) సిలికాన్ 4) సోడియం
15. కండరాల నొప్పులు, పక్షవాతం వ్యాధుల చికిత్సలో ఉపయోగించే వికిరణం?
    1) అతినీలలోహిత కిరణాలు
    2) మైక్రో తరంగాలు
    3) పరారుణ వికిరణం
    4) రేడియో పౌనఃపున్య వికిరణాలు
16. డయాలిసిస్, రక్త మార్పిడికి ఉపయోగించే నాళికలను ఏ పదార్థంతో చేస్తారు?
    1) పాలి ఇథిలిన్ 2) పాలి సిలికాన్
    3) పాలి వినైల్ క్లోరైడ్
    4) పాలి బ్యుటెన్
17. 'గన్ కాటన్'గా పిలిచే శక్తిమంతమైన విస్ఫోటనకారి ఏది?
    1) పొటాషియం క్లోరైడ్
    2) సెల్యులోజ్ నైట్రేట్
    3) పొటాషియం నైట్రేట్
    4) సెల్యులోజ్ అసిటేట్
18. బావి నుంచి నీటి బకెట్‌ను తీస్తున్నప్పుడు, బకెట్ గురించి ఏం అనుకుంటాం?
    1) నీటి పై భాగంలో బకెట్ తేలికగా ఉన్నట్లు
    2) నీటి పై భాగంలో బకెట్ బరువుగా ఉన్నట్లు
    3) నీటి నుంచి బయటకు వస్తున్నప్పుడు సాంద్రత తగ్గినట్లు
    4) నీటి నుంచి బయటకు వస్తున్నప్పుడు ద్రవ్యరాశి పెరిగినట్లు
19. 'గాలిలో ఎగురుతున్న పక్షి' న్యూటన్ ఎన్నో సూత్రానికి ఉదాహరణ?
    1) 1 2) 2 3) 3 4) 2, 3
20. ఆటోమొబైల్స్‌లో హైడ్రాలిక్ బ్రేక్‌లు వేసే విధానం దేని ప్రత్యక్ష అనువర్తనం?
    1) బెర్నొల్లీ సిద్ధాతం
    2) టోరిసెల్లియన్ సిద్ధాంతం
    3) పాస్కల్ సూత్రం
    4) ఆర్కిమెడిస్ సూత్రం
21. సోనోగ్రఫీలో ఉపయోగించే తరంగాలు?
    1) మైక్రో తరంగాలు
    2) పరారుణ తరంగాలు
    3) శబ్ద తరంగాలు
    4) అతిధ్వని తరంగాలు
22. డాక్టర్ స్టెతస్కోప్‌లో శబ్దం పెద్దగా వినిపించడానికి కారణం?
    1) అనునాద శబ్దం
    2) సంపోషక వ్యతికరణం
    3) తరంగాల అధ్యారోపణ సిద్ధాంతం
    4) శబ్ద పరావర్తనం
23. ఎరుపు గాజు పలక నుంచి ఒక పుస్తకం అట్టను చూసినప్పుడు అది ఎరుపుగా కనిపిస్తే, వాస్తవానికి దాని రంగు?
    1) ఎరుపు 2) తెలుపు
    3) ఆకుపచ్చ 4) ఎరుపు లేదా తెలుపు
24. రేడియో ద్వారా మనం వింటున్న తరంగాలు ఏవి?
    1) అనుదైర్ఘ్య తరంగాలు
    2) తిర్యక్ తరంగాలు 3) స్థిర తరంగాలు
    4) అనుదైర్ఘ్య, పురోగామి తరంగాలు

సమాధానాలు

1) 2	2) 3	3) 4	4) 3	5) 4
6) 4	7) 2	8) 2	9) 3	10) 2
11) 3	12) 1	13) 2	14) 3	15) 3
16) 2	17) 2	18) 2	19) 3	20) 3
21) 4	22) 4	23) 4	24) 4	

Use Euclid's division algorithm to find..



యార్లగడ్డ వనంరాజు
స్కూల్ అసిస్టెంట్, జీహెచ్ఎస్,
నందికొట్కూరు

పదో
తరగతి
మ్యాథమెటిక్స్ (ఇం.మీ.)
ప్రత్యేకం

Real Numbers

Euclid's Divisadfion Lemma

Let 'a' and 'b' any two positive integers. Then there exist two unique whole numbers q, r such that

$a = bq + r, o \leq r \leq b$

Here 'a' is called the dividend, b is called the divisor, q is called the quotient, r is called the remainder.

Alternatively

Dividend = Divisor × Quotient + Remainder

1. Use Euclid's division algorithm to find the HCF of 135, 225.

Sol: Given numbers are 135, 225.

Start with the larger integer, that is 225.

Apply the division lemma to 225, 135, $225 = 135 \times 1 + 90$

Since the remainder $90 \neq 0$, we apply the division lemma to 135 and 90, to get $135 = 90 \times 1 + 45$

We consider the new divisor 90, the new remainder 45, apply the division lemma to get $90 = 45 \times 2 + 0$

The remainder has now become zero, so our procedure stops.

Since the divisor at this stage is 45.

∴ The HCF of 225, 135 is 45.

2. Use Euclid's division lemma to show that the square of any positive integer is of the form 3m or 3m+1 for some integer m.

Sol: Let 'a' be any positive integer. We apply the division lemma with a, b= 3

Since $o \leq r < 3$, the possible remainders are 0, 1, 2. i.e. 'a' can be 3p or 3p+1 or 3p+2, where 'p' is the quotient. Now$(3p)^2 = 9p^2 = 3(3p^2)$

Which can be written in the form 3m

Again $(3p+1)^2 = 9p^2 + 6p+1 = 3(3p^2+2p)+1$

Which can be written in the form 3m+1.

Lastly $(3p+2)^2 = 9p^2 + 12p + 4$

$= (9p^2 + 12p + 3) + 1$

$= 3(3p^2 + 4p + 1) + 1$

Which can be written in the form 3m+1.

∴ The square of any positive integer is either of the form 3m or 3m+1 for some integer m.

Model Problems

- Use Euclid's division algorithm to find the HCF of 1651, 2032.
- Show that any positive odd integer is of the form 4q+1 or 4q+3, where q is some integer.
- Use Euclid's division lemma to show that the cube of any positive integer is of the form 9m, 9m+1 or 9m+8.
- Using Euclid's division algorithm find whether the pair of numbers 847, 2160 are coprime or not.

The Fundamental Theorem of Arithmetic

Every composite number can be expressed (Factored) as a product of primes, this factorization is unique, apart from the order in which the prime factors occur.

In general, given a composite number x, we factorize it as $x = p_1p_2...p_n$, where $p_1, p_2, ... p_n$ are primes and written in ascending order. i.e. $p_1 \leq p_2 \leq ... \leq p_n$

Ex: $156 = 2 \times 2 \times 3 \times 13$

$= 2^2 \times 3^1 \times 13^1$

$3825 = 3 \times 3 \times 5 \times 5 \times 17$

$= 3^2 \times 5^2 \times 17$

1. Express each of the following number as a product of its prime factors.

i) 5005 ii) 7429 *(Communication)*

Sol: i) $5005 = 5 \times 7 \times 11 \times 13$

ii) $7429 = 17 \times 19 \times 23$

2. Check whether 6^n can end with the digit '0' for any natural numbers n. *(Reasoning proof)*

Sol: n is any natural number.

If n = 1, then $6^n = 6^1 = 6$


If n = 2, then $6^n = 6^2 = 36$

If n = 3, then $6^n = 6^3 = 216$ ....

From the above, we can say that 6^n can be end with 6 only.

∴ For any natural number n, 6n cannot end with the digit '0'.

3. Find the value of x, y, z in the given factor tree



(Visualization & Representation)

Sol: From the factor tree.

$z = 5 \times 7 = 35$

$y = 2 \times z = 2 \times 35 = 70$

$x = 2 \times y = 2 \times 70 = 140.$

How many persons live between..



Y. Arunveera Kumar
Subject Expert
IACE, Nellore

MODEL QUESTIONS

Directions (Q.No.1-5): Study the following information carefully and answer the questions given below:

Seven persons namely P, Q, R, S, T, U and V are planning to go for vacation in different months i.e. July, May, August, September, June, February and December, but not necessarily in the same order also each of them want to see different-different temples of India i.e. Akshardham, Somnath temple, Shiridi temple, Trimbakeshwar temple, Konark Sun temple, Kapaleeshwarar temple and Simhachalam temple, but not necessarily in the same order. All persons are arranged in an order from top to bottom.

There are two persons sit between the person who wants to see Konark Sun temple and the one who is immediate above the one, who is planning to go on December. The person, who is planning to go on December, is not immediate above the person, who is planning to go on May. Four persons sit between R and S. Neither V nor T is planning to go on December and May. The person who wants to see Somnath temple is planning to go on June. The person, who wants to see Kapaleeshwarar temple is is above the person, who wants to see Trimbakeshwar temple (but not immediate above). Q sits below R and one person sits between Q and U. Only One person sits between the person, who wants to see Akshardham and the person, who wants to see Konark Sun temple, who is planning to go on July. There are three person sit between the one who is planning to go on June and V. The person, who wants to see Shiridi temple is planning to go on May and sits immediate above the person, who wants to see Konark Sun temple. U wants to see Kapaleeshwarar temple and he is not planning to go on August and September. V is planning to go on September and he does not want to see Akshardham. Two persons sit between U and T. T does not want to see that location, which is immediate below the person, who is planning to go on July.

1. How many persons are between the person, who is planning to go on July and the person, who wants to see Trimbakeshwar temple?
a) Five b) Four c) Two
d) None e) Three

2. Who among the following persons is immediate above the person, who wants to see Akshardham?
a) T b) R c) S
d) Q e) None of these





3. Which of the following location P wants to see?
a) Akshardham
b) Kapaleeshwarar temple
c) Konark Sun temple
d) Trimbakeshwar temple
e) None of these

4. Four of the following five are alike in a certain way and hence they form a group. Which one of the following does not belong to that group?
a) Trimbakeshwar temple
b) June c) U d) T
e) Shiridi temple

5. The person, who wants to see Simhachalam temple, is planning to go on which of the following month?
a) August b) February
c) July d) September
e) None of these

Directions (Q.No. 6 - 7): In each group of questions below are three/four/ five set of statements followed by two conclusions. You have to choose the correct set of statements that does logically satisfies given conclusions separately. Assume the given statements to be true even if they seem to be at variance from commonly known facts.

6. ***Statements:***
1: No L is B. No B is a C. Some C are P.
2: All L are B. All B are C. No C is P.
3: All L are B. No B is a C. Some C are P.
4: All L are B. No B is a C. No C is P.
5: All L are B. All B are C. Some C are P.
Conclusions:
I: No L is a C II: Some P is C.
a) Only Statements 1 and statement 2
b) Only Statement 2
c) Only Statement 3
d) Only Statement 4
e) Only Statement 5

7. ***Statements:***
1: All Debug are copy. All copies are Bugs. No copy is Virus. No Virus is computer.
2: Some Debugs are copy. All copies are Bugs. Some copies are Virus. All Viruses are computer.
3: All Debugs are copy. All copies are Bugs. No copy is computer. All Viruses are Bugs
4: All Debugs are copy. All copies are Bugs. No Virus is copy. Some Viruses are Computers
5: Some Debugs are copy. All copies are Bugs. No copy is Computer. Some Viruses are Computers.
Conclusions:
I: Some Viruses are Debug is a possibility.
II: Some Bugs are not Computers
a) Only Statements 1 and statement 2
b) Only Statements 2 and statement 3
c) Only Statements 3 and statement 5
d) Only Statements 4 and statement 5
e) Only Statement 5

Directions (Q.No. 8-10): In the questions below are given some conclusions followed by five set of statements. You have to choose the correct set of statements that logically satisfies given conclusions definitely. Assume the given statements to be true even if they seem to be at variance from commonly known facts.

8. ***Conclusions:***
I: Some T is R. II: Some U is P.
Statements:
a) Some Q is P. All Q is R. No S is Q. All S is T. Some S is U.
b) Some R is P. All R is Q. No S is R. Some S is T. All T is U.
c) All S is Q. Some P is S. No S is R. Some R is T. All T is U.
d) All U is Q. All P is U. No U is R. Some R is S. All S is T.
e) None of these.

9. ***Conclusions:***
All F are G. Some C is Q
Statements:
a) All F is R. Some G is Q. All R is G. All Q is C. No Q is S.
b) All F is R. Some G is C. No R is G. Some Q is G. All Q is S.
c) All F is E. Some G is Q. All E is G. All S is Q. No C is G.
d) Some S is F. All G is E. No F is C. All E is F. Some Q is C.
e) None of these.

10. ***Conclusions:***
I: Some B is E. II: No E is F.
Statements:
a) All B is D. Some A is C. All C is D. No D is E. All B is F.
b) Some A is F. All F is C. No C is D. Some B is C. All E is B.
c) All F is C. Some A is E. All E is B. No D is B. Some D is F.
d) Some A is D. All D is F. No F is E. Some E is C. All C is B.
e) None of these.

Directions (Q.No.11-15): Study the following information carefully and answer the below questions.

Eight persons A, B, C, D, E, F, G and H live in an 8 storeyed building. They have different professions engineer, lawyer, teacher, doctor, chef, banker, businessman and manager not necessarily in the same order. The floors are numbered 1-8 from bottom to top.

The banker lives just above B who lives at a gap of 4 floors from the manager. Not more than 2 persons live above the manager.

G lives 2 floors below the manager's floor. G and the doctor live at a gap of 3 floors. F lives at a gap of 2 floors from the doctor. E is the engineer and lives just below C. A lives 3 floors above D. The businessman lives just above the lawyer who lives at a gap of one floor from the teacher. B is not the teacher and D is not the lawyer.

11. On which of the following floors does the engineer live?
a) Floor 7 b) Floor 6 c) Floor 3
d) Floor 2 e) Floor 1

12. Who among the following is the chef?
a) D b) B c) A
d) C e) H

13. How many persons live between H and the Lawyer?
a) One b) Two c) Three
d) Four e) More than four

14. Who among the following lives just above the doctor?
a) Teacher b) Manager
c) Chef d) Engineer
e) Nobody, he lives on the top floor

15. What is the profession of the person who lives on floor 6?
a) Engineer b) Manager
c) Businessman
d) Lawyer e) Chef

Key with Solutions


(1-5)

Person	Month	Temple
R	May	Shiridi temple
T	July	Konark Sun Temple
Q	June	Somnath temple
P	August	Akshardham
U	February	Kapaleeshwarar Temple
S	December	Simhachalam Temple
V	September	Trimbakeshwar temple


1) b 2) d 3) a 4) d 5) e

(6-10)


6) c;
From statement 3,




7) c;
From statement 3,




From statement 5,




8) d;



9) a;



10) d;



(11-15)

8	H	Manager
7	A	Teacher
6	G	Businessman
5	F	Lawyer
4	D	Banker
3	B	Chef
2	C	Doctor
1	E	Engineer

11) e 12) b 13) b 14) c 15) c


కింది రెండు బొమ్మల మధ్య ఉన్న 5 తేడాలను గుర్తించండి






దారి కనుక్కోండి

మధ్యలో ఉన్న తాళంచెవితో ఒక డోర్ ఓపెన్ చేసుకుని బయటికి వచ్చే మార్గం కనుక్కోండి. తాళంచెవితో ఒక డోర్ మాత్రమే ఓపెన్ అవుతుంది.



నాన్నా చెప్పవా?

కైపర్ మండలాన్ని ఎప్పుడు కనుగొన్నారు?



సౌరమండలంలో సూర్యుడి నుంచి 1200 కోట్ల కిలోమీటర్ల నుంచి 1500 కోట్ల కిలోమీటర్ల దాకా (300 కోట్ల కి.మీ.ల దూరం) విస్తరించి ఉన్న ప్రాంతాన్ని కైపర్ వృండలం (కైపర్ బెల్ట్) అని అంటారు. సౌరమండలపు అంతిమ సరిహద్దు ప్రాంతంగా భావించబడుతున్న ఈ మండలంలో లెక్కలేనన్ని ఖగోళ పదార్థాలు ఉండటమే గాక, అవి కూడా గ్రహాలలాగే సూర్యుని చుట్టూ పరిభ్రమిస్తున్నాయి. 1930లో ఫ్లూటోని కనుగొన్నాక, దానికి అవతల కూడా అనేక ఖగోళ శకలాలతోను, నక్షత్ర ధూళితోనూ నిండిన ప్రదేశం ఒకటి ఉండి ఉండవచ్చునని శాస్త్రజ్ఞులు భావించసాగారు. అయితే దీనికి సరైన ఆధారమేమీ లభించకపోవడంతో కొన్ని దశాబ్దాలదాకా ఇది కేవలం ఊహలకే పరిమితమైపోయింది. 1992లో తొలిసారిగా క్లైపర్ బెల్ట్‌లో 150మైళ్ల వ్యాసంతో ఉండే ఖగోళ రాశి కనిపించింది. ఆ తరువాత అతి తక్కువ కాలంలోనే దాదాపు అదే సైజులో ఉండే మరెన్నో ఖగోళ రాశులను కనుగొన్నారు. దాంతో కైపర్‌బెల్ట్ అనేది వాస్తవమే అని తేలింది. 2002లో ఈ మండలంలో కనిపించిన ‘క్వ వార్’ ఖగోళ రాశి దాదాపు ఫ్లూటోలో సగం వ్యాసంతో (1300కి.మీ.లు) ఉంటూ, దాని నుంచి 100 కోట్లకి.మీ.ల దూరంలో ఉండటం విశేషం. ఆస్టరాయిడ్ మండలంలోలాగానే కైపర్ మండలంలోనూ కోట్లాది ఖగోళ శకలాలు ఉన్నప్పటికీ, అవి చిన్నగాను, భూమి నుంచి చాలా దూరంగాను ఉన్నందువల్ల, ఇప్పటిదాకా కేవలం 500కుపైగా శకలాల గురించి మాత్రమే శాస్త్రజ్ఞులు సమాచారాన్ని సేకరించగలిగారు. అన్నట్లు ఫ్లూటో కూడా ఈ మండలంలోని ఖగోళ పదార్థమే.

భళా!

భూమి నుంచి చంద్రునికి దారి ఉంటే..
కారులో 100కి.మీ వేగంతో వెళితే
6 నెలల్లోగా చేరుకోవచ్చు.



గుర్తించండి

కింద ఇచ్చిన బొమ్మల పేర్లు పజిల్‌లో ఎక్కడ ఉన్నాయో గుర్తించండి


moth
palm
nail
raft
bridge
tongue
booties
feather



y	u	r	k	v	h	t	x	n
u	b	f	l	a	g	i	t	e
e	r	y	m	s	t	m	i	b
u	e	n	o	e	m	r	p	b
g	h	n	t	i	i	a	a	r
n	t	b	h	t	n	f	l	i
o	a	k	l	o	a	t	m	d
t	e	e	e	o	i	x	z	g
d	f	i	v	b	l	x	j	e

నీడను గుర్తించండి

పక్కన ఇచ్చిన 5 నీడల్లో రంగులలో ఉన్న డైనోసార్ నీడ ఏదో గుర్తించండి




కనుక్కోండి

పక్కన ఉన్న బొమ్మల్లో రెండు బొమ్మలు ఒకేలా ఉన్నాయి. అవేమిటో కనుక్కోండి.



కింద ఇచ్చిన ఎలుగుబంటి బొమ్మను పక్కన ఉన్న ఖాళీ గళ్లలో గీసి రంగులు వేయండి



రంగులు వేయండి



ఆటపిల్లలు

వారంతా నిరుపేద కుటుంబాలకు చెందిన వారు. మారుమూల గ్రామంలో కనీస వసతులకు నోచుకోకపోయినా ఆడాలన్న పట్టుదల..ప్రతిభ చాటాలన్న తపన వారిని జాతీయ స్థాయిలో ఉత్తమ క్రీడాకారులుగా నిలబెట్టింది. మగపిల్లలకు తామేమీ తక్కువ కాదంటూ పతకాల పంట పండిస్తున్నారు. జిల్లా ఖ్యాతిని చాటుతున్నారు. నేడు జాతీయ క్రీడా దినోత్సవం ఈ సందర్భంగా జాతీయ, రాష్ట్ర స్థాయి క్రీడల్లో ప్రతిభ కనబరుస్తున్న జిల్లాలోని కంభం మండలం పెద్దనల్లకాల్వకు చెందిన బాలికలపై ప్రత్యేక కథనం.


జిమ్నాస్టిక్స్ చేస్తున్న రంగజయ

- క్రీడల్లో పతకాల పంట పండిస్తున్న అక్కాచెల్లెళ్లు
- రాష్ట్ర, జాతీయ స్థాయి పోటీల్లో కంభం మండలం పెద్దనల్లకాల్వ బాలికల హవా
- నేడు జాతీయ క్రీడా దినోత్సవం

గిద్దలూరు :

మారుమూల గ్రామంలో పుట్టి పెరిగి క్రీడలపై మక్కువతో తండ్రి ఇచ్చిన శిక్షణతోనే జాతీయ, రాష్ట్ర స్థాయి క్రీడల్లో రాణిస్తూ కంభం మండలంలోని పెద్దనల్లకాల్వకు చెందిన అక్కాచెల్లెళ్లు ప్రతిభ చాటుతున్నారు. గ్రామానికి చెందిన బొట్లా రంగఝాన్సీ, రంగజయలు అక్కాచెల్లెళ్లు. ఇద్దరూ రాష్ట్ర, జాతీయ పోటీల్లో పాల్గొంటూ పతకాల పంట పండిస్తున్నారు. పేద కుటుంబంలో పుట్టిన వీరు క్రీడలపై శ్రద్ధతో సరైన వసతులు లేకున్నా పొలం గట్ల మీద, గుండ్లకమ్మ ఒడ్డున పరుగుపందెం, జంపింగ్, షడల్‌రన్, ఫ్లెక్సిబిలిటీ, బాల్‌త్రో వంటి క్రీడల్లో తండ్రి రంగనాయకులు వద్ద శిక్షణ పొందారు. ఎంత కష్టమైనా క్రీడా పాఠశాలకు ఎంపిక కావాలనే లక్ష్యంతో క్రీడల్లో సాధన చేశారు. వీరితో పాటు మరో ముగ్గురు విద్యార్థులు క్రీడా పాఠశాలలో చదువుకుంటూ పతకాలు సాధిస్తున్నారు. పెద్దనల్లకాల్వ గ్రామానికి చెందిన వీరందరికీ బొట్ల రంగనాయకులు శిక్షణ ఇచ్చి క్రీడాపాఠశాలకు ఎంపిక చేయించారు. క్రీడల్లో 32 పతకాలు సాధించినట్లు రంగనాయకులు తెలిపారు. ఇందులో 15 బంగారు పతకాలు ఉన్నట్లు ఆయన తెలిపారు.

రంగఝాన్సీ 2011 జూలైలో సికింద్రాబాద్‌లో జరిగిన జిల్లా స్థాయి క్రీడల్లో ప్రథమ స్థానం సాధించి రాష్ట్ర స్థాయికి ఎంపికైంది. రాష్ట్ర స్థాయిలో జరిగిన పోటీల్లో పదో స్థానం సంపాదించి సికింద్రాబాద్‌లోని ఏపీ స్పోర్ట్స్ స్కూల్‌కు ఎంపికైంది. ప్రస్తుతం 9వ తరగతి చదువుతోంది. అప్పట్లో జిల్లా నుంచి స్పోర్ట్స్ స్కూల్‌కు ఎంపికైంది ఒక్క రంగఝాన్సీయే.


తండ్రి రంగనాయకులుతో రంగఝాన్సీ, రంగజయ


కాకర్ల హరిష్మా


కాకర్ల ఉదయభాను

రంగఝాన్సీ సాధించిన పతకాలు:

క్రీడా పాఠశాలలో చదువుతూనే అథ్లెటిక్స్‌కు ఎంపికైంది. అక్కడ శిక్షణ పొందుతూ రాష్ట్ర, జాతీయ స్థాయి పోటీల్లో పాల్గొంటూ పతకాల పంట పండించింది. మొత్తం 17 పతకాలు సాధించింది. 10 బంగారు, మూడు రజతాలు, నాలుగు కాంస్య పతకాలు సాధించి పలువురి మన్ననలు పొందింది. తెలంగాణలో మూడు పర్యాయాలు రాష్ట్ర స్థాయి ఉత్తమ అథ్లెట్‌గా ఎంపికైంది.

- 2014 జనవరిలో సికింద్రాబాద్‌లో రాష్ట్ర స్థాయి అండర్ –12 విభాగంలో జరిగిన 100 మీటర్ల పరుగు పోటీలో 3వ స్థానంలో నిలిచింది.
- 2015 ఆగస్టు 15, 16 తేదీల్లో జరిగిన రాష్ట్ర స్థాయి 100 మీటర్ల పరుగుపందెంలో అండర్ 14 విభాగంలో బంగారు పతకం కైవసం చేసుకుంది.
- 2015 సెప్టెంబరు 14, 15 తేదీల్లో వరంగల్‌లో జరిగిన రాష్ట్ర స్థాయి సౌత్ జోన్ పోటీల్లో 100 మీటర్ల పరుగుపందెంలో బంగారు పతకం సాధించి, జాతీయ స్థాయి పోటీలకు ఎంపికైంది. జాతీయ స్థాయి పోటీల్లో నాల్గవ స్థానంలో నిలిచింది.
- 2015 సెప్టెంబరు 29,30 తేదీల్లో రంగారెడ్డి జిల్లా తాండూరులో జరిగిన స్కూల్ గేమ్స్ జిల్లాస్థాయి మీట్‌లో 100, 200 మీటర్ల పరుగు పోటీల్లో రెండింటిలోనూ ప్రథమ స్థానంలో నిలిచి బంగారు పతకాల్ని సాధించింది.
- ఈనెల 11,12 తేదీల్లో కరీంనగర్‌లో జరిగిన రాష్ట్రస్థాయి పోటీల్లో ప్రథమ స్థానంలో నిలిచి గోల్డ్ మెడల్ సాధించింది.
- ఈ ఏడాది జనవరి 31న గుజరత్‌లోని గాంధీనగర్‌లో జరిగిన జాతీయ స్థాయి అథ్లెటిక్ పోటీల్లో వెండి పతకం సాధించింది.
- మార్చి 8న విజయవాడలో జరిగిన ప్రపంచ మహిళా దినోత్సవ సభలో సీఎం చంద్రబాబు నాయుడు చేతుల మీదుగా సర్టిఫికెట్ ఆఫ్ ఎక్సలెన్స్ అవార్డు పర్‌ద అవుట్ స్టాండింగ్ పెర్ఫార్మెన్స్ అవార్డును అందుకుంది. ఒంగోలులో జరిగిన ఉగాది పండుగ సందర్భంగా జరిగిన కార్యక్రమంలో ఉగాది పురస్కారం అందుకుంది.

బొట్ల రంగజయ...

రంగ జయ 2013లో వైఎస్సార్ జిల్లాలోని ప్రాంతీయ క్రీడా పాఠశాలకు ఎంపికైంది. జిమ్నాస్టిక్స్‌లో రాణిస్తున్న రంగజయ 10 పతకాలు సాధించింది. వాటిలో ఐదు బంగారు, మూడు వెండి, రెండు కాంస్య పతకాలున్నాయి. ఈ నెల 13న కాకినాడలో రాష్ట్ర స్థాయి రిధమిక్ జిమ్నాస్టిక్స్‌లో రెండు బంగారు, వెండి, కాంస్యం ఒక్కొక్కటి చొప్పున సాధించింది. వచ్చే నెలలో మహారాష్ట్రలో జరగనున్న జాతీయ స్థాయి పోటీలకు ఎంపికైంది.

- ఇదే గ్రామానికి చెందిన కాకర్ల హరిష్మా కడపలోని ప్రాంతీయ స్పోర్ట్స్ స్కూల్‌లో పదో తరగతి చదువుతూ మూడు రాష్ట్ర స్థాయి పతకాలు సాధించింది. ఒకటి రజతం, రెండు కాంస్య పతకాలు గెలుచుకుంది. గత మార్చిలో హర్యానాలో జరిగిన జాతీయ జిమ్నాస్టిక్స్ పోటీల్లోనూ పాల్గొంది. కాకర్ల హరిష్మాకు చెల్లెలయిన కాకర్ల ఉదయభాను హైదరాబాదులోని స్పోర్ట్స్ స్కూల్‌లో 8వ తరగతి చదువుతూ ఈ ఏడాది మే నెలలో కలకత్తాలో జాతీయ స్థాయిలో జరిగిన వాటర్ స్పోర్ట్స్‌లో పాల్గొంది. ఇదే గ్రామానికి చెందిన గొట్టిపాటి ఆంజనేయులు కడప స్పోర్ట్స్ స్కూల్‌లో 8వ తరగతి చదువుతున్నాడు. ఇతను గతేడాది కాకినాడలో జరిగిన రాష్ట్ర స్థాయి జిమ్నాస్టిక్స్ పోటీల్లో రజత పతకం సాధించాడు. హైదరాబాదులో జరిగిన జాతీయ పోటీల్లో పాల్గొన్నాడు. అసౌకర్యాల నడుమ శిక్షణ పొందిన విద్యార్థులు జాతీయ, రాష్ట్ర స్థాయిలో పతకాల పంట పండిస్తున్నారు. అదే సమయంలో వసతులు, సౌకర్యాలు కల్పిస్తే ఎక్కువ మంది క్రీడాకారులను అందించేందుకు అవకాశం ఉంటుందని కోచ్ రంగనాయకులుతో పాటు, గ్రామస్తులు కోరుతున్నారు.

ఖోఖో స్త్రీ, పురుషుల జిల్లా జట్ల ఎంపిక

జె.పంగులూరు: కృష్ణా జిల్లా గుడివాడలో సెప్టెంబర్ 26వ తేదీ నుంచి 28వ తేదీ వరకు జరిగే రాష్ట్ర స్థాయి స్త్రీ, పురుషుల ఖోఖో పోటీల్లో పాల్గొనే ప్రకాశం జిల్లా జట్ల ఎంపిక స్థానిక మాగుంట సుబ్బరామిరెడ్డి, బాచిన నారాయణమ్మ జూనియర్ కళాశాలలో సోమవారం నిర్వహించారు. ఆల్ ఇండియా ఖోఖో ఫెడరేషన్ ఉపాధ్యక్షుడు, రాష్ట్ర ఖోఖో కార్యదర్శి, కళాశాల పీడీ మేకల సీతారామిరెడ్డి ఆధ్వర్యంలో కంచెర్లవారిపల్లి జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల పీడీ, జిల్లా ఖోఖో కార్యదర్శి బి.కాశీవిశ్వనాథరెడ్డి, ఆర్ఎల్‌పురం పీఈటీ జిల్లా ఖోఖో ట్రెజరర్ కె.హనుమంతరావు, పీపీహెచ్ స్కూల్ పీఈటీ వసంత రఘుబాబు ఈ ఎంపికలు నిర్వహించారు. ఈ రెండు జట్లకు కోచింగ్ క్యాపును స్థానిక మాగుంట సుబ్బరామిరెడ్డి, బాచిన నారాయణమ్మ జూనియర్ కళాశాలలో ఈ నెల 31వ తేదీ నుంచి నిర్వహిస్తారని రాష్ట్ర కార్యదర్శి మేకల సీతారామిరెడ్డి తెలిపారు. కార్యక్రమంలో కళాశాల ప్రిన్సిపాల్ ఎస్.రమేష్‌బాబు పాల్గొన్నారు. పంగులూరులో కోచింగ్‌లు మొదలు పెట్టిన తరువాత ఇది 132వ కోచింగ్ క్యాంప్ అని తెలిపారు.


బాలుర జిల్లా ఖోఖో జట్టు

ప్రకాశం జిల్లా ఖోఖో పురుషుల జట్టు:

పి.శ్రీను (ఇండియన్ రైల్వే, పంగులూరు), పి.శివారెడ్డి (పంగులూరు), కె.బ్రహ్మతేజ (లక్ష్మీపురం), పి.బాలసాంబిరెడ్డి (పంగులూరు), పి.స్వామినాథన్ (రుద్రవరం), డి.వంశీ (పంగులూరు), కె.అనిల్ (గురవారెడ్డిపాలెం), వి.కొండరెడ్డి (పంగులూరు), పి.నాగరాజు (గుడ్లురు), ఏ.శివనాగిరెడ్డి (పంగులూరు), ఎం.శ్రీనాథ్ (గురువారెడ్డిపాలెం), బి.బ్రహ్మనాయుడు (రుద్రవరం), వై.గణేష్ (పంగులూరు), అశోక్‌కుమార్‌రెడ్డి (పంగులూరు), ఎం.నాగరాజు (గురువారెడ్డి), దిలీప్ కుమార్ (పంగులూరు).

స్త్రీల జట్టు: ఈ.జ్యోతి (వెలిగండ్ల), పి.ప్రియాంక (కొత్తపల్లి), పి.సావిత్రి (సీఎస్‌పురం), కె.శ్రావణి (కనిగిరి), వై.శ్రీలేఖ (కనిగిరి), పి. మౌనిక (కనిగిరి), బి.విజయలక్ష్మి (ఎంఎస్ఆర్, కనిగిరి), బీఎల్ఎన్.కావ్య (ఎంఎస్ఆర్, కనిగిరి), షేక్ జైనాభీ (కనిగిరి), పి విజయలక్ష్మి (కనిగిరి), యూ.జాలమ్మ (పూజపాడు), పి.హనీషా (వెలిగండ్ల), పి.నిఖిత (వెలిగండ్ల), ఆర్.భూదేవి లక్ష్మీ (వెలిగండ్ల), షేక్ మాబుల (పూనూరు).

బెంబేలెత్తించిన అనంతపురం

- 201 పరుగుల ఆధిక్యంతో విజయభేరి
- సెమీఫైనల్స్‌లో అనంతపురానికి బెర్తు ఖరారు
- రెండో స్థానం కడపకు దక్కే ఛాన్స్


బ్యాటింగ్ చేస్తున్న కర్నూలు జట్టు


విజయాన్ని కైవసం చేసుకున్న అనంతపురం జట్టు

ఒంగోలు: అనంతపురం జట్టు ధాటికి కర్నూలు జట్టు బెంబేలెత్తింది. కేవలం ఒక్కరోజులోనే రెండు ఇన్నింగ్స్‌లు ఆడి కనీసం సగం పరుగులు కూడా చేయలేక చేతులెత్తేసింది. దీంతో 201 పరుగుల భారీ ఆధిక్యంతో అనంతపురం జట్టు విజయాన్ని కై వసం చేసుకుంది. ఈ ఘటన స్థానిక శర్మా కాలేజీ గ్రౌండులో అనంతపురం-కర్నూలు అండర్ 16 క్రికెట్ మ్యాచ్‌లో చోటు చేసుకుంది.

393 పరుగులకు డిక్లేర్:

ఆరు వికెట్ల నష్టానికి 368 పరుగుల ఓవర్‌నైట్ స్కోరుతో ఇన్నింగ్స్ ప్రారంభించిన అనంతపురం జట్టు రెండో రోజైన సోమవారం కొద్దిసేపు మాత్రమే ఆడింది. జట్టు స్కోరు 9 వికెట్ల నష్టానికి 393 పరుగులకు చేరుకోవడంతో ఇన్నింగ్స్ డిక్లేర్ చేస్తున్నట్లు ప్రకటించారు. దీంతో కర్నూలు జట్టు బ్యాటింగ్ ప్రారంభించింది. ఎం.మహేంద్రబాబు 37, డి.కరన్ సాయిరెడ్డి 23, సునీల్ 20 పరుగులు చేసి ఫర్వాలేదనిపించారు. మిగిలిన 8 మందిలో ముగ్గురు డకౌట్‌లు కాగా ఐదుగురు 5 పరుగులలోపే అవుట్ అయ్యారు. 47.4 ఓవర్లలో 115 పరుగులకు కర్నూలు జట్టు తొలి ఇన్నింగ్స్ ముగిసింది. దీంతో కర్నూలు జట్టు ఫాలో ఆన్ ఆడాల్సి వచ్చింది. రెండో ఇన్నింగ్స్‌లో కూడా మహేంద్రబాబు 28, కరన్‌సాయిరెడ్డి 10, సునీల్ 13 పరుగులు మాత్రమే చేశారు. మిగిలిన వారిలో ముగ్గురు రెండో ఇన్నింగ్స్‌లోను డకౌట్ కాగా, మరో ఐదుగురు బ్యాట్స్‌మన్‌లు 5 పరుగులు కూడా చేయలేకపోయారు. రెండో ఇన్నింగ్స్ 41.5 ఓవర్లలో 77 పరుగులకు ముగిసింది. దీంతో అనంతపురం జట్టుకు ఇన్నింగ్స్‌తోపాటు 201 పరుగుల ఆధిక్యం లభించి 7 పాయింట్లను కైవసం చేసుకుంది.

చెలరేగిన బౌలర్లు:


8 వికెట్లు తీసిన కమిల్


8 వికెట్లు తీసిన మీరజ్‌కుమార్

అనంతపురం జట్టులో ఇద్దరు బౌలర్లు చెలరేగారు. ఎస్ఎండీ కమిల్ 18.4 ఓవర్లు బౌలింగ్ చేసి 29 పరుగులకు 4 వికెట్లు కోల్పోయింది. మరోవైపు అతనికి జతగా మీరజ్‌కుమార్ 11 ఓవర్లు బౌలింగ్ చేసి 30 పరుగులు ఇచ్చి నాలుగు వికెట్లు తీశాడు. ఇక రెండో ఇన్నింగ్స్‌లోను కమిల్ 15 పరుగులు ఇచ్చి నాలుగు వికెట్లు పడగొడితే మీరజ్‌కుమార్ 23 పరుగులు ఇచ్చి నాలుగు వికెట్లు తీశాడు. రెండు ఇన్నింగ్స్‌లలో కలిపి 20 వికెట్లు ఉంటే వీరిద్దరూ కలిసి చెరో 8 వికెట్లు తీయడంతో కర్నూలు జట్టు ఘోర పరాజయాన్ని మూటగట్టుకుంది.

పూల్‌లో రెండోస్థానంలో ప్రకాశం నిలవాలంటే ఉన్న ఏకైక మార్గం విజయనగరం-కడప జట్ల మధ్య మ్యాచ్ డ్రాగా ముగిసి, ప్రకాశం-గుంటూరు జట్ల మధ్య మ్యాచ్‌లో ప్రకాశం విజయభేరి మోగించాలి.

అమ్మభాషతో ఆటలా?



✦ ఆంగ్ల వ్యామోహంతో తెరచాటుకు తెలుగు
✦ తెలుగు భాషా పోరాటాలు మరిచిన నేటి తరం
✦ నేడు తెలుగు భాషా దినోత్సవం

సంస్కృతంబులోని చక్కెరపాకంబు
అరవ భాషలోని అమృతరాశి
కన్నడంబులోని కస్తూరి వాసన
కలిసిపోయె తేటతెలుగునందు

తెలుగు భాష మాధుర్యంపై
కవి, రచయిత మిరియాల రామకృష్ణ పలుకులివి.

భారతదేశంలోని అతి ప్రాచీన భాషల్లో తెలుగు ఒకటి. భారత ప్రభుత్వం తెలుగుతోపాటు సంస్కృతం, తమిళం, కన్నడ భాషలకు 2008లో ప్రాచీన హోదా ఇచ్చి గౌరవించింది. భారత్‌లో తెలుగు మాట్లాడే వారి సంఖ్య ఎనిమిదిన్నర కోట్లు. దేశంలో అత్యధిక మంది మాట్లాడే భాషల్లో తెలుగు మూడో స్థానంలో, ప్రపంచంలో 15వ స్థానంలో నిలిచింది. ఇంత గొప్ప భాషకు ఆంగ్లం అడుగడుగునా అడ్డుతగులుతోంది. ఆధునిక ప్రపంచం పేరుతో ఆంగ్లానికి ఎర్ర తివాచీ పరుస్తున్న వారికి నేడు కొదవలేదు. పరిస్థితులు ఇలాగే కొనసాగితే తెలుగు భాష కనుమరుగయ్యే ప్రమాదం ఉందని భాషావేత్తలు ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. పాఠశాలలు, కళాశాలల్లో తెలుగులో బోధన, అధ్యయనం నానాటికీ నామోషీగా మారుతుండటమే ఇందుకు నిదర్శనం. తేనెలొలికే తెలుగు భాషపై ప్రతిఒక్కరూ ప్రేమను పెంచుకోవాలి. తెలుగును గ్రాంథిక భాష నుంచి వ్యవహారిక భాషగా మార్చి, తెలుగు భాషోద్యమానికి పునాది వేసిన గిడుగు రామ్మూర్తిని స్ఫూర్తిగా తీసుకోవాలి. నేడు గిడుగు రామ్మూర్తి జయంతి.. తెలుగు భాషా దినోత్సవం సందర్భంగా 'సాక్షి' ప్రత్యేక కథనం..

- ఒంగోలు కల్చరల్/చీరాల అర్బన్



అవిశ్రాంత భాషా యోధుడు 'గిడుగు'

శ్రీకాకుళం జిల్లాలో 1863 ఆగస్టు 29న జన్మించిన గిడుగు రామ్మూర్తి.. గ్రాంధిక భాషావాదుల చెర నుంచి తెలుగుకు విముక్తి కల్పించడం కోసం అవిశ్రాంత పోరాటం చేశారు. ఆయన సాగించిన పోరాటం ఫలించి తెలుగు వ్యవహార భాషగా ప్రభుత్వ గుర్తింపు పొందింది. గిడుగు అవిశ్రాంత భాషాయోధుడు, నిజమైన భాషా సేవకుడు. గిడుగు స్ఫూర్తితో గురజాడ అప్పారావు, తాపీ ధర్మారావు లాంటివారు తెలుగు భాషా వికాసానికి కలాన్ని ఆయుధంగా మలిచారు. తెలుగు భాషకు గిడుగు రామ్మూర్తి చేసిన సేవలకు గుర్తింపుగా ఏటా ఆయన జన్మదినమైన ఆగస్టు 29న తెలుగు భాషా దినోత్సవంగా పాటిస్తున్నారు.

నేడు గిడుగు జయంతి

ప్రకాశం జిల్లా రచయితల సమాఖ్య ఆధ్వర్యంలో మంగళవారం సాయంత్రం 4 గంటలకు స్థానిక నారాయణ పబ్లిక్ స్కూల్లో గిడుగు రామ్మూర్తి జయంతిని నిర్వహిస్తున్నట్లు సంస్థ ప్రతినిధులు నూనె అంకమ్మరావు, కుర్రా ప్రసాద్ తెలిపారు.



బలవంతపు రుద్దుడు

పాఠశాలల్లో కనమరుగవుతున్న తెలుగు మీడియం

ప్రభుత్వ పాఠశాలల్లో గతంలో తెలుగు మీడియంలో బోధన సాగేది. ప్రస్తుతం అనేక ప్రభుత్వ పాఠశాలల్లో విద్యార్థులపై ఆంగ్ల భాషను బలవంతగా రుద్దుతుండటం విమర్శలకు తావిస్తోంది. కార్పొరేట్ పాఠశాలలకు ధీటుగా ప్రభుత్వ పాఠశాలలను తీర్చిదిద్దాలన్న ఆశయం ఉత్తమమైనదే అయినా తెలుగు భాష లేకుండా ఆంగ్ల బోధనే సాగించాలని తీసుకున్న నిర్ణయం వల్ల విద్యార్థులు, ఉపాధ్యాయులు ఎన్నో ఇబ్బందులు పడుతున్నారు. ఒకటో తరగతి నుంచి ఇంగ్లిష్ మీడియం అమలు చేస్తే విద్యార్థి ఆ స్థాయి నుంచే ఆంగ్ల భాష బోధనకు అలవాటుపడతారు. అలా కాకుండా ఆరో తరగతి నుంచి ఒక్కసారిగా ఆంగ్ల మాధ్యమంలో బోధన చేయడం వల్ల విద్యార్థులు అయోమయంలో పడుతున్నారు. ప్రభుత్వ పాఠశాలలో ఈ విధానం అమలు చేయడంపై ఉపాధ్యాయ సంఘాలు వ్యతిరేకత వ్యక్తం చేయడంతో విద్యార్థులకు వీలుగా తెలుగు పుస్తకాలు అందుబాటులో ఉంచాలని సూచించారు. ప్రస్తుత కాలంలో ఆంగ్ల బోధన సరైనదే అయినా తెలుగు భాషను తక్కువ చేసి చూడడం తగదని భాషావేత్తలు సూచిస్తున్నారు.

రాయలు ఆదర్శం

'తెలుగదేలయన్న దేశంబు తెలుగేను, నేను తెలుగు వల్లభుండ, దేశ భాషలందు తెలుగు లెస్స' అంటూ తెలుగు భాషా ప్రశస్తిని వేయి విధాలుగా కీర్తించారు శ్రీకృష్ణదేవరాయలు. తన పాలనలో తెలుగుకు పట్టం కట్టి అష్టదిగ్గజ కవులను పోషించి స్వయంగా ఆముక్తమాల్యద అనే కావ్యాన్ని రచించి సాహితీ సమరాంగణ సార్వభౌమునిగా నేటికీ ప్రణతులందుకుంటున్నాడు. దివంగత డాక్టర్ వైఎస్ రాజశేఖర రెడ్డి తెలుగు భాష ప్రాచీన భాషగా గుర్తింపు పొందేలా విశేష కృషి చేసిన విషయాన్ని నేటి పాలకులు గుర్తుచేసుకోవాలి.

జిల్లాకు గుర్తింపు తెచ్చిన భాషా శాస్త్రవేత్తలు

భాషా శాస్త్రపరంగా ప్రకాశం జిల్లా ఖ్యాతిని దశదిశలా చాటి చెప్పిన ఘనత ఒంగోలుకు చెందిన ప్రఖ్యాత భాషా శాస్త్రవేత్త దివంగత ఆచార్య భద్రిరాజు కృష్ణమూర్తి, వేటపాలేనికి చెందిన బూదరాజు రాధాకృష్ణకు దక్కుతుంది. అనంతర కాలంలో ఒంగోలుకు చెందిన నామ విజ్ఞాన శాస్త్రవేత్త డాక్టర్ పడవల నాగమల్లీశ్వరరావు, డాక్టర్ ముదిగొండ శివప్రసాద్ లాంటివారు భాషా సాహిత్య పరిశోధనా రంగాల్లో తమ ప్రత్యేకతను చాటిచెప్పారు.

సాహిత్య సంఘాల కృషి..

తెలుగు భాషా సాహిత్య వికాసం కోసం జిల్లాలో పలు సాహిత్య సంస్థలు కృషి చేస్తున్నాయి. ఎర్రన పీఠం, సృజన, జిల్లా రచయితల సంఘం, అక్షర సాహితీ సమితి, సహజ సాహితి, జిల్లా రచయితల సమాఖ్య, జిల్లా ముస్లిం రచయితల సంఘం, శ్రీకృష్ణదేవరాయ సాహిత్య సంస్థ, ఎర్రన సాహిత్య పరిషత్, నెలనెలా వెన్నెల, కళామిత్ర మండలి, విశ్వకళా భారతి, జిల్లా చదరంగ సమాఖ్య, అద్దంకి జానపద కళాపీఠం, జిల్లా గ్రంథాలయ సంస్థ, శాంతివనం, ఆనందమయి, తెలుగు సాంస్కృతిక సమితి, పద్య సారస్వత పరిషత్ తదితర సంస్థలు పలు కార్యక్రమాలు నిర్వహిస్తున్నాయి. తెలుగు పాలనా భాషగా వర్ధిల్లేలా ప్రధానంగా కృషి చేయవలసిన బాధ్యత పాలకులపైన, ప్రజాప్రతినిధులపైనా ఉంది. ప్రజలు, భాషా సాహిత్య సంఘాలు కూడా ఐక్యంగా పోరాడవలసిన అవసరం ఉంది. డాలర్ల మోజు, ఆంగ్ల వ్యామోహం తెలుగును తెరమరుగయ్యేలా చేస్తున్నాయి. ఈ దుస్థితి నుంచి బయటపడేందుకు అందరూ చిత్తశుద్ధితో కృషి చేయాలి. పానుగంటి లక్ష్మీనరసింహారావు రచించిన 'స్వభాష' వ్యాసాన్ని ఆకళింపు చేసుకోవాలి. భాషా పరిరక్షణ మాటలతోకాదు ఆచరణతోనే సాధ్యమనే విషయాన్ని గ్రహించాలి.



కోర్టు ఆవరణలోని స్టేట్‌బ్యాంకు ప్రహరీపై భాషా సూక్తి.. పక్కనే ఆంగ్లంలో ప్రకటన




ఆంగ్లంలో జిల్లా సహకార బ్యాంక్ ఏటీఎం సూచిక

పాలకుల నిర్లక్ష్యం

ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలో, తెలుగును అధికార భాషగా అమలు చేసే విషయంలో పాలకుల ధోరణి నోటితో పొగడుతూ నొసలితో వెక్కిరిస్తున్న చందంగా ఉందని భాషాభిమానులు ఆక్షేపిస్తున్నారు. ప్రస్తుతం రాష్ట్రంలో అధికార భాషా సంఘం ఉనికిలో లేదు. జిల్లా సమీక్షా మండళ్ల ఊసే లేదు. మున్సిపల్ పాఠశాలల్లో తెలుగు మాధ్యమాన్ని తొలగించి పూర్తిగా ఆంగ్ల మాధ్యమాన్ని ప్రవేశపెట్టడం, తెలుగు విద్యార్థులకు తెలుగు మాధ్యమంలో చదివే అవకాశాన్ని పాలకులే పనిగట్టుకుని కాలరాయడం ఎంత పాశవికమో గ్రహించవచ్చు.



మంగమూరు రోడ్డులో పూర్తిగా ఇంగ్లిష్‌లో ఉన్న ఐఐఐటీ కార్యాలయం బోర్డు



ఇటీవల విడుదలైన ఓ తెలుగు చిత్రం పేరు ఇలా..


ప్రజల నుంచి అర్జీలు స్వీకరిస్తున్న కలెక్టర్ వినయ్‌చంద్, జేసీ నాగలక్ష్మి

ఒంగోలు టౌన్ :

తమ సమస్యలు పరిష్కరించాలని జిల్లా అధికారులను ప్రజలు వేడుకున్నారు. మండల కార్యాలయాల చుట్టూ కాళ్లరిగేలా తిరిగినా తమపై కనికరం చూపడం లేదని వాపోయారు. సోమవారం స్థానిక సీపీఓ కాన్ఫరెన్స్ హాల్లో నిర్వహించిన మీ కోసం కార్యక్రమంలో జిల్లా కలెక్టర్ వాడరేవు వినయ్‌చంద్, జాయింట్ కలెక్టర్ ఎస్.నాగలక్ష్మి, జిల్లా రెవెన్యూ అధికారి డాక్టర్ ఎన్.ప్రభాకరరెడ్డి ప్రజల నుంచి అర్జీలు స్వీకరించారు.

వితంతు పింఛను కోసం ఐదేళ్ల నుంచి తిరుగుతున్నా



వితంతు పింఛనను కోసం ఐదేళ్ల నుంచి తిరుగుతున్నా అధికారులు కరుణించడం లేదని త్రిపురాంతకం మండలం రాజుపాలెం గ్రామానికి చెందిన ఇరగదిండ్ల యర్రమ్మ అనే వృద్ధురాలు వాపోయింది. మీ కోసంలో పాల్గొనేందుకు జిల్లా కలెక్టర్ సీపీఓ కాన్ఫరెన్స్ హాల్లోకి వెళ్తుండగా అక్కడే వేచి ఉన్న యర్రమ్మ తన సమస్యను వివరించింది. తన భర్త సుబ్బారావు 2012 జూన్ 6వ తేదీన మరణించాడని, తన రేషన్ కార్డు, ఆధార్ కార్డు నంబర్‌తో తమ గ్రామానికే చెందిన గంపసాని రాములు అనే ఆమెకు వితంతు పింఛను ఇస్తున్నారని వాపోయింది. మండల అధికారుల నిర్లక్ష్యం కారణంగా తాను పింఛను కోల్పోయానని, తనకు పింఛను మంజూరు చేయాలని అధికారులను వేడుకున్నా కనికరం చూపడం లేదని ఆవేదన వ్యక్తం చేసింది.

విన్నపాలు వినవలె

మీ కోసం కార్యక్రమానికి పోటెత్తిన అర్జీదారులు
సమస్యలు పరిష్కరించాలని జిల్లా అధికారులకు వేడుకోలు

పొలం మధ్యలో కరెంటు స్తంభాలు వేశారు

తన పొలం మధ్యలో కరెంటు స్తంభాలు వేసి భూమి సాగు చేసుకోనీకుండా ఆటంకం కలిగిస్తున్నారని కొత్తపట్నం మండలం మోటుమాలకు చెందిన చినిగే సంపూర్ణమ్మ వాపోయింది. సర్వే నం.238లో 50 సెంట్ల మాగాణి భూమిని గత మూడు దశాబ్దాల నుంచి సాగు చేసుకుంటూ జీవనం సాగిస్తున్నట్లు తెలిపింది. పాదర్తి లైన్‌మన్, కొత్తపట్నం ఏఈ తన పొలం గుండా విద్యుత్ లైన్ వేయడంతోపాటు స్తంభాలు కూడా పాతించారన్నారు. కరెంటు స్తంభాలు వేయడంతో సాగుకు ఆటంకం కలుగుతోందని ఆవేదన వ్యక్తం చేసింది. ఈ విషయమై అధికారులకు అనేకమార్లు విన్నవించుకున్నా పట్టించుకోలేదని వాపోయింది. వెంటనే కరెంటు స్తంభాలు తొలగించాలని విజ్ఞప్తి చేసింది.

డొంక పోరంబోకంటూ డొంక వేశారు


తమ భూమిలో డొంక వేసి జీవనోపాధి దెబ్బతీశారంటున్న స్వర్ణకు చెందిన ఎస్సీలు

గత ఐదు దశాబ్దాల నుంచి తాము సాగు చేసుకుంటున్న భూమి డొంక పోరంబోకు అంటూ డొంక వేసేశారని కారంచేడు మండలం స్వర్ణ గ్రామానికి చెందిన ఎనిమిది మంది ఎస్సీలు వాపోయారు. వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా కార్యదర్శి పెంట్యాల హనుమంతరావు ఆధ్వర్యంలో తమకు జరిగిన నష్టం గురించి అధికారులకు వివరించారు. సర్వే నం.621లోని డొంక పోరంబోకు భూమికి ఐదు దశాబ్దాల క్రితం తమకు పట్టాలు ఇచ్చారన్నారు. అప్పటి నుంచి ఆ భూమిని సాగు చేసుకుంటూ తాము జీవనం సాగిస్తున్నట్లు తెలిపారు. అయితే గ్రామానికి చెందిన తెలుగుదేశం నాయకుడికి తాము సాగు చేసుకుంటున్న భూమిపై కన్ను పడిందని, ఉపాధి హామీ పథకం కింద తమ భూమిలో డొంక వేసి తమ జీవనోపాధిని దెబ్బతీశారని ఆవేదన వ్యక్తం చేశారు. వాస్తవానికి ఆ డొంక వేయడం వల్ల ఎవరికీ పెద్దగా ఉపయోగం లేదని, దీనిపై విచారించి న్యాయం చేయాలని కోరారు.

కార్మికుల ఖాతాల్లోకి పీఎఫ్ సక్రమంగా జమకావడం లేదు

ఒంగోలు నగరంలోని మునిసిపల్ కాంట్రాక్టు కార్మికుల వేతనాల నుంచి కట్ చేస్తున్న పీఎఫ్ వారి ఖాతాల్లో సక్రమంగా జమ కావడం లేదని మునిసిపల్ వర్కర్స్ అండ్ ఎంప్లాయీస్ యూనియన్ నగర కార్యదర్శి కొర్నెపాటి శ్రీనివాసరావు ఫిర్యాదు చేశారు. 150 మంది కాంట్రాక్టు కార్మికులకు పీఎఫ్ జమ కావడం లేదన్నారు. ఈ విషయమై మునిసిపల్ కార్పొరేషన్ అధికారులకు విన్నవించినా న్యాయం జరగలేదన్నారు. దీనిపై సమగ్రంగా విచారించి కార్మికుల ఖాతాల్లోకి పీఎఫ్ నగదు జమ అయ్యేలా చూడాలని, నిర్లక్ష్యంగా వ్యవహరించిన వారిపై చర్యలు తీసుకోవాలని కోరారు.

భూములు ఇప్పించాలి


అసైన్డ్ భూములను స్థానికేతరులకు ఇచ్చారంటున్న తిమ్మాపురం గ్రామస్తులు

స్థానికంగా ఉండే తమకు అసైన్‌మెంట్ భూములు ఇప్పించి న్యాయం జరిగేలా చూడాలని దోర్నాల మండలం తిమ్మాపురం గ్రామనికి చెందిన పేదలు వేడుకున్నారు. సీపీఐ జిల్లా కార్యదర్శి అరుణ, డీహెచ్‌పీఎస్ జిల్లా అధ్యక్షుడు డి.శ్రీనివాస్ ఆధ్వర్యంలో పేదలు జిల్లా కలెక్టర్‌ను కలిసి గ్రామంలో జరుగుతున్న అక్రమాల గురించి వివరించారు. గ్రామంలోని భూమిలేని నిరుపేదలు భూమి పంపిణీ చేసి తమను ఆదుకోవాలని మండల తహసీల్దార్ కార్యాలయంలో అనేకమార్లు అర్జీలు పెట్టుకోవడం జరిగిందన్నారు. గ్రామంలోని అసైన్‌మెంట్ భూమిలో స్థానికేతరులకు వీఆర్‌ఓ పట్టాలు ఇచ్చారన్నారు. ఈ విషయమై మండల కార్యాలయంలో ఫిర్యాదు చేసినా పట్టించుకోలేదన్నారు. ఈ సంఘటనపై సమగ్ర విచారణ జరిపి బాధ్యులపై చర్యలు తీసుకోవాలని విజ్ఞప్తి చేశారు.

గుడిసెవాసులకు పట్టాలివ్వాలి

ప్రభుత్వ స్థలాల్లో నివసిస్తున్న గుడిసెవాసులందరికీ పట్టాలు ఇవ్వాలని సీపీఎం ఒంగోలు నగర నాయకుడు జి.రమేష్ కోరారు. చైతన్యనగర్, అశోక్‌నగర్, దారావారికుంట, పాటూరు ఉదయంకాలనీ, నేతాజీనగర్, జయప్రకాష్ కాలనీ, దత్తాత్రేయ కాలనీ, గుడారాల కాలనీ, రామాపురం కాలనీ, వడ్డెపాలెం, సమైక్యతానగర్, గుర్రం జాషువా కాలనీల్లోని ప్రభుత్వ స్థలాల్లో పేదలు గుడిసెలు వేసుకుని జీవనం సాగిస్తున్నారన్నారు. వారందరికీ ఇళ్ల పట్టాలు ఇచ్చి పక్కా గృహాలు నిర్మించాలని కోరారు.

మినుము రైతులకు నష్టపరిహారం చెల్లించాలి


మినుముకు నష్టపరిహారం చెల్లించాలని కోరుతున్న పమిడిపాడు రైతులు

కొరిశపాడు మండలం పమిడిపాడుకు చెందిన తమకు నష్టపరిహారం చెల్లించాలని మినుము రైతులు వేడుకున్నారు. 2016–2017లో నెలకొన్న కరువు కారణంగా తాము నష్టపోయామన్నారు. ఈ-క్రాఫ్ బుకింగ్‌లో నష్టపోయిన తమ వివరాలను అప్పటి మండల వ్యవసాయాధికారి నమోదు చేయకుండా ఉద్దేశపూర్వకంగా పక్కన పెట్టారన్నారు. వాస్తవ పరిస్థితులు నమోదు చేయకుండా అనర్హుల పేర్లను జాబితాలో చేర్చారని ఫిర్యాదులో పేర్కొన్నారు. ఈ విషయమై అధికారులకు ఫిర్యాదు చేసినా పట్టించుకోలేదని తెలిపారు. అప్పటి మండల వ్యవసాయాధికారిపై విచారణ జరిపించి అర్హులైన మినుము రైతులకు నష్ట పరిహారం అందేలా చూడాలని కోరారు.

అక్కడ ఫుల్ .. ఇక్కడ నిల్

- మీ కోసంలో అక్కరకురాని హెల్ప్ డెస్క్
- కలెక్టరేట్‌లో ప్రైవేట్ రైటర్ల హవా
- సమస్యలతో వచ్చిన వారికి అర్జీ రూపంలో అదనపు బాదుడు



హెల్ప్ డెస్క్‌లో ఎవరూ లేకపోవడంతో అక్కడే ఎదురు చూస్తున్న అర్జీదారులు

ఒంగోలు టౌన్ : తమ సమస్యలు పరిష్కరిస్తారని గంపెడాశతో సుదూర ప్రాంతాల నుంచి ఒంగోలులోని ప్రకాశం భవనానికి వస్తున్న ప్రజలు అర్జీ రూపంలో అదనపు సొమ్ము వదిలించుకోవాల్సి వస్తోంది. మీ కోసంలో జిల్లా అధికారులను కలిసి తమ సమస్యను విన్నవించుకోవాలంటే అర్జీ తప్పనిసరిగా ఉండాలి. అర్జీలు ఉచితంగా రాసేందుకు జిల్లా యంత్రాంగం హెల్ప్ డెస్క్ ఏర్పాటు చేసినప్పటికీ అది హెల్ప్ 'లెస్' డెస్క్‌గా మారిపోతోంది. అందుకు సోమవారం జరిగిన మీకోసం కార్యక్రమమే నిదర్శనం. స్థానిక సీపీఓ కాన్ఫరెన్స్ హాల్లో మీ కోసం కార్యక్రమం ఉదయం పదిన్నర గంటలకు ప్రారంభమవుతుంది. జిల్లా అధికారులు వచ్చేసరికి ప్రజలకు అర్జీలు రాసేందుకు సీపీఓ కాన్ఫరెన్స్ హాలు ప్రవేశ ద్వారం పక్కనే ఉన్న స్కూటర్ స్టాండ్‌లో హెల్ప్ డెస్క్ ఏర్పాటు చేశారు. ఇందులో ఇద్దరు సిబ్బంది అర్జీలు రాయాలి. అయితే జిల్లా ఉన్నతాధికారుల పర్యవేక్షణ కొరవడటంతో హెల్ప్ డెస్క్‌లో సిబ్బంది సకాలంలో హాజరు కావడం లేదు. సోమవారం జరిగిన మీకోసం కార్యక్రమంలో ఒకవైపు జిల్లా అధికారులు అర్జీలు తీసుకుంటుండగా, మరోవైపు హెల్ప్ డెస్క్‌లో సిబ్బంది ఎవరూ లేకపోవడంతో అర్జీలు రాయించుకునేందుకు వచ్చినవారు అక్కడే ఎదురు చూడాల్సి వచ్చింది. సంబంధిత సిబ్బంది ఆలస్యంగా రావడంతో అనేక మంది సమయం దాటిపోతోందన్న ఆందోళనతో కలెక్టరేట్ ఆవరణలో ప్రైవేట్ రైటర్ల వద్దకు పరుగులు తీసి చేతిచమురు వదిలించుకున్నారు. ఈ తంతు ప్రతి సోమవారం జరుగుతున్నా.. అధికారులు పట్టించుకోకపోవడం గమనార్హం. జిల్లా ఉన్నతాధికారులు స్పందించి హెల్ప్ డెస్క్ అందరికీ ఉపయోగపడేలా చూడటంతోపాటు ప్రైవేట్ రైటర్లకు అడ్డుకట్ట వేయాలని ప్రజలు కోరుతున్నారు.


ప్రకాశం భవనం ఆవరణలో అరుగుపై అర్జీలు రాస్తున్న ప్రైవేట్ రైటర్లు